ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

11-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 283 పేజీలు: 14 వెల: 6.50



ప్రముఖ తమిళనటుడు ఢిల్లీ గణేశ్ కన్నుమూత 5లో

పలువురు ఐఎఎస్ అధికారుల బదిలీ 4లో





## నేటినుంచి అసెంబ్లీ

### వార్షిక బడ్జెట్ సమర్పించనున్న ప్రభుత్వం

### సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు వైసిపి వెల్లడి

**విజయవాడ నవంబరు10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. నాలుగు నెలల క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం మొదటిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ప్రస్తుత ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ నవంబరు చివరితో ముగియనుండడంతో అసెంబ్లీ సమావేశాల తొలిరేజే పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష వైసీపీ హాజరుకావటం లేదు. కూటమి ప్రభుత్వంలోని టిడిపి, బిజెపి, జనసేన పార్టీలే హాజరుకానున్నాయి. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వనందుకు నిరసనగా అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు మాజీ సిఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించారు. తన నివాసం నుంచే మీడియా ద్వారానే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. తనకు అసెంబ్లీలో మాట్లాడ టానికి ఎక్కువ సమయం మైక్ ఇవ్వాల్సి వస్తుందేమోననే ప్రతిపక్ష హోదా ఇవ్వడం >>2

# వృద్ధి రేటు లక్ష్యం 15%

### కొత్త పాలసీలతో వివిధ రంగాలను గాడిన పెడుతున్నాం

### ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి

### ఆర్థికంగా ఉన్నతస్థాయిలోని వారు బడుగులకు చేయూతనివ్వాలి: సిఎం చంద్రబాబు



**విజయవాడ.నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వంలో వివిధ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 15 శాతం గ్రోత్‌రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవ సాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవల రంగంలో వృద్ధి పై ఆయా శాఖల అధికారు లతో వర్చువల్‌గా ఇంట్రాక్ట్ అవుతున్నారు. ఈ క్రమంలో ఆయన అధికారులకు గత 10 ఏళ్ల కాలంలో పరిస్థితులను వివరించారు.

గత పభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లాయని....దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని సిఎం అన్నారు. నేడు ప్రతిశాఖలో కొత్త పాలసీలు తీసుకు వస్తున్నామని..వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సిఎంఅన్నారు. ప్రజల జీవనప్రమాణాలు పెంచడంతో పాటు..ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సిఎం అన్నారు.

వ్యవసాయం రంగంలో సమగ్రయాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదని...ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమని అన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని...అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సిఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఎపి జిఎస్డిపిలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని....ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని సిఎం అన్నారు. 201415 మధ్య ఎపి ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 >>2

## అధికారులను బెదరిస్తే ఊరుకోం

### తప్పుచేసినవారిని శిక్షించేందుకు వెనుకాడం

### ప్రాంతాల వారీగా డిఫెన్స్ కమిటీలు అవసరం: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ.నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులను బెదిరిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అధికారులకు ఇంకోసారి హెచ్చ రికలు వంటివిచేస్తే సుమోటోగాచర్యలు తీసుకుంటాం. కేసులు పెడతామని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అధికారులపై ఈగ వాలినా, చిన్న గీతపడినా బెదరిం పులకు దిగినవారే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. తన వ్యక్తిగత కార్యాలయంలో అధికా రులు, స్వచ్ఛంధ సేవా కార్యకర్తలతో మాట్లాడారు. పలువురు ప్రజలనుంచి వినతి పత్రాలను స్వీకరిం చారు. కొందరి సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించే ప్రయత్నం చేసారు. ఈ అంశా >>2



## కొత్త సిజెఐ నేడు ప్రమాణం

**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివైచంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. దీనితో సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సంజీవ్‌ఖన్నా 51వ భారత ప్రధాన >>2

### అమరావతి నిర్మాణ నిధులకు

## కేంద్రం ఆమోదం

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణ నిధులపై కీలక పరిణామం చోటు చేసుకుంది. సిఆర్‌డిఎ రాజధాని అమరావతి నిర్మాణ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలిపింది. ప్రపంచ బ్యాంకు, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా 15 వేల కోట్ల రూపాయల మేర రుణ సహకారాన్ని అందించనున్నట్టు స్పష్టంచేసింది. అమరావతి అభి వృద్ధి ప్రణాళిక అమలుచేయాలని, ఈ నిధులతో రాజధాని అమరావతిలో అత్యున్నత ప్రమాణాలతో మౌలిక వసతులు, హరిత నిర్మాణాలు, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉండేలా కార్యాచరణ చేపట్టా లని స్పష్టం చేసింది.

ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధికి చేపట్టా ల్సి న ప్రణాళికలు అమలు చేయాలని సిఆర్‌డిఎను ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రధాన రహదా రులు, డక్ట్‌లు, డ్రెయిన్‌లు, వరద నీటి ప్రవాహానికి అనుగుణంగా కాలువలు, నీటి రిజర్వాయర్‌లు, సురక్షిత తాగునీరులాంటి సదుపాయాలకు సంబం ధించిన ప్రాజెక్టులు చేపట్టాలని ఆదేశించారు. రాజ ధాని అమరావతి నగరం సుస్థిరాభివృద్ధి, నగర నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, >>2





E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

**MARUTI SUZUKI AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms & Conditions apply. Offers applicable on selected models. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only. Black glass on the vehicle is due to lighting effect. Car colour shown may vary from actual body colour due to printing on paper. Applicable Terms and condition available at Maruti Suzuki Dealerships. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. Offer valid for limited models and in select states only. Offers may vary subject to the model and variant purchased. Inclusive of offers available at the time invoicing. **3 years or 100 000 km whichever is earlier.

11-11pg2exHMNWJQE.qxd:11-11pg2exHMNWJQE.qxd 1/1/02 6:51 AM Page 1





ఆదివారం జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# వృద్ధి రేటు లక్ష్యం 15%

>> ఉండగా....నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031 పెరిగిందని సిఎం అన్నారు. తెలుగుదేశం హయాంలో తలసరి ఆదాయం వృద్ధి 13.21 శాతం ఉండగా..గత ప్రభుత్వంలో అది 9.06 శాతం మాత్రమే నమోదు అయ్యింది. ప్రజల తలసరి ఆదాయంలో వృద్ధి పడిపోయి..ప్రజల జీవన ప్రమణాలు దెబ్బతిన్నాయన్నారు. నాడు తెలంగాణకు ఏపి మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం కేవలం 0.16 శాతం మాత్రమే ఉంటే...గత ప్రభుత్వంలో అది 1.84 శాతానికి పెరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎపి తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉందని సిఎం అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్ధిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సిఎం అధికారులకు సూచించారు. కొన్ని శాఖలు బాగా వెనకబడి ఉన్నాయని....వారు యాక్టివ్ కావాల్సిన అవసరం ఉందని సూచించారు. త్వరలో ఈ మూడు రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలతో రావాలని సిఎం అధికారులను ఆదేశించారు. జనవరిలో పి4 విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామన్నారు. ఈ విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు ఆర్థికంగా అట్టడుగున ఉన్న 10 శాతం మందని పైకి తెసుకువచ్చేందుకు సహాయం చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు....సంపన్నులు, సంస్థలు సిఎస్ఆర్ ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి, వారికి అవకాశాలు కల్పించడానికి మెంటార్ లా దోహద పడాలన్నారు.



ఆదివారం అక్షయనవమి సందర్భంగా అయోధ్యలోని సరయూ నదిలో అధిక సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలాచరించిన దృశ్యం

# బెదరిస్తే ఊరుకోం

>> లను జనసేన పార్టీ కార్యాలయం విడుదల చేసిన సమాచార పత్రంలో వివరించారు. సప్త సముద్రాలు దాటినా, రిటైర్ అయినా వదిలిపెట్టమని ఐపిఎస్ అధికారులు లక్ష్యంగా గత ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరిస్తామని తెలిపారు. క్రిమినల్స్‌కి కులాలు, మతాలు ఉండవు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడి కులాల వెనుక దాక్కుంటామంటే కుదరదు. ఏ కులం అయినా, మతం అయినా తప్పు చేస్తే శిక్షించి తీరాలని ముఖ్యమంత్రి గారికి, డిజిపి గారికి చెప్పాము. దీంతో పాటు ఆడ బిడ్డల సంరక్షణలో ముందుగా చుట్టు పక్కల వారి పర్యవేక్షణ ఉండాలి. పూంచ్ సెక్టార్ మాదిరి విలేజ్ డిఫెన్స్ సిస్టం ఉండాలి. ప్రాంతాల వారీగా యువత, పెద్దల కలయికతో డిఫెన్స్ కమిటీలు రావాలి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. దీంతోపాటు విద్యార్థినులకు విద్యాలయాల్లో నిరంతర స్వీయ రక్షణ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి. అటవీ అమర వీరుల త్యాగాలను వృధా కానివ్వం అటవీ సంపద దోచుకునే స్మగ్లర్లు, అరాచక ముఠాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించి వీర మరణం పొందిన అటవీ సిబ్బంది త్యాగాలు వృథా కానివ్వకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా మనం పని చేయాలి. అటవీ సంపద పరిరక్షణలో ఒక ఐఎఫ్ఎస్ అధికారితో పాటు 23 మంది సిబ్బంది తమ ప్రాణాలు కోల్పోయారు. విధి నిర్వహణలో అశువులు బాసిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రకృతి ప్రసాదించిన వన సంపదను భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెప్పినట్లు మనది వసుధైక కుటుంబం. భూమ్మీద మనతో పాటు సహజీవనం చేస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశుపక్షాదులను రక్షించే బాధ్యత మనందరిదీ. సిబ్బంది, నిధుల కొరత ఉన్నా వాటిని అధిగమించి అటవీ శాఖను బలోపేతం చేస్తాం. అటవీశాఖలో సిబ్బంది కొరత ఉన్నా అధికారులు నిబద్ధతతో పని చేస్తున్నారు. రాజకీయ నాయకులు వాళ్ల ముందర కాళ్లకు బంధాలు వేయకుండా వాళ్ల పని వాళ్లను చేసుకోనిస్తే సరిపోతుంది. కర్తవ్య నిర్వహణలో ఉన్న అధికారులు ఎవరూ వాళ్ల బెదిరింపులకు బెదిరిపోరన్నారు. 20ఏళ్ల తమ ప్రభుత్వం ఉంటుందని మభ్యపెట్టి గత ప్రభుత్వంలో పోలీసు అధికారులతో ఘోర తప్పిదాలు చేయించారని, రోడ్డు మీద నిరసనను చూస్తున్న మహిళలపై కూడా హత్యాయత్నం కేసులు పెట్టారని చెప్పారు. ప్రతిపక్షంలో ఉండగా పోలీసులు ఎన్నిసార్లు ఇబ్బందిపెట్టినా బాధ్యతగా వ్యవహరించమని కోరడం తప్ప ఏనాడూ... అంతు చూస్తామని మాట్లాడలేదన్న విషయాన్ని గుర్తు చేశారు.

## రేపు, ఎల్లుండి రాయలసీమ, దక్షిణకోస్తాలో మోస్తరు వర్షాలు!

**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐఎండి సూచనల ప్రకారం నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్‌తెలిపారు. దీని ప్రభావంతో రాగల 36 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తదుపరి రెండు రోజుల్లో అల్పపీడనం పశ్చిమ దిశగా నెమ్మదిగా కదులుతూ తమిళనాడు/శ్రీలంక తీరాల వైపు కదులుతుందని వెల్లడించారు.

ఆవర్తనం నుంచి నైరుతి బంగాళాఖాతం మీదుగా తూర్పుమధ్య బంగాళాఖాతం వరకు ద్రోణి విస్తరించి ఉందన్నారు. దీని ప్రభావంతో మంగళ, బుధ, గురువారాల్లో రాయలసీమ, దక్షిణకోస్తాలో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు మిగిలిన చోట్ల అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశంఉందన్నారు. వర్షాలు నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయం పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కొత్త సిజెఐ నేడు ప్రమాణం

>> న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరిస్తారు. సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతోప్రమాణ స్వీకారంచేయిస్తారు. రాష్ట్రపతిభవన్ ఇందుకు వేదిక అవుతున్నది. ఎన్నికల బాండ్లు, 370వ అధికరణం రద్దు వంటి చరిత్రాత్మక తీర్పులు చెప్పిన ధర్మాసనాల్లో జస్టిస్ ఖన్నా కూడా ఒకరుగా ఉన్నారు. ఢిల్లీలో ఒక ప్రముఖ కుటుంబంనుంచి వచ్చిన జస్టిస్ ఖన్నా ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి దేవరాజ్ ఖన్నా కుమారుడు. దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్ఆర్‌ఖన్నాకు సమీప బంధువు. 1960 మే 14న జన్మించిన జస్టిస్ ఖన్నా ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యను అభ్యసించారు. నేషనల్ లీగల్‌సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్‌ఛైర్మన్‌గా పనిచేసారు. ఢిల్లీ బార్‌కౌన్సిల్‌లో 1983లో న్యాయవాదిగా నమోదుచేసుకున్న జస్టిస్ ఖన్నా తొలిరోజుల్లో తీస్ హజారీ కాంప్లెక్స్‌లోని జిల్లా కోర్టుల్లో ప్రాక్టీసు చేసారు. ఇన్‌కమ్‌ట్యాక్స్ సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా సుదీర్ఘకాలంకొనసాగారు. 2004లో ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ స్టాండింగ్ కౌన్సెల్‌గా నియమితులయ్యారు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులయ్యారు. ఆ మరుసటి ఏడాదిశాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిపొందారు. నవంబరు 11న చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాగా బాధ్యతలుచేపట్టనున్న జస్టిస్ ఖన్నా 2025 మే 13వరకూ ఆ పదవిలో కొనసాగుతారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధం అంటూ ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పులో జస్టిస్ ఖన్నా ఒకరు. కేంద్ర ప్రభుత్వం 370వ రాజ్యాంగ అధికరణం రద్దుచేయడాన్ని జస్టిస్ ఖన్నా సమర్థించారు. ఇవిఎంలు సురక్షితమైనవని, బోగస్ ఓట్ల నిర్మూలనకు కీలకపాత్రపోషించినట్లు జస్టిస్ ఖన్నా నాయకత్వంలోని ధర్మాసనమే గతంలో తీర్పు చెప్పింది. లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు జస్టిస్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తొలిసారిమధ్యంతర బెయిల్ ఇచ్చింది. పెండింగ్‌కేసులు తగ్గించడం, సాధ్యమైనంత సత్వరమే తీర్పులు ఇచ్చేందుకు ఆయన ప్రాధాన్యం ఇస్తారు.

# నేటినుంచి అసెంబ్లీ

>> లేదని జగన్ పేర్కొన్నారు. అసెంబ్లీ కంటే ముందు సిఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. ఈ ఆర్థిక సంవత్సరం మిగిలి ఉన్న కాలానికి బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం తెలపనుంది. బిఎసి అనంతరం అసెంబ్లీ సమావేశం జరగనుంది. బిఎసిలో అసెంబ్లీ నిర్వహణ, మినిట్స్‌పై నిర్ణయం తీసుకోనున్నారు. అసెంబ్లీ సమావేశాలలో ముందుగా గవర్నర్ ప్రసంగిస్తారు. ఆపై అసెంబ్లీలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. అనంతరం అసెంబ్లీ వాయిదా పడుతుంది. రెండు రోజుల తర్వాత మళ్లీ ఎపి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఎపి ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం రాష్ట్ర గవర్నర్‌ను కలిసి బడ్జెట్‌కు సంబంధించిన ఏజెండా అంశాలను వివరించారు. సోమవారం నుండి ప్రారంభం కానున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ శాసనమండలి సమావేశాల ప్రత్యక్ష ప్రసారాలను అసెంబ్లీ మీడియా పాయింట్ నుండి మీడియా వీక్షించే విధంగా సమాచార, పౌర సంబంధాల శాఖ అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆ శాఖ జెడి సూర్యచంద్రరావు తెలిపారు. అసెంబ్లీ నుండి పాసు పొందిన మీడియా ప్రతినిధులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాల్సిందిగా విజ్ఞప్తిచేసారు.

## అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో డిజిపితో స్పీకరు అయ్యన్న పాత్రుడు సమీక్ష

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** సోమవారం నుండి జరుగునున్న శాసనసభ సమావేశాల నేపథ్యంలో బందోబస్తు, ఇతర ఏర్పాట్ల పై రాష్ట్ర డిజిపి సిహెచ్.ద్వారకా తిరుమల రావు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, శాసన సభ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ తదితరులతో ఆదివారం తన చాంబర్లో శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్షించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ చర్యలు లేకుండా చూడాలన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలోకి నల్లబ్యాడీలు ధరించి రావడం వంటి చర్యలను అడ్డుకోవాలన్నారు. ఇక నిన్నటి వరకు ఆస్ట్రేలియాలో జరుగుతున్న కామెన్‌వెల్త్ సమావేశాల్లో పాల్గొని శాసనసభ స్పీకరు అమ్యన్న ,మండలి ఛైర్మన్ మోషెన్ రాజు ఇండియా చేరుకున్నారు.

## ఇప్పటిదాకా 7లక్షల రష్యా సైనికుల మృతి బ్రిటన్ చీఫ్‌ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ వెల్లడి

**లండన్, నవంబరు 10:** రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభం అయి సుమారు మూడేళ్లు పూర్తికావస్తోంది. ఉక్రెయిన్‌తో యుద్ధం షురూ చేసినప్పటినుంచి అత్యంత దారుణమైన ప్రతిఘటనను అక్టోబరులో రష్యాబలగాలు చవిచూసాయని బ్రిటన్‌సాయుధ దళాల అధిపతి వెల్లడించారు. అక్టోబరులో రెఓజుకు సగటున 1500 మంది రష్యన్‌సైనికులు మరణించడం లేదా తీవ్రంగా గాయపడటం జరిగిందని బ్రిటన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్‌స్టాఫ్ టోనీ రాడాకిన్ వెల్లడించారు.

రష్యా యుద్ధంలో మరణించిన తమ సైనికుల సంఖ్యను బయటికిచెప్పడంలేదని ఫిబ్రవరి 2022లో రష్యా ఉక్రెయిన్‌పై పూర్తి స్థాయి దండయాత్రను ప్రారంభించినప్పటినుంచి గతనెలలో అత్యధికంగా సైనికులను కోల్పోయిందని వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆశయం కారణంగా సుమారు ఏడులక్షలమంది రష్యా సైనికులు ప్రాణత్యాగాలు చేసారన్నారు. చాలా తక్కువ భూభాగంకోసంఅధిక సైన్యాన్ని నష్టపోయిందని, రష్యా ప్రభుత్వం, రక్షణ భద్రతపై ప్రజావ్యయంలో 40శాతానికిపైగా ఖర్చుచేస్తోందని బ్రిటన్ అధికారి వెల్లడించారు. ఇపుడు పుతిన్ దేశంపై అధికభారం వేసారని, ఉక్రెయిన్‌కు బ్రిటన్ మద్దతిస్తూనే ఉంటుందని అది అధ్యక్షుడు పుతిన్‌గ్రహించుకోవాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మా భరోసా ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. రష్యా దురాక్రమణకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటంలో ఉక్రెయిన్‌కు మద్దతుదారుల్లోబ్రిటన్‌కూడా ఒకటి. ఉక్రెయిన్‌కు బిలియన్లకొద్దీ పౌండ్లతో సైనిక సాయంతోపాటు ఆయుధాలు, బలగాలకు శిక్షణను అందిస్తోంది.

## సిఐడి కస్టడికి కుక్కల విద్యాసాగర్

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబాయి నటీ జత్వానీ కేసులో కీలక నిందితునిగా అరెస్టు అయిన వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు విద్యా సాగర్‌ను మూడు రోజుల కస్టడీ విచారణకు కోర్టు అనుమతించింది. గుంటూరులోని సిఐడి ఆఫీస్‌కు కస్టడీ పరిధిలో కుక్కల విద్య సాగర్‌ను తరలించారు. గుంటూరు సిఐడి ఆఫీస్‌లో మూడు రోజుల పాటు సిఐడి పోలీసులు విచారించనున్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న కొంతమంది ఐపిఎస్ అధికారులకు ముందస్తు బెయిల్ అంశంపై హైకోర్టులో విచారణ జరుగుతుంది,.అప్పటి వరకు వారిపై ఎటువంటి తొందరపాటు చర్యలు వద్దని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 545613
2nd Prize Rs.7000/- 81553
[illegible]

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 771235
2nd Prize Rs.7000/- 66713
[illegible]

KUIL SERIES Dr No:19
[illegible]

ROSA SERIES Dr No:19
[illegible]

DEAR SERIES Dr No:19
[illegible]

THANGAM SERIES Dr No:19
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 967962
2nd Prize Rs.7000/- 56565
[illegible]

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 528651
2nd Prize Rs.7000/- 58518
[illegible]

KUMARAN SERIES Dr No:19
[illegible]

VISHNU SERIES Dr No:19
[illegible]

SWARNALAXMI SERIES Dr No:19
[illegible]

LION SERIES Dr No:19
[illegible]

## బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలి

### విఆర్ఓ సంఘం రాష్ట్రాధ్యక్షుడు భూపతిరాజు

**విజయవాడ, నవంబరు 10, ప్రభాతవార్త :** ఈనెల 11న జరిగే బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చించి దశల వారిగా పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘంరాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు సిఎం చంద్రబాబు నాయుడును, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను వినతిపత్రం ద్వారా కోరారు. రాష్ట్రంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులందరూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే దశలవారీగా తమ సమస్యలు పరిష్కరిస్తారని ఆశించి ఎన్నికల్లో పనిచేశాయని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలవుతున్నా, ఎన్నో క్యాబినెట్ సమావేశాలు జరిగినా ఉద్యోగుల సమస్యలపై చర్చించలేదన్నారు. ఈనెల 11న జరిగే బడ్జెట్ సమావేశాల్లో అయినా ఉద్యోగుల సమస్యలపై చర్చించి పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన జిపిఎస్‌ను అభ్యాన్స్‌లో పెట్టారు గానీ ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, ఇప్పుడున్న ఉద్యోగులు సిపిఎస్‌లో వున్నారా, జిపిఎస్‌లో వున్నారా అనేది గందరగోళంగా వుందన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు వెంటనే ఉద్యోగులకు ఐఆర్ ప్రకటన, పిఆర్‌సి కమిషన్ నియామకం, పెండింగ్ డిఎలు, బకాయిలు. సరెండర్ లీవులు, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు.

## నిర్మాణ నిధులకు కేంద్రం ఆమోదం

>> ఆసియా అభివృద్ధి బ్యాంకులు ఇచ్చే నిధుల వినియోగంపై ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా 15 వేల కోట్ల రూపాయల మేర రుణ సహకారాన్ని అందించనున్నట్టు స్పష్టంచేసింది.

**సిఆర్‌డిఏ ప్రతిపాదనలకు ఆమోదం:** అమరావతి రాజధాని సుస్థిర అభివృద్ధికి సిఆర్‌డిఎ సమర్పించిన పతిపాదనలు ఇచ్చారు. కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదించిందని వెల్లడించారు. ఈ ప్రతిపాదనలకు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు కూడా ఆమోదం తెలిపి అమరావతి నగర నిర్మాణం అభివృద్ధికి చెరో 800 మిలియన్ డాలర్ల మేర ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చినట్టు వెల్లడించారు. మిగతా నిధులను కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకుంటుందని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం పొందేందుకు ఎపి సిఆర్‌డిఎ కమిషనర్‌కు అధికారం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

**అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికలు సిఆర్‌డిఎ కమిషనర్ వద్దే:** అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికల ఆధారంగా దశల వారీగా బ్యాంకుల నుంచి నిధులు పొందేందుకు ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికల కోసం బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులతో పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. సిఆర్‌డిఎ కమిషనర్ అధీనంలోనే ఈ అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికలు అమలు చేయనున్నట్టు స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రాము ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం, మంగళవారం ఢిల్లీలో ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రుణ సహకారంపై సిఆర్‌డిఎ కమిషనర్ కాటంనేని భాస్కర్ ఒప్పందం కుదుర్చుకోనున్నారు. ఇప్పటికే ఎడిబి ఇచ్చే నిధుల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో సీఆర్‌డీఏ ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి చేసింది. అందుకు అనుగుణంగా ఇప్పుడు రాజధాని అమరావతి నగరం సుస్థిరాభివృద్ధి, నగర నిర్మాణం కోసంపై ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

## వైసిపికి నల్లపరెడ్డి రాజీనామా

**కోట, నవంబరు 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శిగా పనిచేసిన నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి ఆదివారం తన పదవికి, పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తిరుపతి జిల్లా కోటలోని ఎన్‌సిఆర్ నివాసంలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వినోద్‌కుమార్‌రెడ్డి ఈమేరకు ప్రకటనచేశారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎంపిపిగా, మండల కన్వీనర్‌గా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వైసీపీలో జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేశానని చెప్పారు. అయితే వ్యక్తిగత కారణాలతో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తాను మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులందరినీ కలుపుకొని పోతానని, పార్టీ నాయకులంతా తమ కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, జలీల్‌బాషా, నెల్లూరు మోహన్‌రెడ్డి, ఎంపిటిసిలు మొబిన్‌బాషా, షంషుద్దిన్, దారా సురేష్, వార్డు సభ్యులు వైసీపీకి రాజీనామా చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 11-11-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
దశమి సా.6.47
శతభిష ఉ.9.39
వర్జ్యం : మ.3.35-5.03
దు.మ.12.22-1.08, 2) మ.2.39-3.25
శుభసమయం:ఉ.6.15-7.15
2) సా.5.15-5.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృషభం :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. దూరప్రాంతనుండి వచ్చిన వార్త ఆశ్చర్యపరుస్తుంది.

**మిథునం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**కర్కాటకం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. ప్రత్యర్థులు సైతం మిత్రులుగా మారుతారు.

**కన్య :** సోదరుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** కాంట్రాక్టులు దక్కుతాయి. సంబంధబాంధవ్యాలు మెరుగుపడతాయి. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. సన్నిహితుల సాయంతో ముందడుగువేస్తారు.

**ధనుస్సు:** సంతానం విదేశాలలో విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో లభాలు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కుంభం:** ఎంతటి వారినైనా మాటలతో ఆకట్టుకుంటారు. రాజకీయ రంగాలవారికి కొంత కలిసివచ్చే కాలం.

**మీనం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. జీవిత భాగస్వామినుండి ధన లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

11-11Pg3exHMNWJQE.qxd:11-11Pg3exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1



## అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజుపై సస్పెన్షన్ వేటు

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజుపై సస్పెన్షన్ వేటు పడింది. గవర్నర్ ఆదేశాల నేపథ్యంలో, ఏపీ అసెంబ్లీ సెక్రటరీ జనరల్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. సెక్రటరీ జనరల్ ఢిల్లీలో ఉన్న సమయంలో, ఆయన పేరుతో డీజీపీ కార్యాలయానికి విజయరాజు లేఖ రాసినట్టు గుర్తించారు. గత అసెంబ్లీ చీఫ్ మార్షల్ దియో ఫిలస్ పై అసెంబ్లీలో ఎలాంటి రిమార్కు లేదని విజయరాజు ఆ లేఖలో పేర్కొన్నారు. అప్పటికే దియో ఫిలస్ పై చర్యలు తీసుకోవాలని నివేదిక వచ్చినప్పటికీ, విజయరాజు డీజీపీకి లేఖ రాయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తన పేరు మీద లేఖ రాయడం, దియో ఫిలస్ సత్ప్రవర్తనతో కూడిన వ్యక్తి అని విజయరాజు పేర్కొనడం పట్ల అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఆ మేరకు నివేదికను గవర్నర్‌కు పంపించారు. గవర్నర్ సిఫారసుల మేరకు అసెంబ్లీ సంయుక్త కార్యదర్శి విజయరాజుపై సస్పెన్షన్ వేటు వేశారు.

## తెలుగు రాష్ట్రాలకు కొత్త రైల్వే ప్రధాన వైద్యాధికారి

**గుంతకల్లు రైల్వే,నవంబరు 10,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రధాన వైద్యాధికారిణి (పిసియండి) గా ఇండియన్ రైల్వే హెల్త్ సర్వీసు క్యాడర్‌కు చెందిన డాక్టర్ నిర్మలా నరసింహన్‌ను నియమిస్తూ రైల్వే బోర్డు ఎస్టాబ్లిష్మెంట్ ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ సికె వెంకటేశ్వర్లు ఈ నెల 23న పదవీ విరమణ చేస్తున్నారు. దీంతో ఆయన స్థానంలో సదరన్ రైల్వే పిసిఎండిగా పనిచేస్తున్న నిర్మలా నరసింహన్‌ను రైల్వే బోర్డు దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ సిఎండిగా నియమించింది. కాగా డాక్టర్ నిర్మలా నరసింహన్ స్థానంలో ప్రస్తుతం సదరన్ రైల్వేలో పనిచేస్తున్న డాక్టర్ రంగనాథన్ కళ్యాణి మునుస్వామి(యస్ కళ్యాణి)ని సదరన్ రైల్వే సిపిఎండిగా నియమించినట్లు ఆయన తన ఆదేశాల్లో పేర్కొన్నారు.




## వ్యవస్థీకృత నేర రాజకీయాల్లో చంద్రబాబు బరితెగింపు: జగన్

**విజయవాడ నవంబరు 10ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్గనైజ్డ్ క్రైమ్‌తో కూడిన పాలిటిక్స్ సాగిస్తూ చంద్రబాబు మరింతగా బరి తెగించారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు.ఎన్డీఏ కూటమి 100 రోజుల పాలన, మోసాలు, వైఫల్యాల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చంద్రబాబు సృష్టించిన అబద్దాన్ని ఎల్లో మీడియా మోయడం ఆ తర్వాత ఆ పార్టీల నాయకులు ,వారిని మోస్తున్న అధికారులు ప్రజల్లో అశాంతిని రేపేలా చేయడం ఒక పన్నాగం ప్రకారం జరిగాయని ఎత్తి చూపారు. సోషల్ మీడియాపై ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను ఎండగడుతూ శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే దొంగే ఎదుటివారిని పట్టుకుని దొంగా అన్నట్టుగా చంద్రబాబు తీరు ఉంది. నలభై ఏళ్లుగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న చంద్రబాబు ఇప్పుడు కూడా అదే చేస్తూ ఎదుటివారి మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తన స్కాంలు బయట పడుతున్నాయని తాను చేసిన అవినీతి బయటకు వస్తోందని తన పాలనా వైఫల్యాలను ప్రజలముందు ఉంచుతున్నారనే దురహంకారంతో ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా గొంతు విప్పుతున్నవారిని, ముఖ్యంగా చంద్రబాబు తప్పులను నిలదీస్తున్న యువతను లక్ష్యంగా చేసుకుని చట్టవిరుద్ధంగా అన్యాయంగా అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు. తన అడుగులకు మడుగులొత్తే పోలీసులను వాడుకుంటూ వారిపై భౌతికదాడులు చేయిస్తూ హింసిస్తున్నారు. ఇది ఆర్గనైజ్డ్ క్రైం కాదా? ఎలాగూ చంద్రబాబు చేతిలోనే దాదాపుగా అన్ని పేపర్లు ఉన్నాయి. కాస్తోకూస్తో ప్రజాసమస్యలపై గొంతు విప్పే టీవీలను కూడా వ్యవస్థీకృతంగా దెబ్బతీశారు. కేబుల్ ఆపరేటర్లపైఒత్తిడి తెచ్చి వాటి ప్రసారాలను ప్రజలకు చేరనీయకుండా పలుమార్లు కట్ చేశారు. ఒక చంద్రబాబు కొరుకుడుపడనిది ఒకే ఒక్కటి. అదే సోషల్ మీడియా. అందుకే చంద్రబాబు ఇలా బరితెగిస్తున్నారు. ఇలా ఒక చేత్తో తన మీడతియాను మరో చేత్తో వ్యవస్థలను ఆ వ్యవస్థల్లోని తన మనుషులను వాడుకుని నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు చేస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్స్ చూస్తూనే ఉన్నాం. మరి ఆర్గనైజ్డ్ క్రైమ్స్‌కు పాల్పడుతున్నది ఎవరు? అనేది తెల్చి చెప్పాలన్నారు.

# పదవులను బాధ్యతగా భావించాలి

### అహంకారం వద్దు: నామినేటెడ్ పదవులు పొందినవారికి సిఎం చంద్రబాబు సూచన

**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలని సీఎం చంద్ర బాబునాయుడు సూచించారు. టెలికాన్ఫరెన్స్‌ద్వారా ఆయన నామినేటెడ్ పదవులు పొందినవారికి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. అందుబాటులో ఉన్నవారికి పలు మార్గ దర్శకాలు జారీ చేసారు. పోరాటం, కష్టం, త్యాగం, పని తీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా పదవులు ఇచ్చామని వెల్ల డించారు. 30వేల దరఖాస్తులు పరిశీలించి తగిన వ్యక్తికి తగిన గౌరవం విధానంతో అవకాశం కల్పించామన్నారు. వేధింపులకు గురైన వారికి, మహిళలు, యువతకు అవకా



శాలు సమర్థత చాటిన బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చామన్నారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎంపికలు జరిగాయని పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నామినేటెడ్ పదవుల మొదటి లిస్టులో 20 ఛైర్మన్ పోస్టులు, ఒక వైస్ ఛైర్మన్ పోస్టును ప్రభుత్వం భర్తీ చేసింది. రెండో లిస్టులో ఏకంగా 62 మందికి ఛైర్మన్ పదవులు సలహాదారు పదవులు కట్టబెట్టిందన్నారు. 60 రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు కాగా క్యాబినెట్ హోదాతో రెండు సలహాదారు పోస్టులు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. గత 5 ఏళ్ల పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, మెంబర్ షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చిన్నట్లు గుర్తు చేశారు.

# చేనేతలను అన్ని విధాలా ఆదుకుంటాం

### కొలనుకొండలో పద్మశాలి భవన్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,నవంబరు 10,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో చేనేతలను అన్ని విధాల ఆదుకుం టామని విద్య,ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరి–విజయవాడ బైపాస్ లోని కొలనుకొండ సమీపంలో పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న నూతన పద్మశాలీ భవన్ శంకు స్థాపన కార్యక్రమానికి విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. పద్మశాలీ భవన్‌కు శంకుస్థాపన చేశారు.పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేష్‌కు పిఐడబ్ల్యూఏ సభ్యులు,కూటమి నేతలు,కార్యకర్తలు మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.17ఏళ్ళక్రితం విజయవాడలో ప్రారంభమైన పద్మశాలి ఇంటర్నే



షనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాల ద్వారా చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తుంది.పేద విద్యార్థులు, చేనేత కుటుంబాలకు దాదాపు మూడు కోట్లకు పైగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వీవర్స్ శాల ఏర్పాటుచేసి చేనేత కుటుంబాలకు అండగా నిలిచామన్నారు.చేనేత మహిళలకు పెద్దఎత్తున ఆధునిక రాట్నాలను పంపిణీ చేశామని తెలిపారు.

పిఐడబ్ల్యూఏ చేపడుతున్న కార్యక్రమాలు, నూతన పద్మశాలీ భవన్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలసి ఫోటోలు దిగారు.

# ఫిబ్రవరి 23న గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష

### త్వరలో అధికారిక ప్రకటన

**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో గ్రూప్–2 ప్రధాన పరీక్షను ఫిబ్రవరి 23న నిర్వహించాలని ఏపీపీఎస్సీ ఆలోచిస్తున్నట్లు సమాచారం ఇందుకుగాను అసెంబ్లీ మీడియా పాయింట్ నుండి అసెంబ్లీ శాసన మండలి సమావేశాల ప్రత్యక్ష ప్రసారాలు ప్రభుత్వాన్ని సంప్రదించిన తరువాత అధికారిక ప్రకటనను విడుదల చేయనున్నట్లు సమాచారం. గ్రూప్ 2 ప్రధాన పరీక్ష తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 5వ తేదీన జరగాల్సి ఉంది. డీఎస్సీ నోటిపికేషన్ జారీ, పరీక్షా కేంద్రాల గుర్తింపు. అభ్యర్థుల సన్నద్దతను దృష్టిలో పెట్టుకొని ఈ తేదీని నిర్ణయించినట్లు ఏపీపీఎస్సీ గతంలో వెల్లడించింది. అయితే డీఎస్సీ నోటిఫికేషన్ వాయిదా పడడంతో పాటు అభ్యర్థుల నుంచి వస్తున్న వినతులు మేరకు గ్రూపు 2 ప్రధాన పరీక్ష తేదీని జనవరి 5వ తేదీనుంచి ఫిబ్రవరి 23వ తేదీకి మార్చేందుకు ఏపీపీఎస్సీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతేడాది డిసెంబర్ 7న 897 ఉద్యోగాల భర్తీకి గత ప్రభుత్వం గ్రూప్ 2 నోటిఫికేషన్ జారీ చేసింది. గ్రూప్2 కు 483535 మంది అభ్యర్థులు అప్లికేషన్లు పెట్టుకోగా ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు 4 లక్షల 4వేల 37 మంది హాజరయ్యారు వారిలో 92250 మంది అబ్యర్థులు ప్రధాన పరీక్షకు అర్హతసాధించారు.ఈ ఏడాది జులై 28న మెయిన్స్ పరీక్షలు జరగాల్సి ఉంది. అయితే అభ్యర్థుల విజ్ఞప్తితో కూటమి సర్కార్ పరీక్ష తేదీని వాయిదా వేశారు. పెండింగ్‌లో ఉన్న ఖాళీల భర్తీకి కార్యాచరణ రూపొందించి వచ్చే ఏడాది జనవరి 5న గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. అయితే సమయం తక్కువగాఉండటం వల్ల మరింత సమయం ఇవ్వాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాప్రతినిధులు సైతం పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్ పర్సన్‌ను కలిసి ఫిబ్రవరిలో మెయిన్స్ పరీక్షను నిర్వహించాలని కోరారు. నిరుద్యోగ అభ్యర్థులు ప్రజా ప్రతినిధుల నుంచి పెద్దెత్తున విజ్ఞప్తులు రావడంతో గ్రూపు 2 మెయిన్స్ పరీక్ష తేదీని మార్చేందుకు సిద్దమైనట్లు తెలిసింది. జనవరి 5వ తేదీ జరగాల్సిన పరీక్షను నెలరోజులకుపైగా గడువు పెంచి ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించాలని ఏపీపీఎస్సీ యోచిస్తోంది. దీనిపై ప్రభుత్వాన్ని సంప్రదించాక అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరిట రూ.18లక్షలు స్వాహా

### ఈ స్కామ్‌లో సిబిఐ కోర్టు సంచలన తీర్పు

### నిందితులకు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్ష

**గుంతకల్లురైల్వే,నవంబరు 10,ప్రభాతవార్త:** అత్యాశ ఎప్పుడు అనర్థమే" అన్నారు పెద్దలు. తమ ఆశలను,కలలను సాకారం చేసుకొనేందుకు కష్టించి చెమటోడ్చి పనిచేసి తమ కలలను సాకారం చేసుకోవాలి గానీ అన్నం పెట్టే కన్నతల్లి లాంటి మాతృసంస్థ కళ్లకే గంతలు కట్టి మోసంతో అక్రమంగా రూ.18లక్షలను స్వాహా చేసిన రైల్వే సిబ్బందికి బెంగళూరు సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2.35లక్షల జరిమానాను విధించారు. కేసుకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నైరుతి రైల్వే,బెంగళూరు డివిజన్, పెనుకొండ రైల్వే స్టేషన్‌లో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయంలో పర్సనల్ బ్రాంచ్ క్లార్క్‌గా పనిచేస్తున్న షాదాబ్ ఖాన్‌తో పాటు బెంగళూరులోని సీనియర్ డిపిఓ కార్యాలయంలో డిస్పాచ్ సెక్షన్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న యం నాగరాజ్,సీనియర్ డిఎఫ్ఎం కార్యాలయంలో అకౌంట్స్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పద్మినీలు ముగ్గురు కలిసి రైల్వేకు నష్టం కలిగించే మోసపూరిత ముందస్తు వ్యూహంలో భాగంగా పెనుకొండలోని సీనియర్ సెక్షన్ ఇంజనీర్ కార్యాలయంలో పనిచేసే 16మంది కార్మికుల పేరిట దరఖాస్తులు, ట్యూషన్,హాస్టల్ సబ్సీడీ ఫీజులకు సంబంధించి ఎలాంటి బిల్లులు,రశీదులు లేకుండానే రీయింబర్స్‌మెంట్ పేరిట ఫీజుల మొత్తం రూ.18లక్షలను ఎడిట్ లిష్టు,వేతనాలకు సంబంధించిన బిల్లులలో మోసపూరితంగా చేర్చి స్వాహా చేశారన్న ఆరోపణలపై సిబిఐ 2016ఏప్రిల్ 27న కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. అనంతరం అదేఏడాది నవంబరు 21న విచారణ అనంతరం సిబిఐ నింధితులపై నమోదైన అభియోగాలపై విచారణ చేసి దోషులుగా గుర్తించి చట్టప్రకారం తగిన శిక్ష విధించాలని పేరొ క్కంటు చార్జ్‌షీటు దాఖలు చేసింది. దీంతో సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ట్రైల్స్ నిర్వహణ అనంతరం నిందితులను దోషులుగా నిర్ధారించి నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2.35లక్షల జరిమానాను విధించిందని సిబిఐ అధికార వర్గాలు తెలిపాయి.

# కోర్టు భవనాల నిర్మాణం పటిష్టంగా జరగాలి

### హైకోర్టు న్యాయమూర్తులు

**విజయనగరం, నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని ఏ జిల్లాలోనూ లేని విధంగా విజయనగరం జిల్లా కోర్టుకు ఆధునిక వసతులతో భవన సముదాయం నిర్మాణానికి రూ.వంద కోట్లుమంజూరైన నేపథ్యంలో ఈ జిల్లాకు గతంలో అడ్మినిస్ట్రేటివ్ జడ్జిలుగా పని చేసిన పలువురు న్యాయమూర్తులకు, జిల్లా వాసులైన హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞత పూర్వక అభినందన సభ ఆదివారం నిర్వహించారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాద్‌రాయ్, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దోనాడి రమేష్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ చీమలపాటి రవి, జస్టిస్ నైనాల జయసూర్య, జస్టిస్ కె.మన్మధరావు, జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్, జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ బి.కృష్ణమోహాన్, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి తదితరులను శాలువ, మెమెంటోతో విజయనగరం, విశాఖ, పార్వతీపురం జిల్లాల బార్ అసోసియేషన్ల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ చీకటి మానవేంద్రనాద్‌రాయ్ మాట్లాడుతూ జిల్లా బార్ అసోసియేషన్ దృఢ సంకల్పం వల్లే ఈ ప్రాజెక్టు ఇంత వేగంగా కార్యరూపం దాల్చిం దన్నారు. బార్ సభ్యుల కృషితో పాటు తన తోటి హైకోర్టు న్యాయమూర్తుల సహకారం, జిల్లా వాసిగా సొంత జిల్లాకు న్యాయవ్యవస్థ పరిధిలో ఏదైనా చేయాలనే తపన తోడై భవనాల మంజూరు త్వరగా సాకారమైందన్నారు.









న్యాయమూర్తులను సత్కరిస్తున్న విజయనగరం బార్ అసోసియేషన్ సభ్యులు

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి మాట్లాడుతూ భవన నిర్మాణం నాణ్యతగా జరిగేలా న్యాయవాదులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. యువ న్యాయవాదులకు నూతన కోర్టు భవనం ఒక దేవాలయం, విద్యాలయం వటిదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య అన్నారు. విజయనగరంజిల్లా కోర్టు నూతన కూడిన నూతన భవన సముదాయం మంజూరైందని, భవన నిర్మాణాలు సుదీర్ఘకాలం పాటు నిలిచేలా న్యాయవాదులు బాధ్యత తీసుకోవాలని పలువురు హైకోర్టు న్యాయమూర్తులు సూచించారు. ముఖ్యంగా యువ న్యాయవాదులే ఈ భవనాల్లో న్యాయవాద వృత్తిలో ప్రాక్టీస్ చేయనున్నందున వారిపైనే భవనాల నిర్మాణం, నిర్వహణ బాధ్యత అధికంగా ఉంటుందన్నారు. విజయనగరం బార్ అసోసియేషన్ చూపిన ఐక్యత, పట్టుదల, సంకల్పంతోనే నూతన భవనాల మంజూరు సాకారమైందని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తులుగా, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిలుగా తమవంతు పాత్రను నిర్వర్తించామని హైకోర్టు న్యాయమూర్తులు పేర్కొన్నారు. రాష్ట్రానికి న్యాయమూర్తులను అందించడంలో విజయనగరం ముందంజలో ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి సాయి కల్యాణ్ చక్రవర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.హరీష్ తదితరులు కూడా మాట్లాడారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేడ్కర్, ఎస్పీ వకుల్ జిందల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## శ్రీవారి ఆశీస్సులతో ఆనందం: పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ భతృహరిమహతాబ్,సభ్యులు తెలిపారు.ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ శుభాలు కలగాలి: మంత్రి పార్థసారధి

**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ బాగుండాలని, అన్ని విధాలా అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని నిరతంరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి చంద్రబాబుకు దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని రాష్ట్రసమాచార పౌరసంబంధాలశాఖామంత్రి కొలుసు పార్థసారధి ఆకాంక్షించారు. ప్రజలకు అన్ని విధాలా మంచిజరగాలని ప్రార్థించారు. ఆదివారం ఉదయం మంత్రి దంపతులు తలనీలాల మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 13న కైశికద్వాదశి ఆస్థానం

### వేకువజామునే ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు



**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో 13వతేదీ బుధవారం వేకువజామున కైశికద్వాదశి ఆస్థానం జరగనుంది. ఆ రోజు సూర్యోదయానికి ముందే ఆలయంలో కొలువైన శ్రీదేవిభూదేవి సమేత ఉగ్రశ్రీనివాసమూర్తి ఉత్సవమూర్తులను ఆలయం వెలుపలకు వేంచేపుచేసి మాఢవీధుల్లో ఊరేగిస్తారు. ఏడాదిలో ఒక్క కైశికద్వాదశిరోజు మాత్రమే ఈ ఊరేగింపు ఉంటుంది. అనంతరం ఆలయం లోపల బుధవారం ఉదయం 6గంటల నుండి 7.30వరకు ఆస్థానం పురాణపారాయణం నిర్వహిస్తారు.

## అభివృద్ధి,సౌకర్యాలు కల్పనపైనే తొలి ప్రాధాన్యత

### 18న టిటిడి ధర్మకర్తలమండలి తొలి సమావేశం

**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్వహణ, పాలన వ్యవహారాలు పర్యవేక్షణకు నియామకమైన తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి తొలిసమావేశం ఈనెల 18వతేదీ తిరుమలలో జరగనుంది. తిరుమల పవిత్రతను కాపాడటం, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పలు అభివృద్ధికి సంబంధించి ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన టిటిడి బోర్డు ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇదేగాక తిరుమల తిరుపతిదేవస్థానం ఉద్యోగుల సంక్షేమం, ఇళ్లస్థలాల అంశం , డిసెంబర్ 31వతేదీ అర్ధరాత్రి 2025 నూతన ఆంగ్లసంవత్సరం ఆరంభం దర్శనాలు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ప్రధానంగా సామాన్యభక్తులకు దర్శనం మరింత సౌలభ్యం చేసే అంశం, శాశ్వతతాగు నీటి సమస్య పరిష్కారం, స్వతహాగా నెయ్యి తయారీ వంటి అంశాలపై చర్చించ నున్నారు. గత ఐదేళ్ళ టిటిడి ధర్మకర్తల మండలిలో కల్తీ నెయ్యిఘటన, ఇంజనీరింగ్ నిధులు పక్కదారి పట్టించడం, దుబారా చేయడం వంటి వాటిపై దృష్టి సారించి చర్చించే అవకాశం ఉంది. మరీ ఛైర్మన్ బిఆర్‌నాయుడు నేతృత్వంలో జరగనున్న తొలిసమావేశంలో ఎలాంటి నిర్ణయాలకు ప్రాధాన్యత ఉంటుందనేది చూడాల్సిందే. ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాయుడు తన తొలి ప్రసంగంలోనే తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడుకోవడమే తమ ముందున్న లక్ష్యమని, అందుకు తగ్గట్లు తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సామాన్యభక్తులకు మరింత సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తామని అన్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే కొలువుదీరిన నూతన బోర్డులో సభ్యులకు దర్శనాలకు సంబంధించి కోటా కూడా వెల్లడైంది.

ప్రతిరోజూ సోమవారం నుండి గురువారం వరకు ఒక్కో బోర్డు సభ్యునికి 20 విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు, 300 రూపాయలు సుపథం దర్శనాలు 20 టిక్కెట్లు, వారంలో సుప్రభాతం 4 టిక్కెట్లు, కల్యాణోత్సవం వారంలో 4టిక్కెట్లు, తోమాల,అర్చన సేవలు వారంలో 2 టిక్కెట్లు ఇలా కేటాయిం చేలా ఉత్తర్వులు జారీచేశారు. ప్రతి నాలుగు నెలలకోసారి రెండు అభిషేక సేవ టిక్కెట్లు కూడా మంజూరుచేసేలా నిర్ణయం తీసుకున్నారు.

## రేపు దత్తక్షేత్రంలో శతఅష్టోత్తర క్షీర ఘటాభిషేకం

**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలో వెలసిన అవధూత శ్రీదిగంబర దత్తాక్షేత్రస్వామి మందిరంలో 12వతేదీ రేపు ఉదయం శతఅష్టోత్తర క్షీర ఘటాభిషేకం నిర్వహిస్తున్నారు. ఆలయం ప్రాంగణంలో ఉదయం 9గంటల నుండి దత్తాత్రేయ స్వామి బృందావనాన్ని భక్తుల చేతులమీదుగా 108 ఘటాలతో క్షీరాభిషేకం చేసే అవకాశం ఉందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.



## 15న కొండపై కార్తీకదీపం


**తిరుమల,నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం పౌర్ణమి ఘడియల్లో కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీకదీపోత్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. శుక్రవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారు వాకిలిలోపల కులశేఖరపడి, రాముల వారిమేడ, ద్వారపాలకులు,



బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహా స్వామి ఆలయం, వరదరాజ స్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహ ద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయ స్వామి ఆలయం, పుష్క రిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు.

## అసెంబ్లీ సమావేశాలకు జగన్‌తప్పనిసరిగా హాజరుకావాలి: సిపిఐ కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రభుత్వం తొలిరోజే పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో వైకాపా అధినేత జగన్ ఏపీ అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కోరారు. అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టుల తరపున ప్రతినిధులు ఎవరూ లేకపోవడంతో అధికార పార్టీని ప్రశ్నించే వారే లేరని తెలిపారు. తెదేపా, భాజపా, జనసేన కూటమిగా అధికార పక్షంలో ఉన్నారని చెప్పారు. వైకాపా ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీలో ప్రజల



తరపున సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. దురదృష్టవశాత్తు రాష్ట్ర రాజకీయాల్లో వ్యక్తిగత మహిళలపై విమర్శలు ఎక్కువైపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత విమర్శలు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార పార్టీ తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించాలంటే జగన్ తప్పనిసరిగా అసెంబ్లీకి రావాలన్నారు.

11-11Pg6exHMNWJQE.qxd:11-11Pg6exHMNWJQE.qxd 1/1/02 7:16 AM Page 1





బొలేరో వ్యాన్ బోల్తా

# ఒకరి మృతి, 15 మందికి గాయాలు

**శృంగవరపుకోట (విజయనగరం జిల్లా) నవంబరు 10 ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం ఎస్‌ఆర్ పురం ప్రాంతంలో ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం గనిశెట్టివాని పాలెం గ్రామానికి చెందిన సుమారు 40 మంది రెండు బొలేరో వాహనాల్లో ఎస్‌ఆర్ పురం సమీపంలో ఎగువ కొండపల్లో ఉన్న వైకుంఠగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి ఆదివారం ఉదయం వెళ్ళారు. స్వామి వారి దర్శనం అనంతరం దేవాలయం నుంచి తిరిగి వస్తుండగా ఒక వ్యాన్ ముందు వెళుతూ ఒక మలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న పెద్ద బండరాయిని ఢీ కొని బోల్తా పడింది. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న 20 మందిలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో సూరెడ్డి కిరణ్ (25) అనే యువకుడు తలకు తీవ్రమైన గాయం తగలడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.కాగా ఈ వాహనం వెనుక వస్తున్న మరో వాహనంలో ఉన్న వారు తమ ముందు వాహనం బోల్తా పడడాన్ని గమనించి గాయపడిన వారిని వెంటనే ఎస్.కోట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మరో నలుగురు వ్యక్తులకు కూడా తలకు తీవ్ర గాయాలు వ్వడం,పరిస్థితి విషమించడంతో వైద్యులు వారికి ప్రథమ చికిత్స చేసి అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన మరో పది మందికి కూడా ప్రాథమిక చికిత్స చేసి అనంతరం వారిని కూడా మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నీట మునిగిన అయ్యప్ప భక్తుడు

## కాపాడే ప్రయత్నంలో మరో యువకుడు మృతి

**చిల్లకూరు, నవంబరు 10, ప్రభాతవార్త:** స్నానానికి వెళ్ళి అయ్యప్ప భక్తుడు నీట మునగడంతో మరో యువకుడు కాపాడే ప్రయత్నంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం అన్నంబాక దళితవాడలో ఆదివారం చోటు చేసుకుంది. చిల్లకూరు మండల పరిధిలోని అన్నంబాక దళితవాడకి చెందిన నెల్లూరు శ్రీకాంత్ (16), అయ్యప్ప మాల ధరించి ఉన్నాడు. కాకి ఆనందబాబు (17) మరో యువకుడుతో కలిసి ఆదివారం మధ్యాహ్నం మర్రిగుంట చెరువులో స్నానం చేస్తుండగా అయ్యప్ప మాల ధరించి ఉన్న శ్రీకాంత్ అదుపుతప్పి నీటిలో మునిగిపోయాడు. ఇది గమనించిన ఆనందబాబు స్వామిని కాపాడే ప్రయత్నంలో అతను కూడా నీటిలో మునిగిపోయాడు. మూడో వ్యక్తి జరిగిన విషయాన్ని గ్రామంలో తెలపగా వెంటనే గ్రామస్తులు వచ్చి చెరువు మొత్తం వెతకగా ఇద్దరి యువకుల మృతదేహాలు బయటకు తీశారు. విషయం తెలుసుకున్న చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం గుడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించగా తల్లిదండ్రులు బోరుమని విలపించారు.ఆ గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సామాన్యభక్తులకు దర్శనం ప్రశ్నార్థకం

**శ్రీకాళహస్తి,నవంబరు 10 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు.అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు.కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు,పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి.దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు.ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు.



**వారాంతపు రద్దీ:వేల సంఖ్యలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. ఆదివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 30 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది.ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ,నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది.రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించవద్దని కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలందాయి. అడ్డదారి దర్శనాలకు బ్రేక్ వేయాలని ఆదేశాలందాయి.అయితే దళారులు అడ్డదారుల్లో తీసుకెళ్ళి వారికి ఇబ్బందికరంగా మారింది. అంతేకాక స్థానికంగా పాలన మారింది.ఇక్కడ గెలిచిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు సుదర్శనం అవకాశం కల్పించాలని మళ్ళీ మళ్ళీ రావాలనే భావన కలగాలని ఎందుకొచ్చామబ్బా అనే నిరాశ ఉండరాదని సూచనలు చేసారు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది.శనివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2724 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1092, రూ.1500ల టిక్కెట్లుతో 319మంది., రూ.2500ల టిక్కెట్లు 260, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 69 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 108 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 54. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిడితో కిట కిట లాడింది.ఉదయం నుంచి ఆలయంలో భక్తులు ఇబ్బంది పడకుండా ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షించారు.

# పాత్రికేయులకు సమాజం పట్ల బాధ్యత ముఖ్యం

## ఇష్టాగోష్టి కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు కె.శ్రీనివాస్

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్త:** పాత్రికేయ రంగంలో యాజమాన్యం విధానాలు ఎంత ముఖ్యమో, పాత్రికేయులకు సమాజం పట్ల బాధ్యత అంత ముఖ్యమని సీనియర్ పాత్రకేయుడు సాహితీవేత్త కె.శ్రీనివాస్ ఉద్ఘాటించారు. విజయవాడ ప్రెస్ క్లబ్లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్సు రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన ఇష్టాగోష్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన పాత్రికేయ ప్రస్థానం విజయవాడలో సబ్ ఎడిటర్‌గా మొదలైందన్నారు. వృత్తి పరంగానే కాక, సాహిత్యపరంగా, పుస్తక ప్రదర్శన కోసం విజయవాడకు వస్తూ ఎంతోమంది మిత్రులను సంపాదించుకున్నానని వివరించారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ వాసిగా ఆ ప్రాంతానికి అనుకూలంగా వ్యవహరిస్తానని కొందరు అనుమానం వ్యక్తం చేశారని, పాత్రికేయులు కుల,మత, ప్రాంతాలకు అతీతంగా సమాజంకోసం బాధ్యతతో మెలగాలని, అందుకే తన రాతల పట్ల అనుమానం వ్యక్తం చేసిన వారు సైతం తర్వాత అభిమానించారని పేర్కొన్నారు. పాత్రికేయులు ఏ స్థాయిలో ఉన్నా నిత్యం నేర్చుకుంటూ ఉండాలని సూచించారు. మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానంలోని కవితలు విశాఖపట్నంలో ఏయే ప్రాంతాల్లో కూర్చుని రాశారనే కథనం ప్రచురించడం తన పాత్రికేయ జీవితంలో ఎంతో సంతృప్తినిచ్చిందని వివరించారు. ప్రస్తుత సమాజంలో పరిశోధనాత్మక జర్నలిజం లేకుండా పోయిందని, ప్రభుత్వాల్లో అవినీతి జరుగుతోందని ప్రజలకూ తెలుసని అభిప్రాయపడ్డారు. పదవీ విరమణ చేసినా పాత్రికేయ రంగంతో అనుసంధానాన్ని కొనసాగిస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీనివాస్ సతీమణి సుధ మాట్లాడుతూ వ్యక్తిగతంగా సున్నిత మనస్కులైన ఆయన ఒక గొప్ప తండ్రిగా పిల్లలను పెంచారన్నారు. శ్రీనివాస్ అరెస్టైనప్పుడు పాత్రికేయులంతా తమతో ఉన్నారు కాబట్టే ఇంత సాధించ గలిగారని వివరించారు. సభాధ్యక్షులు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ ఎందరో అభిమానులను సంపాదించుకున్న శ్రీనివాస్ మీడియా, జర్నలిస్టుల మీద ఎక్కడ దాడులు జరిగినా వ్యతిరేకించి పోరాడటంలో ముందుం డేవారని వివరించారు. ఐజేయు కౌన్సిల్ సభ్యులు షేక్‌బాబు, విజయవాడ అర్బన్ అధ్య క్షుడు చావా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్, చిన్న పత్రికల సంఘం సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, సీనియర్ పాత్రికేయులు చిగురుపాటి సతీష్, వడ్లమూడి పద్మావతి, వీరపనేని కృచ్ఛేవ్ మాట్లాడారు. సభకు యూనియన్ విజయవాడ అర్బన్ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు స్వాగతం పలు కగా సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్ దంప తులకు శాలువాలు, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, న్యూస్ ఎడిటర్ మోదుమూడి మురళీ కృష్ణ, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, కోశాధికారి సయ్యద్ అహ్మద్ హుస్సేన్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు షేక్ మీరా, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు సాంబశివరావు, సుబ్బారావు, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు. ?నగరంలోని వివిద సామాజిక సాంస్కృతి సంస్థలు పాత్రికేయడు,సాహితీవేత్త కె.శ్రీనివాస్‌ను సన్మానించారు.

# నేటి నుండి భవానీ మండల దీక్షలు

## దుర్గమ్మ సేవలో టిటిడి బోర్డు సభ్యులు

**ఇంద్రకీలాద్రి, నవంబరు 10, ప్రభాతవార్త :** నేటి నుండి భవానీ దీక్షాపరుల మండల మాల ధారణలు ప్రారంభవుతాయని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈనెల 11 నుండి 15 వరకు మండల దీక్షలు, డిసెంబర్ 1 న అర్థమండల దీక్షధారులు మాలధారణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 14 న సత్యనారాయణపురం లోని శ్రీ శృంగేరీ శారదా పీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) నుండి సాయంత్రం 6.30 గంటలకు కలశ జ్యోతి మహోత్సవం నగరోత్సవంగా ప్రారంభమై శ్రీ అమ్మవారి దేవస్థానంకు చేరుతుందన్నారు. అలాగే డిసెంబర్ 21న దీక్షవిరమణలు, డిసెంబర్ 25న అగ్ని ప్రతిష్టాపన, శతచండీయాగము, గిరి ప్రదక్షణ, ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. భవానీ దీక్షల విరమణల సందర్భంగా డిసెంబర్ 21 నుండి 26 వరకు అన్ని ఆర్జిత సేవలను శ్రీ అమ్మవారికి ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు.

**ఆదిత్యునికి ప్రత్యేక పూజలు:** గ్రహమండలాధిపతి ఆదిత్యునికి దుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆదిత్యుని పేరిట ప్రారంభమయ్యే ఆదివారం నాడు లోక కళ్యాణార్థం నిర్వంచించిన ఈ సూర్యోపాసన సేవలో ద్వాదశాదిత్యులను మంత్ర పఠనాలతో పూజించిన అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

**భక్తులరద్దీపై ఇఓ చర్యలు:** దుర్గమ్మను ఆదివారం సందర్భంగా పెద్దఎత్తున తరలివచ్చిన భక్తుల రద్దీపై ఇఓ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. వన్‌టౌన్ సిఐ గురుప్రసాద్ రెడ్డితో చరి ంచారు.

**దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి:** దుర్గమ్మను ఆదివారం రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి చిత్రపటం, శ్రీ అమ్మ వారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**దుర్గమ్మ సేవలో టిటిడి బోర్డు సభ్యులు:** ఆదివారం దుర్గమ్మవారిని టిటిడి నూతన పాలక వర్గం సభ్యులు ఆర్ఎస్ దర్శన్, తమ్మిశెట్టి జనకీ దేవి దంపతులు, అనుగోలు రంగశ్రీ దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి చిత్రపటం, శ్రీ అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు ఆదివారం వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు.5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**నిత్యాన్నదానానికి రు.లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలోజరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన సట్టూరి కావ్య, రాఘవేంద్ర లు ఆదివారం ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మవారి చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.





అన్నదానానికి విరాళమిచ్చిన దాతలకు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు అనుగోలు రంగశ్రీ దంపతులకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెఎస్‌రామారావు



ఆర్ట్‌ఆఫ్ లివింగ్ సత్సంగం బృందాన్ని సత్కరిస్తున్న ఇఓ

**దుర్గమ్మవారికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సత్సంగోత్సవాంజలి:** దుర్గమ్మ ఆలయంలో మహాసత్సంగం పేరున ఆర్ట్‌ఆఫ్ లివింగ్ నేతృత్వంలో వన్‌టౌన్ వీధుల నుండి బ్రాహ్మణ వీధీమీదుగా కనకదుర్గానగర్ అక్కడినుండి కళావేదికకు పాదయాత్రగా భక్తిసంగీతం ఆలపిస్తూ బృందాలు చేరుకున్నాయి. ఆదివారం జరిగిన ఈ అపురూప భక్తిసంగీతం, భజనల కార్యక్రమంలో ఆర్ట్‌ఆఫ్ లివింగ్ ద్వితీయ గురువులు రిషి దేవప్రీత్, సాధిక అమృత భారతి, గాయకులు ప్రత్యూష, ధీరజ్, రఘువీర, శ్రావణి, ఇందిర, రామకృష్ణల గానామృతానికి చిట్టిబాబు తబలాతో, యజ్ఞేశ్ గిటార్‌తో సహకరించారు. కార్యక్రమం అనంతరం ఇఓ కెఎస్ రామారావు వారిని సత్కరించి దుర్గమ్మవారి ప్రసాదాలు, మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుర్గమ్మ భక్తులు జేజేలతో శివ నామస్మరణ, దుర్గమ్మ నామస్మరణలు చేస్తూ ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు.

# పలువురు ఐఎఎస్‌ల బదలీ

## ఆర్థికశాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా కూనపరెడ్డి కన్నబాబు

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పలువు రు ఐఎఎస్ అధికారులు బదిలీ అయ్యారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు.ఆర్థిక శాఖ కార్యదర్శి రొనాల్డ్ రాస్, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా కూనపరెడ్డి కన్నబాబు పూర్తి అదనపు బాధ్యతలు, స్వచ్ఛంధాంధ్ర కార్పొరేషన్ ఎండీ బి.అనిల్‌కుమార్‌రెడ్డి, కార్మిక ,ఫ్యాక్టరీలు, బాయిలర్లు, ఇన్యూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అదరపు కార్యదర్శిగా గంధం చంద్రుడు, వ్యవసాయ,సహకార శాఖ డిప్యూటీ కార్యదర్శిగా డి,హరిత నియమితులయ్యారు.

# అమరావతి జర్నలిస్టుల హౌసింగ్ స్కీం జీవోను అమలు చేయాలి

## ఎపిడబ్ల్యూయుజె డిమాండ్

**విజయవాడ, నవంబరు 10:** జర్నలిస్టుల హౌసింగ్ స్కీం విషయంలో గతంలో అమరావతి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ పేరిట ఇచ్చిన జీవోను పునరుద్ధరించాలని ఏపీయుడబ్ల్యూజే విజయవాడ యూనిట్, ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది. ఏపీయుడబ్ల్యూజె విజయవాడ యూనిట్, ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యవర్గ సమావేశం ఆదివారం అర్బన్ అధ్యక్షుడు చావా రవి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు పాల్గొని కొత్త అక్రెడిటేషన్లు, జర్నలిస్టుల హౌసింగ్ స్కీం తదితర అంశాలపై రాష్ట్ర నాయకత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా హౌసింగ్ స్కీం విషయంలో గత తెలుగు దేశం ప్రభుత్వ హయంలో జారీ చేసిన ఉత్తర్వులపై చర్చించారు. గతంలో రాజధాని ప్రాంతంలో 30 ఎకరాలు అమరావతి సొసైటీకి కేటాయిస్తూ సీఆర్డియే హ్యాపీనెస్ట్ 3కింద నాలుగు కేటగిరీల్లో అపార్ట్మెంట్‌లను నిర్మాణం చేసి ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి జర్నలిస్టుల వాటా కింద చెల్లించాల్సిన నగదుతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం భరించే రాయితీని కూడా ఖరారు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. తిరిగి ఆ ఉత్తర్వులను పునరుద్ధరించడం ద్వారా జర్నలిస్టుల ఇంటి కల నిజం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు నిబంధనల పేరిట కొర్రీలు వేయకుండా అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని తీర్మానించారు. రాష్ట్ర స్థాయి ఎన్నికల నిర్వహణకు యూనియన్ అర్బన్ తరుపున మోదుమూడి మురళీ కృష్ణ ను ఎన్నికల అధికారిగా నియమిస్తూ మరో తీర్మానం చేశారు. సంయుక్త కార్యవర్గ సమావేశంలో యూనియన్ కార్యదర్శి దారం వేంకటేశ్వర రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కంచల జయరాజ్, దాసరి నాగరాజు, ఐజెయు కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, ఏపీ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ, ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయభాస్కర్, రెండు కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఇక ఇళ్ళ స్థలాల కేటాయింపు అంశంలో గతంలో ప్రస్తుత ప్రభుత్వం ఏ విధానాన్ని అను సరించిందో అదే విధానం,సంబంధిత జీవోను అమలు చేయాలని ఏపీ మేధావుల సంఘం అధ్యక్షుడు విజయ కుమార్ ఘంటా సీఎం చంద్రబాబుకు పంపిన ప్రత్యేక మెయిల్‌లో డిమాండ్ చేసారు.

# సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరో ఘనత

## తెలంగాణలో ఆరు నెలల వ్యవధిలో కరుడుగట్టిన 165 మంది సైబర్ నేరగాళ్ల పట్టివేత

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరో ఘనతను అందుకుంది. గత ఏప్రిల్ నుంచి ఆరు నెలల వ్యవధిలో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన 165 మంది కరుడుగట్టిన సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసింది. రాష్ట్రంలో గత ఏప్రిల్ నెలలో కొత్తగా ఆరు సైబర్‌క్రైం పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసిన తరువాత ఆయా ప్రాంతాల్లో నమోదవుతున్న సైబర్ నేరాలను హైదరాబాద్‌లోని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు స్వయంగా విచారించసాగారు. ఈ ఆరు పోలీసుస్టేషన్లకు అధికారులున్నా అజమాయిషీ అంతా హైదరాబాద్‌లోని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారు లదే కావడం గమనార్హం. ఈ పోలీసు స్టేషన్లు ఏర్పాటైన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన కేసులకు సంబంధించి సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వేగంగా విచారణ చేబట్టి దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో వున్న నేరగాళ్లను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను పంపు తుండడంతో మెరుగైన ఫలితాలు రాసాగాయి. ఈ క్రమంలోనే తక్కువ వ్యవధిలో 165 మంది నేరగాళ్ల పట్టుబడ్డారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో నమోదైన 76 కేసుల్లో వీరు నిందితులుగా తేలగా మొత్తం మీద తెలంగాణవ్యాప్తంగా వున్న 795 కేసులు, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న 3357 కేసుల్లో వీరు నిందితులుగా తేలింది. పట్టుబడ్డ నేరగాళ్లలో తెలంగాణతోపాటు ఎపి, అసోం, ఢిల్లీ, ఒడిశా, గుజరాత్, రాజస్తాన్, జార్ఖండ్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర, బెంగాల్‌కు చెందిన వారుగా తేలింది. కాగా అరెస్టయిన నేరగాళ్లలో 45 శాతం మంది డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివిన వారు కాగా 34 మంది పదవ తరగతి అంతకన్నా తక్కువ చదివిన వారు వున్నారు. 21 శాతం మంది సొంతంగా ఉపాధిపొందిన వారు కాగా తొమ్మిది శాతం మంది విద్యా ర్థులు ఉన్నారు. మూడు శాతం నేరగాళ్లు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారు, 14 శాతం నిరుద్యోగులు ఉన్నారు. ఇక నేరగాళ్ల వయో పరిమితి వరకు వస్తే 49 శాతం మంది 21 నుంచి 30 యేళ్లలోపు వుంటే 28 శాతం మంది 31 నుంచి 40 యేళ్ల మధ్య వున్నారు. 10 శాతం మంది 41 నుంచి 50 యేళ్ల వయస్సు కలిగిన వారు వున్నారు. సైబర్ నేరాల వివరాలను పరిశీలిస్తే ఎక్కువగా పార్ట్‌టైం ఉద్యోగాలు, పెట్టుబడుల స్కాం వున్నాయి. దీంతోపాటు డిజిటల్ అరెస్టు, లోన్ ఫ్రాడ్, వ్యాపారం మోసాలు, సైబర్‌స్లావెరి, హ్యాకింగ్, అడ్వర్‌టైజ్‌మెంట్ ఫ్రాడ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్, డేటింగ్ యాప్‌కు సంబంధించిన నేరాలు కూడా ఉన్నాయి. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖాగోయల్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించడంతోపాటు అన్నివర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ల విషయంలో నిరంతరం జాగ్రత్తగా ఉండాలని కోరారు. సైబర్ నేరగాళ్లు ఏ రకంగా అయినా మోసాలకు పాల్పడే వీలుండడంతో అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.

# బిసి కులగణనకు బిజెపి అనుకూలం

## తెలంగాణ బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపడుతున్న బిసి కులగణన చేయడం బిజెపి అందరి కంటే అనుకూలం అని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిసి గణనకు బిజెపి అనుకూలమా? ప్రతికూలమా? అని, ఎంపి డా.లక్ష్మణ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేయడం హాస్యాస్పందంగా ఉందన్నారు. బిసిల పట్ల వ్యతిరేకంగా నెహ్రూ నుంచి మొదలై ఇందిరా, రాజీవ్, మన్మోహన్‌సింగ్ వరకు కేంద్రంలో మీ ప్రభుత్వ విధానాలు ఉన్నారయన్నారు. 1955లో నెహ్రూ ప్రభుత్వం వెనుబ డిన తరగతుల కోటాను సిఫార్సు ను కాకా కలేకర్ కమిషన్ నివేదికను తిరస్కరించింది మీ నెహ్రూ ప్రభుత్వం కాదా అంటూ ప్రశ్నించారు. కులగణనపై ఏయే విషయాలు బిసి, ఎస్సీ, ఎస్టీలకు మేలు చేయాలి అని అనుకుంటున్నారో స్పష్టం చేయాలన్నారు. వ్యక్తిగత విషయాలను తెలుసుకుని దాని ద్వారా ప్రభుత్వం ఏమి చేయాలి అనుకుంటున్నారో బహిరంగంగా చెప్పాలన్నారు. మీరు పేద ప్రజలకు మేలు చేయాలి, అంటే మీకు సొంత ఇల్లు ఉందా లేదా? రేషన్‌కార్డు ఉందా లేదా అన్న విషయాలు ఎందుకన్నారు. మంత్రి బిసి సంక్షేమానికి పాటుపడి మీ ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తెచ్చి మేలుచేయాలని, అంతేగానీ, లక్ష్మణ్ మీద, కిషన్‌రెడ్డిమీ ప్రకటనలు మానుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రభుత్వం ద్వారా ఏం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి కార్యాలయ ఇంచార్జ్ ప్యారసాని వెంకటేష్, కోశాధికారి ఆకారం రమేష్‌లు పాల్గొన్నారు.



# హసీనా కోసం ఇంటర్‌పోల్ సాయం

## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం వెల్లడి

**ఢాకా, నవంబరు 10:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమెను స్వదేశానికి తీసుకు వచ్చేందుకు ఇంటర్‌పోల్ సాయం కోరతామని తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. నేరారోపణలకు సంబంధించి ఆమెతోపాటు దేశం వీడి వెళ్లిన అనేకమంది స్వదేశంలో విచారణ ఎదుర్కొనాల్సిందేనని ప్రకటించింది. ఇంటర్‌పోల్ ద్వారా త్వరలోనే రెడ్ కార్నర్‌నోటీసులు జారీచేస్తామని పారి పోయినవారు ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా తిరిగి స్వదేశానికి తీసుకువచ్చి కోర్టులో నిలెబడతామని బంగ్లాదేశ్ ప్రభుత్వ న్యాయవ్యవహారాల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ తెలిపారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో జరిగిన విద్యార్థుల ఉద్యమంపై షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వం అణచివేత ధోరణి తీవ్ర హింసకు దారితీసింది. ఈ క్రమంలో వందలాది మంది మృతిచెందారు. అధికార గణాంకాలప్రకారం 753 మంది చనిపోగా వేలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. అందుకు సంబంధించి హసీనాతోపాటు ఆమెపార్టీ నేతలపైనా అనేక కేసులు నమోదయిన సంగతి తెలిసిందే. హసీనా ప్రస్తుతంభారత్ ప్రభుత్వ శరణార్థిగా ఆశ్రయం పొందుతున్నారు.



# తెలంగాణ విజయ డెయిరీ బకాయిల్లో రూ.50 కోట్లు విడుదల

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** పాడి రైతులకు పాల బకాయిలు చెల్లించనుంది. ఈ మేరకు ఒక నెల పెడింగ్ బిల్లుల చెల్లింపు కోసం 5 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ పెండింగ్ నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మరో నెల బకాయిలను కూడా త్వరలోనే చెల్లించనున్నట్లు వెల్లడించారు. కాగా పాడి రైతుల నుండి 4.4 లక్షల లీటర్లను విజయ డయిరీ కొనుగోలు చేస్తోంది.

అయితే ఇటీవల కాలంలో నిధుల సమస్య ఏర్పడింది. దీంతో పాల బిల్లు పెండింగ్‌లో పడ్డాయి. తాజాగా వాటిని ఒక్కొక్కటిగా అధికారులు విడుదల చేస్తున్నారు.

# కర్ణాటకకు తెలంగాణ ఫిషరీస్ బృందం

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** చేపల పెంపకం, విక్రయం, మార్కెట్లకు సంబంధించి అధ్యయనం చేసేందుకు రాష్ట్ర మత్స్య శాఖ అధికారుల బృందం కర్నాటకలో పర్యటిస్తోంది. ఆదివారం ప్రారంభమైన పర్యటన ఈ నెల 13వ తేదీ వరకూ కొనసాగనుంది.

11-11Pg5.qxd OK:11-11Pg5.qxd 1/1/02 6:14 AM Page 1



# ట్రంప్ గెలిచాక కెనడా సరిహద్దుల్లో వలసల కట్టడి

## సరిహద్దుల్లో భద్రత మరింత పటిష్టం




**టొరంటో, నవంబరు 10:** అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి గెలవడంతో వలసలపై ఆంక్షలు పెరుగుతాయన్న భయంతో ఇప్పటికే అనేక మంది పొరుగుననే ఉన్న కెనడాకు వలసలుపోతున్నారు. ఇందుకోసం ఇప్పటినుంచే కెనడాకు పోతున్నారు. అందువల్లనే ఎన్ని ఫలితాల రోజునుంచే సరిహద్దుల్లోభద్రత పటిష్టంచేసామని వివరించారు. బోర్డర్‌లో సైనికులు, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉన్నారని వివరించారు. కెనడా అమెరికా సరిహద్దును నిశితంగాపరిశీలిస్తున్నామని రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్‌ప్రతినిధి సార్జెంట్ ఛార్లెస్ పోయియర్ తెలిపారు. ట్రంప్ అధ్యక్షుడుగా ఉన్న కాలంలోనూ అమెరికా నుంచి కెనడాలోకి భారీగా వలసలు చోటుచేసుకున్నాయని కెనడా అధికారులు చెప్పారు. తాజాగా ట్రంప్ మరోసారి ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టనుండటంతో మరోసారి వలసలు పెరగనున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. గూగుల్‌లో కెనడా ఇమ్మిగ్రేషన్ కెనడాలోకి ఎలా వెళ్లాలి అనధికారికంగా వెళ్లడానికి మంచి లొకేషన్ ఏది అంటూ ఆయా వివరాలకు సంబంధించి శోధిస్తున్న వారి సంఖ్యదాదాపు పదిరెట్లు పెరిగిందని అన్నారు. అయితే బోర్డర్ దాటి తమ దేశంలోకి అడుగుపెట్టడం అంత సులువేమీ కాదని ధీమా వ్యక్తం చేసారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అధికారులు సిబ్బంది మొత్తం సరిహద్దుపైనే ఫోకస్ పెంచారని సరిహద్దుల్లో కెమేరాలు, సెన్సార్లు, డ్రోన్లను మొహరించామని చెప్పారు. చొరబాట్లను అడ్డుకోవడంతో పాటు దేశంలోని వలసదారుల సంఖ్యనుకూడా తగ్గించాలని ట్రూడో సర్కారు నిర్ణయించింది. 2024లో 4.85 లక్షలమందిని కెనడా శాశ్వత నివాసులుగా గుర్తించింది. వచ్చే ఏడాది ఈ సంఖ్యను 3.80 లక్షలకు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2027 నాటికి దేశంలోకి 3.65 లక్షలమంది వలసదారులను మాత్రమే అనుమతించాలని నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలుతెలిపాయి. కెనడాలో తాత్కాలిక విదేశీ ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నామని, కంపెనీలకు సంబంధించి కొన్ని కఠిన నిబంధనలు తీసుకువస్తున్నామని, నియామకాల విషయంలో కంపెనీలు స్థానికులకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడంలేదో వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. ఇటీవలి ఎన్నికల ప్రచారాల్లో భాగంగా ట్రంప్ మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే అక్రమంగా వలస వచ్చినవారిని వెనక్కి పంపుతానని స్పష్టంచేసారు. మొత్తం వలస విధానాన్నే మారుస్తానని ప్రపంచంలోనే అత్యంతభారీ డిపోర్టేషన్ చేపడతానని అన్నారు. శరణార్థివిధానాలు సమీక్షిస్తానన్నారు. దీనితో ఇతర దేశాలనుంచి అమెరికాకు అక్రమంగా వచ్చినవారిలో తీవ్ర ఆందోళన నెలకొంది.



# పాంపియో, నిక్కీహేలీకి చోటు లేదు..

### అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్; నవంబరు 10:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించిన క్రమంలో తన కేబినెట్‌లో నిక్కీహేలి, మైక్ పాంపియోలకు స్థానం లేదని ట్రంప్ వెల్లడించారు. ట్రూత్‌సోషల్ వేదికగా ఒక పోస్టుపెడుతూ ఐక్యరాజ్యసమితి మాజీ రాయబారి నిక్కీహేలి, మాజీ విదేశాంగ కార్యదర్శిమైక్ పాంపియోను నూతన కార్యవర్గంలోకి ఆహ్వానించడంలేదని, ఇంతకుముందు వారితో కలిసి పని చేయడం నాకు చాలా ఆనందాన్నిచ్చిందని, దేశానికి చేసిన సేవకు వారికి ధన్యవాదాలని ట్రంప్ పోస్టుచేసారు. మరోవైపు ట్రంప్ ప్రకటనపై నిక్కీహేలి మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితిలో అమెరికాను సమర్థించే అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసిపనిచేయడం నాకు ఎంతో గర్వంగా ఉందని, రాబోయే నాలుగేళ్లలో అమెరికాను మరింత బలంగా సురక్షితంగా ముందుకు తీసుకెళ్లడంలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు ఎక్స్ లో పోస్టుచేసారు. నిక్కీ హేలి భారత సంతతికి చెందిన రిపబ్లికన్ నాయకురాలు. సౌత్ కరోలినా గవర్నర్‌గా పనిచేసిన ఆమె ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే ట్రంప్‌కు పోటీగా బరిలోకి వచ్చారు. ఆ తర్వాత ఆయనకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు.

మైక్ పాంపియో ట్రంప్ అత్యంత సన్నిహితుల్లో ఒకరు. అధ్యక్షుడి కేబినెట్‌లో వీరిద్దరికీ అవకాశం ఉంటుందని కథనాలు వచ్చినా అందుకు భిన్నంగా ట్రంప్ తన నిర్ణయాన్ని ప్రకటించడం విడ్డూరంగా ఉంది.

# కమలాహారిస్ అపజయానికి బైడెన్ వ్యవహారశైలే కారణం

## డెమోక్రాట్ మద్దతుదారుల్లో అంతర్మథనం



**వాషింగ్టన్, నవంబరు 10:** బైడెన్ ఎన్నికల రైసులో కొనసాగి ఉంటే.. ట్రంప్ తేలిగ్గా 400 ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకునేవారని శ్వేత సౌధం అంతర్గత సర్వేలో తేలిందట. ఈ విషయాన్ని మాజీ అధ్యక్షుడు ఒబామాకు గతంలో స్పీచ్ రైటర్‌గా పనిచేసిన జాన్‌ఫ్రావూ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన సేవ్ అమెరికా అనే పాడ్ కాస్ట్ ను నిర్వహిస్తున్నారు. బైడెన్ అమెరికా ఎన్నికల రేసులో నిలబడి అతిపెద్ద తప్పు చేశారని అభిప్రాయపడ్డారు. 'బైడెన్ రేసు నుంచి వైదొలగి ఎన్నికల పగ్గాలు కమలాహారిస్ చేతికి అందించినప్పుడు మాకో విషయం తెలిసింది. అధ్యక్షుడి అంతర్గత సర్వే నివేదికల ప్రకారం ట్రంప్ 400ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకోనున్నట్లు ఆ నివేదికలు వెల్లడించాయి. అసలు బైడెన్ రేసులో ఉండటం అత్యంత ఘోరమైన నిర్ణయం. ఆయన డెమోక్రట్లకు పూర్తిగా పూర్తిగా నష్టం జరిగే వరకూ ఈ విషయాన్ని అంగీక రించలేదు. పైగా నా పాలన చరిత్రాత్మకం, అమెరికా ఆర్థికవ్యవస్థ ఎన్నడూలేనంత బలంగా ఉందని చెప్పారు. అంతేకాదు అధ్యక్షుడిబృందం కమల హారిస్‌కు వెన్నుపోటు పొడిచింది. ఆమె గెలవలేదని విలేకర్లకు లీకులు ఇచ్చింది' అని జాన్‌ఫ్రావూ పేర్కొన్నారు.


**బైడెన్‌ను తప్పుపట్టిన నాన్సీ పెలోసీ:** అమెరికా ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బైడెన్ ఇలాంటి ఆరోపణలు రావడం ఇదే తొలిసారి కాదు. డెమోక్రటిక్ పార్టీ సీనియర్ నేత నాన్సీపెలోసీ కూడా జోబైడెన్‌ను తప్పుపట్టారు. ఆమె న్యూయార్క్ టైమ్స్‌తో మాట్లాడుతూ 'అధ్యక్షుడు తొందరగా వైదొలగి ఉండాల్సింది. అప్పటికే రేసులో ఇతర అభ్యర్థులు ఉండేవారు అప్పుడు ఓపెన్ ప్రైమరీలు జరిగేవి. హారిస్ పేరును బైడెన్ నామినేట్ చేసే సమయానికి ఇక ప్రైమరీలు నిర్వహించడానికి సమయంలేదు. కొంచెం ముందుగా జరిగి ఉంటే పరిస్థితులు వేరేగా ఉండేవి. హారిస్ పోరాటం ఎంతో మందిలో ఆశలను పెంచాయి' అని పేర్కొన్నారు. ట్రంప్ తాజాగా ఆరిజోనా, నెవడాలో విజయం సాధించడంతో ఆయన మెజార్టీ 312కు చేరింది. స్వింగ్ స్టేట్స్ మొత్తం ఆయనకు పట్టం కట్టాయి.



# భారత్ పర్యటనకు వస్తున్న రష్యా మొదటి ఉపప్రధాని

**న్యూఢిల్లీ, నవంబరు 10:** రష్యా మొదటి ఉప ప్రధాని డెనిస్ మంటురోవ్ భారత్‌లో పర్యటిస్తారని ఆదేశ దౌత్యకార్యాలయం ప్రకటించింది. నవంబరు 11న ముంబయిలోజరిగే రష్యన్ ఇండియన్ బిజినెస్ ఫోరమ్ ప్లీనరీ సెషన్‌లో ఆయన పాల్గొంటున్నట్లు రష్యా దౌత్యకార్యాలయం ప్రకటించింది. ఇరుదేశాలవాణిజ్యఆర్థికవేత్తల మధ్య సహకారం రవాణా లాజిస్టిక్స్, ఫైనాన్స్ డిజిటల్ టెక్నాలజీల సంబంధాలను విస్తరింపచడమే ఈకార్యక్రమ లక్ష్యమని వెల్లడించింది. బిజినెస్ కౌన్సిల్‌ఫర్ కోఆపరేషన్ విత్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహిస్తున్నట్లు రాయబార కార్యాలయం వెల్లడించింది. సమావేశాలతో రెండుదేశాలమధ్య సంబంధాలు మరింతపెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా ఈనెల 12న అంతర్‌ప్రభుత్వ రష్యా ఇండియన్ కమిషన్ నిర్వహించే కీలక సమావేశంలో డెనిస్ మంటురోవ్ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమవుతారు. వాణిజ్య,ఆర్థిక,శాస్త్రీయ,సాంకేతికసాంస్కృతిక సహకారానికి సంబంధించిన అంశాలపై చర్చలు జరుగుతాయని రష్యా హైకమిషనర్ కార్యాల యం ప్రకటించింది. భారత పర్యటనలో రష్యా ఉప ప్రధాని ఇతర ద్వైపాక్షిక సమావేశాల్లోను పాల్గొంటారని రాయబార కార్యాలయం వివరించింది.

# ప్రముఖ తమిళనటుడు ఢిల్లీ గణేశ్ కన్నుమూత



**చెన్నై, నవంబరు 10:** ప్రముఖ చలనచిత్రనటుడు ఢిల్లీ గణేశ్ కన్నుమూసారు. వృద్ధాప్యం కారణంగా కొన్నాళ్లుగా ఆయన అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఈక్రమంలోనే చెన్నైలోని ఆయన నివాసంలో శనివారం రాత్రి పొద్దుపోయాక తుదిశ్వాస విడిచారని కుటుంబసభ్యులు తెలిపారు. తమిళనటుడు ఢిల్లీ గణేశ్ తెలుగు సినిమాల్లో కూడా నటించి ప్రేక్షకులను మెప్పించారు. తెలుగు హిందీ, తమిళ్ మళ వివిధ భాషల్లో 400కు పైగా సినిమాల్లో నటించారు. పలు సీరియళ్లు వెబ్ సిరీస్‌లలోనూ ఆయనకనిపించారు. చివరి సారిగా కమల్‌హాసన్ సినిమా భారతీయుడు–2 లో కూడా నటించారు. ఢిల్లీ గణేశ్ మృతిపై తమిళనాడు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఆదివారం చెన్నైలో గణేశ్ అంత్యక్రియలు పూర్తిచేసారు. సినిమాల్లో నటించాలనే ఆసక్తితో ఢిల్లీ గణేశ్ ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఇండస్ట్రీలోకి వచ్చారు. సుమారు పదేళ్లు భారత వైమానిక దళంలో ఆయన సేవలందించారు. తొలుత బాలచందర్ దర్శకత్వంలో నిర్మించిన తమిళ సినిమా పట్టిన ప్రవేశంలో నటించారు. 1977లో విడుదలయిన ఈ సినిమా ఆయనకు మంచి పేరుతెచ్చింది. తర్వాత తెలుగులోనూ పలుచిత్రాల్లో నటించారు. జైత్రయాత్ర, నాయుడమ్మ, పున్నమినాగు తదితర సినిమాల్లో తన నటనతో తెలుగు ప్రేక్షకులను మెప్పించారు. 1994లో తమిళనాడుప్రభుత్వం ఢిల్లీ గణేశ్‌ను కళైమామణి అవార్డుతో సత్కరించింది. తెలుగు తమిళభాషల్లో ఆయన 400కిపైగా చిత్రాల్లో నటించారు. 80 ఏళ్ల వయసున్న ఢిల్లీగణేశ్‌కు భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నారు. మృదంగం ప్లేయర్ గురుమూర్తిగా సింధుభైరవిలో ఆయన చేసిన నటనకు ఎంతోపేరు తెచ్చింది. అలాగే నాయగన్‌లో అయ్యర్; పాల్బాట్ మణిలో కుక్‌గాను, మైఖేల్ మదన కామరాజులో ఐయ్యర్ గాను, అవ్వై షన్ముగిలో సేతురామ అయ్యర్ గాను, థెనాలిలో సైకియాట్రిస్టుగాను, అపూర్వ సగోతరగళ్ సినిమాలో విలన్ ఫ్రాన్సిస్ అంబరసుగాను నటించి ప్రేక్షకులను మెప్పించారు.

# ఇజ్రాయెల్ ప్రధాని ఆఫీస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌పై లైంగిక ఆరోపణలు



**టెల్ అవీవ్, నవంబరు 10:** ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జాచి బ్రేవర్మన్‌పై తీవ్ర ఆరోపణలు ఎగిసిపడ్డాయి. సైన్యంలో ఉన్నతస్థాయి అధికారిని కొన్ని విడియోలు చూపించి బెదిరించి యుద్ధసమయంలో కీలక సమావేశాల మినిట్స్ మార్చేసినట్లు ఒక పత్రిక ఆరోపించింది. ఇందుకోసం బ్రేవర్మన్ సదరు ఐడిఎఫ్ అధికారికి సంబంధించిన సున్నితమైన దృశ్యాలను ప్రధాని కార్యాలయ సిసిటివినుంచి సంపాదించారని తేలింది. ఒక ఐడిఎఫ్ అధికారికి ప్రధాని కార్యాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగినితో సంబంధం ఉంది. ఇందుకు సంబంధించిన విడియోలు బ్రేవర్మన్ సంపాదించి ఆ అధికారిపై దర్యాప్తుచేయాలని ఐడిఎఫ్ చీఫ్ హలావీని కోరారు. దీనిపై సైన్యం దర్యాప్తు నిర్వహించి వారి సంబంధంలో అధికార దుర్వినియోగం ఏమీ లేదని తేల్చింది. అయితే ప్రధాని కార్యాలయ సిబ్బంది సదరు వమిళా ఉద్యోగినిపై అనుమానం ఉందని చెప్పి ఆమె ఫోన్ తీసుకుని ఐడిఎఫ్ ఆఫీసర్‌తో సంభాషణలు వెలికితీసింది. ఈ మొత్తం వ్యవహారంపై పోలీసులు నెతన్యాహు ఆఫీస్ సిబ్బందిని కూడా ప్రశ్నించారు. వారం క్రితమే ప్రధాని ఆఫీసు నుంచి అత్యంత సున్నితమైన సమాచారం లీకయిందన్న ఆరోపణలు వచ్చాయి. అదే సమయంలో బ్రేవర్మన్ సిసిటివి దృశ్యాలను యాక్సెస్ చేసినట్లు తాజా విమర్శలు వచ్చాయి. గతవారం ఆర్మీ ఇంటెలిజెన్స్‌కు చెందిన కీలక పత్రాల్లోని సమాచారం విదేశీ పత్రికలకు లీక్ చేసిన ఆరోపణలపై నలుగురు ఐడిఎఫ్‌సిబ్బంది, నెతన్యాహు ప్రతినిధిని అరెస్టు చేసారు. ఈ లీక్ కారణంగానే హమాస్‌తో బందీల విడుదల ఒప్పందం కుదరలేదన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి.

# తల్లిపాలను విరాళమిచ్చి గిన్నిస్ రికార్డు సాధించిన అమెరికా మహిళ



**న్యూయార్క్, నవంబరు 10:** తన రొమ్ముపాలను సుమారు 3.5లక్షలమంది పసికందుల ఆకలి తీర్చిన అమెరికా మహిళా గిన్నెస్ రికార్డును సాధించింది. అమెరికాలోని బ్రెస్ట్‌మిల్క్‌బ్యాంకుకు ఆతల్లి ఆలిస్సా ఒగ్లెట్రీ 2600 లీటర్ల పాలను బ్రెస్ట్‌మిల్క్ బ్యాంక్‌కు డొనేట్‌చేసింది. మిల్క్ బ్యాంకుకు పంపడంతోపాటు తన స్నేహితులు, తెలిసినవాళ్లు చుట్టుపకనకలవాళ్ల పిల్లలకు కూడా తన పాలన ఇచ్చినట్లు అమెరికాలోని ఈ టెక్సాస్ నివాసి ఆలిస్సా ఒగ్లెట్రీ వెల్లడించింది. 2010లో కొడుకు పుట్టిన తర్వాత తనకు పాలు తక్కునవగా వచ్చాయని, పిల్లాడు తాగిన తర్వాత పా లను పిండి మిల్క్‌బ్యాంక్‌కు ఇవ్వడం ప్రారంభించానని చెప్పింది. ఒక నర్సు సాయంతో తానీ విరాళం ప్రారంభించానన్నారు. తల్లిపాలు సరిపోకపోవడం, కవలలు జన్మించిన సందర్భాల్లో పుట్టిన వెంటనే తల్లిని కోల్పోయిన పిల్లలను బ్రెస్ట్‌మిల్క్ బ్యాంకులు ఆదుకుంటాయని ఆమె తెలిపింది. ఆ బ్యాంకులకు డొనేట్ చేయడం ద్వారా అవసరంలో ఉన్న చిన్నారుల ఆకలి తీర్చవచ్చని ఆలిస్సా వెల్లడించింది. ప్రస్తుతం ఆమె వయసు 36 ఏళ్లు. 2010 నుంచి ఆమె బ్రెస్ట్ మిల్క్ డొనేట్ చేస్తున్నారు. నాలుగేళ్లలో 1569 లీటర్ల బ్రెస్ట్ మిల్క్‌డొనేట్ చేసి 2014లో ఆలిస్సా గిన్నిస్ రికార్డు నెలకొల్పారు. టెక్సాస్‌లోని బ్రెస్ట్‌మిల్క్ బ్యాంకుకు ఆమె డొనేషన్‌ప్రస్తుతం 2645 లీటర్లకు చేరింది. ఒక్క లీటర్ తల్లిపాలతో 11 మంది పసికందుల ఆకలి తీర్చవచ్చని మిల్క్‌బ్యాంక్ సిబ్బంది చెప్పారు. ఈ లెక్కన ఆలిస్సా ఇప్పటివరకూ డొనేట్ చేసిన పాలతో ఏకంగా 3.50లక్షలమంది చిన్నారుల ఆకలి తీర్చామని వివరించారు.

# బాలాసాహెబ్‌ను అవమానించిన కాంగ్రెస్‌తో ఉద్ధవ్‌థాకరే

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి అమిత్‌షా ధ్వజం



**ముంబయి, నవంబరు 10:** శివసేన వ్యవస్థాపకులు బాలాసాహెబ్ థాకరేను అవమానించిన వారితోనే ఉద్ధవ్‌థాకరే అంటకాగుతున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ధ్వజమెత్తారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాలాసాహెబ్, సావర్కర్‌లను అవమానించిన వారిపక్షాన్నే ఇప్పటికీ కొనసాగుతున్నారన్నారు. బిజెపి మేనిఫెస్టోను విడుదలచేసిన అమిత్‌షా మాట్లాడుతూ ఎంవిఎలో భాగమైన శివసేన థాకరే, కాంగ్రెస్; ఎన్సీపీలపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. ప్రతిపక్షాలు బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నాయని కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదని బాలాసాహెబ్ సావర్కర్లను అవమానించిన కాంగ్రెస్ పక్షంలోనే ఉద్ధవ్‌థాకరే నిలిచారని విమర్శల దాడిచేసారు. సావర్కర్‌గురించి రెండుమాటలు మాట్లాడాలని రాహుల్ గాంధీని ఉద్ధవ్‌థాక్రే కోరగలరా అని ప్రశ్నించారు.అ యోధ్య రామమందిరం, పౌరసత్వ చట్టసవరణ, ఉమ్మడి శిక్షా స్మృతి ఇలా ఎన్నో అంశాల్లో కాంగ్రెస్‌నుంచి వ్యతిరేకత వచ్చిందని, అలాంటి వారితోనే ప్రస్తుతం శివసేన అధినేత ఉన్నారన్నారు. కల్లబొల్లి వాగ్దానాలతో లాభంలేదనే అంశాన్ని ఎన్సీపీ ఎస్పీ అధినేత శరద్ పవార్‌కు తెలియచేయాలనుకుంటున్నామని అమిత్‌షా విమర్శలతో దండెత్తారు. యుపిఎ హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన ఆయన మహారాష్ట్ర ప్రజల అభివృద్ధికోసం ఏంచేసారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి ఉనికిలో ఉన్నంతకాలం మతపరమైన రిజర్వేషన్లు ఉండవని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేసారు. ఒబిసిలు, దళితులు, గిరిజనుల రిజర్వేషన్‌పరిమితిని తగ్గించి ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆరోపించారు. భారత రాజ్యాంగంలో ఎక్కడా మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించే నిబంధనలు లేవన్నారు. కాంగ్రెస్‌ను ఒబిసి వ్యతిరేక పార్టీ అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకోసం ఆయన జార్ఖండ్‌లోని పలామూ, తూర్పు సింగ్భుం పొట్కాలోని ఎన్నికల సభల్లో పాల్గొని ప్రసంగించారు. జార్ఖండ్‌లోని జెఎంఎం కూటమి అత్యంత అవినీతికూటమి అని బంగ్లాదేశ్ చొర బాటుదారులకు సోరెన్‌ప్రభుత్వం రెడ్‌కార్పెట్ వేస్తోందని, వారిని ఓటుబ్యాంకుగా వాడుకుంటున్నారని విమర్శించారు. అవినీతి కాంగ్రెస్ జెఎంఎం నేతలను జైలు ఊచలు లెక్కపెట్టిస్తామని హెచ్చరించారు. లూటీకి గురయిన ప్రతి పైసాను తిరిగి వసూలు చేస్తామని అమిత్‌షా స్పష్టం చేసారు.




# సీనియర్ కాంగ్రెస్ నేత ఆప్‌లో చేరిక

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ఐదుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన పార్టీ సీనియర్ నాయకుడు మతీన్ అహ్మద్ పార్టీకి రాజీనామాచేసి ఆమ్ ఆద్మీపార్టీలోచేరారు. ఆప్ జాతీయకన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆయన పార్టీలో చేరినట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయిజ. అందుకు ముందుగానే ఈసీనియర్ కాంగ్రెస్ నాయ కుడు 1993 నుంచి 2013వరకూ ఢిల్లీలోని సీలంపూర్ స్థానంనుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీలంపూర్‌స్థానంనుంచే ఆయన ఆప్ తరపున పోటీచేస్తారని ఆప్‌నేతలే చెపుతున్నారు. మతీన్ అహ్మద్ ఆప్‌లో చేరడాన్ని అరవింద్ కేజ్రీవాల్ స్వాగతించారు. ఆలశ్యం అయినా ఆయన సరైన పార్టీలో చేరారని అన్నారు. ఢిల్లీ రాజకీయాల్లో ఆయన ప్రముఖమైన వ్యక్తి అని కొనియాడారు. మరోవైపు మతీన్ అహ్మద్ కుమారుడు చౌదరిజరబేర్ అహ్మద్, ఆయన భార్య కాంగ్రెస్ కౌన్సిలర్ అయిన షగుప్తాచౌదరి అక్టోబరులోనే కేజ్రీవాల్ సమక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. దీనితో ఢిల్లీలోని సీలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్దషాక్ తగిలినట్లయింది.



# 23 మంది మత్స్యకారులను అరెస్టు చేసిన శ్రీలంక నేవీ

## పడవలు కూడా స్వాధీనం

**చెన్నై, నవంబరు 11:** తమ సముద్రజలాల్లోకి ప్రవేశించి అక్రమంగా చేపలవేట కొనసాగిస్తున్నారన్న అభియోగాలపై శ్రీలంక నావికాదళం అధికారులు 23మంది తమిళనాడు మత్స్యకారులను అరెస్టుచేసి వారి పడవలను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ సముద్రజలాల సరిహద్దును కూడా దాటుకుని వారు వచ్చారని నేవి చెప్పింది. నెడుంతీవు ద్వీపం వద్ద శ్రీలంక నేవీ పెట్రోలింగ్ పడవ వారిని చుట్టుముట్టింది.వెంటనే వారిని అదుపులోకి తీసుకోవడంతోపాటు వారిని అక్కడినుంచి కంకేశన్ తురై నేవల్ క్యాంప్‌కు తరలించింది. ఆతర్వాత జాఫ్నా మత్స్యశాఖఅ ధికారులకు అప్పగిస్తామని నేవీ అధికారులు తెలిపారు. ఇదే తరహాలో గత అక్టోబరులో కూడా 16 మంది మత్స్యకారులను రామేశ్వరంలో అరెస్టుచేసారు. అంతర్జాతీయ జలవనరుల సరిహద్దును దాటివచ్చారని వారిని అరెస్టుచేసి వారి పడవలను కూడా స్వాధీనం చేసుకున్నారు. దీనితో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖరాసి వారిని దౌత్యపరమైన సంప్రదింపులతో విడుదల చేయించాలని కోరారు. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నేవీ అరెస్టుచేయడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ఈసంఘటన వారి కుటుంబాల్లో కూడా అలజడి రేపుతున్నాదని, తక్షణమే దౌత్యపరమైన చర్చలు జరిపి వారిని విడుదల చేయించాలని కోరారు.

# లెబనాన్‌తో పరిమిత కాల్పుల విరమణకు ఓకే: ఇజ్రాయెల్



**టెల్‌అవీవ్, నవంబరు 10:** ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉత్తర సరిహద్దులోని లెబనాన్‌తో పరిమిత కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా సంస్థల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిమిత కాల్పుల విరమణకు సంబంధించిన ఒప్పందం వివరాలు తెలియరాలేదు. గాజాలో ఇజ్రాయెల్ దాడులను నిలిపివేయాలని లేకుంటే టెల్‌అవీవ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి పలు ఆంక్షలు విధించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ఉత్తర లెబనాన్‌తో పరిమిత కాల్పుల విరమణకు ఆలోచిస్తున్నట్లు ఆ కథనాల సారాంశం. ఇప్పటివరకు లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 3,136 మంది మృతి చెందగా, 13,978 మంది గాయపడినట్లు అక్కడి మంత్రిత్వ శాఖ పేర్కొంది. వీరిలో 619 మంది మహిళలు, 194 మంది చిన్నారులు ఉన్నట్లు వెల్లడించింది.

**గాజాపై ఇజ్రాయెల్ దాడులు:** మరోవైపు ఉత్తర గాజా స్ట్రిప్‌లో జబాలియాలోని ఓ ఇంటిపై ఇజ్రాయెల్ ఆదివారం తెల్లవారుజామున దాడులు చేసింది. ఈ దాడుల్లో సుమారు 32 మంది పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి మీడియా సంస్థలు పేర్కొన్నాయి.

# నిజ్జర్ సన్నిహితుడు డల్లా కెనడాలో అరెస్టు



**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారత్‌కు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న ఖలిస్థానీ ఉగ్రవాది అర్షదీప్ సింగ్ అలియాస్ ఆర్ష్‌దల్లా పోలీసులకు చికానకడు. కెనడా పోలీసులు ఆతడిని అరెస్టుచేసినట్లు తేలింది. గతనెల కెనడాలోని ఒక పట్టణంలో ఉగ్రవాదులు కాల్పులుజరిపిన సంఘటనలో డల్లాప్రమేయం ఉన్నట్లు తేలింది. ఖలిస్థానీ ఉగ్రవాది హార్‌దీప్‌సింగ్ నిజ్జర్‌కు అర్షదీప్‌సింగ్ సన్నిహితుడు. గతనెల 27,28 తేదీల్లో మిల్టన్ పట్టణంలో ఉగ్రవాదులు కాల్పులుజరపిన ఘటనలో ఆతడిప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కెనడా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, పోలీసులు జంటగాఈ దర్యాప్తుచేసారు. తాజాగా ఆతడిని అరెస్టుచేసినట్లు అక్కడి అధికారవర్గాలు ధృవీకరించారు. ప్రస్తుతం ఆతడు భార్యతో కలిసి కెనడాలో నివసిస్తున్నాడు. అక్కడినుంచే పంజాబ్‌లో నేరకార్యకలాపాలకు పాల్పడినట్లు తేలింది. కాంగ్రెస్‌నేత బల్జిందర్‌సింగ్ బల్లి హత్యకు కారణం అయ్యాడు. తన తల్లి పోలీసుల కస్టడీలో ఉండటానికి కాంగ్రెస్ నాయకుడే కారణమని అందుకే హత్యచేసినట్లు పోస్టుకూడా చేసారు. మరిన్ని నేరాలకు పాల్పడుతుండటంతో భారత్ హోంశాఖ ఆతడిని 2023లోనే నిషేధిత ఉగ్రవాదిగా ప్రకటించింది.



# నల్సా ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా జస్టిస్ గవాయి

**న్యూఢిల్లీ, నవంబరు 10:** జాతీయ న్యాయ సేవల అథారిటీ (నల్సా) కార్యనిర్వా హక చైర్మన్‌గా సుప్రీంకోర్టు న్యాయమూర్తిజస్టిస్ బిఆర్ గవాయి నియమితులయ్యారు. ఈనెల 11నుంచి ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు కేంద్ర న్యా యశాఖ ప్రకటించింది. ఈఅథారిటీ సమాజంలోని బలహీనవర్గాలకు ఉచితంగా న్యాయసేవలను అందిస్తుంది. అథారిటీకి ప్యాట్రన్ ఇన్ ఛీఫ్‌గా చీఫ్ జస్టిస్ వ్యవహరిస్తారు. సిజెఐ తర్వాత సీనియర్‌మోస్ట్ జడ్జి ఎగ్జిక్యూటివ్‌చైర్మన్‌గా ఉంటారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా సిజెఐ కావడంతో ఇపుడు జస్టిస్‌గవాయి సిజెఐ తర్వాత అత్యంత సీనియర్ జడ్జిగా ఉన్నారు. అందుకే న్యాయశాఖ ఆయన్ను నల్సా ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా నియమించింది.

# మాస్కోపై ఉక్రెయిన్ 17 డ్రోన్ దాడులు: రష్యా



**మాస్కో, నవంబరు 10:** రష్యా–ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘ యుద్ధం కొనసాగుతోంది. రష్యా రాజధాని మాస్కోను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ 17 డ్రోన్లను ప్రయోగించినట్లుగా రష్యా అధికారులు పేర్కొన్నారు. రామెన్స్కోయ్, కొలోమెన్స్కీ జిల్లాలతో పాటు మాస్కోకు నైరుతి దిశలో ఉన్న డొమోడెడోవో నగరంలో 12 డ్రోన్లను ధ్వంసం చేశామని మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. ఈ డ్రోన్ దాడుల కారణంగా మాస్కోలోని డొమోడెడోవో, జుకోవో విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ దాడుల కారణంగా ప్రాణ నష్టం జరగలేదని, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. కాగా కొద్ది రోజులుగా రష్యా ఉక్రెయిన్‌పై క్షిపణి దాడులను కొనసాగిస్తూనే ఉంది. క్షిపణులు, డ్రోన్లు, బాంబులతో రష్యా దళాలు విరుచుకుపడుతున్నాయి. తాజా ఘటనల్లో ఒకరు మృతి చెందగా, 38 మంది గాయపడ్డారు. వీటికి ప్రతీకారంగా ఉక్రెయిన్ ఎదురుదాడులకు పాల్పడుతోంది.

## జివిఎంసిలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి - జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**



విశాఖపట్నం, నవంబర్, 10, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

## ఆకట్టుకున్న సరస్వతీ విద్యార్థి గాత్రకచేరి

జగదాంబ, నవంబర్, 10, ప్రభాతవార్త



రామ్నగర్ మెయిన్ రోడ్డు శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఐ విల్ శాస్త్రి సంగీత సమితి సారధ్యంలో నిర్వహించిన గాత్ర కచేరి అందర్నీ ఆకట్టుకుంది . ఆంధ్ర విశ్వకళా పరిషత్ సంగీత విభాగానికి చెందిన ఆచార్య కె సరస్వతి విద్యార్థి తన గాత్రకచేరితొ శ్రోతలను మైమరిపించారు . కార్యక్రమానికి ముందు ఐవిఎల్ శాస్త్రి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది . కచేరీలో పాల్గొన్న ఆచార్య కే సరస్వతి విద్యార్థి త్యాగరాజ స్వామి వారి సంకీర్తనలు , ముత్తుస్వామి దీక్షితార్ కృతులు , పట్నం సుబ్రహ్మణ్యం అయ్యర్ రచించిన కీర్తనలతో తన మృదు మధుర గాత్రంతో శ్రావ్యంగా ఆలపించగా . వయోలిన్ పై హెచ్ రామ్ చరణ్ , మృదంగంపై ఎం రవి , మోర్సింగ్ పై జీ వెంకటేష్ వాద్య సహకారం అందించారు . డాక్టర్ పేరాల బాలమురళీకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఏ వెంకట్రావు , కార్యదర్శి పి జగన్మోహన్రావు , కోశాధికారి మధుబాబు , సమితిశిష్యులు , సంగీత కళాభిమానులు పాల్గొన్నారు .

## ఓమ్ని హాస్పిటల్స్, వైజాగ్ పోలీస్ గాంధీ గిరి

**ట్రాఫిక్ పోలీసులతో కలసి ఓమ్ని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన**

**నగరంలో మూడు చోట్ల ఎవేర్ నెస్ క్యాంప్స్**

**వాహన చోదకులకు ఫ్రీ హార్ట్ హెల్త్ చెకప్ కూపన్ల పంపిణీ**



అగనంపూడి, నవంబర్, 10, ప్రభాతవార్త

ఓమ్ని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సామాజిక భాద్యతగా ఆసుపత్రి యాజమాన్యం పలు సామాజిక సేవా, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా రహదారి భద్రత, నియమాలు, ప్రమాదాల నివారణపై నగర ట్రాఫిక్ పోలీసు విభాగంతో కలసి ఓమ్ని ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రజలకు, వాహన చోదకులకు ఆదివారం అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. సిరిపురంలోని వాల్తేరు క్లబ్, రామ్ నగర్ లోని నేతివిందు రెస్టారెంట్ ఎదురుగా, జగదాంబ జంక్షన్ క్లాక్ టవర్ ఎదురుగా మూడు చోట్ల గాంధీ గిరి పేరిట అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఓమ్ని ఆసుపత్రి సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులతో కలసి అటువైపుగా వెళుతున్న వాహన చోదకులకు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ఆవశ్యకత, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, పరిమితికి మించిన ప్రయానికులతో వెళ్లడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబందనలు తూచ తప్పకుండా పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. విశాఖలో గత 11 ఏళ్లుగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఓమ్ని హాస్పిటల్స్ వైద్య సేవలు అందిస్తున్నాయి. అన్ని సూపర్ స్పెషాలిటీ వైద్య విభాగాల్లో నిపుణులైన వైద్య బృందం అత్యుత్తమ చికిత్సను అందిస్తున్నారు. క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపా డుతున్నారు. నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య పరికరాలు, అంకిత భావంతో కూడిన పారామెడికల్ సిబ్బంది, ఆధునిక వసతులతో రోగి ఆరోగ్య సంరక్షనే ప్రధాన లక్ష్యంగా ఓమ్ని హాస్పిటల్స్ వైద్య సేవలందిస్తున్నాయి. ట్రాఫిక్ ఎవేర్ నెస్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఉచితంగా అందించే హార్ట్ హెల్త్ చెకప్ కూపన్ లను వాహన చోదకులకు పంపిణీ చేశారు. ఈ కూపన్ ల ద్వారా ఉచితంగా కన్సల్టేషన్, గుండె ఆరోగ్య పరీక్షలు చేస్తారు. ట్రాఫిక్ అవేర్ నెస్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. కార్యక్రమంలో ఓమ్ని ఆసుపత్రి ప్రతినిదులు, సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

### కోరమాండల్ సి ఎస్ ఆర్ నిధులతో

## సామాజిక భవనం ప్రారంభం

గాజువాక, నవంబర్, 10, ప్రభాతవార్త



కోరమాండల్ ఇంటర్నేషనల్ ఫర్టిలైజర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో జీవీఎంసీ 58 వ వార్డు కుంచుమాంబ కాలనీలో సామాజిక భవనాన్ని ప్రారంభించారు. కోరమాండల్ సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన ఈ భవనాన్ని విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ పరిసర ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కోరమాండల్ సంస్థ సి ఎస్ ఆర్ నిధులు వెచ్చించడం అభినందనీయం అని అన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ జ్ఞాన సుందరం, హెచ్ ఆర్ శ్రీనివాస్, అధికారులు నాగరాజు, రమణ టిడిపి మాజీ కార్పొరేటర్ శ్రీరామ్ ఉమామహేశ్వరి, 58వ వార్డు అధ్యక్షులు కొరడ శ్రీనివాసరావు, వార్డు ప్రధాన కార్యదర్శి పోతాబత్తుల శ్రీనివాస్, శివారెడ్డి ,రాజేష్ రెడ్డి, రమణ, సుజాత, రామకృష్ణ, మహేష్,భవాని, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ గణపతి ఆలయ వార్షికోత్సవం



గాజువాక, నవంబర్, 10, ప్రభాతవార్త

గాజువాక కుంచుమాంబకాలనీ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం 15వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. మొదటి పూజలో గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజలు హోమాలు నిర్వహిస్తూ వేలాది భక్తులకు అన్నదానం చేస్తున్నారని అన్నారు. కమిటీ సభ్యులు నరసింగరావు జ్యోతి దంపతులను సాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు బొత్స జగదీష్, రంగనాయకులు,కమిటీ సభ్యులు మిండ్రని మహేష్,గొన్న శేఖర్ ,సకల రామకృష్ణ ,కొమ్మాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఐఎఎస్ వన్ వైజాగ్

## షోల్డర్ ఆర్థోస్కోపీ సమ్మిట్ విజయవంతం




జగదాంబ, నవంబర్, 10, ప్రభాతవార్త

కేర్ హాస్పిటల్స్ – వైజాగ్, ఇండియన్ ఆర్థోస్కోపీ సొసైటీ & ఆంధ్రప్రదేశ్ ఆర్థోస్కోపీ అసోసియేషన్ సహకారంతో IAS ONE VIZAG షోల్డర్ ఆర్థోస్కోపీ సమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించింది. ఈ వన్-డే ఎడ్యుకేషనల్ సమ్మిట్ "పునరుద్ధరణ బ్యాలెన్స్" అనే థీమ్ తో భుజం ఆర్థోస్కోపీపై దృష్టి సారించింది. దేశవ్యాప్తంగా ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్లు ఈ సదస్సులో పాల్గొని, ఆర్థోస్కోపీ సర్జరీ టెక్నిక్‌లను పంచుకున్నారు. కేర్ హాస్పిటల్స్ వైజాగ్ టీం, డాక్టర్ శ్రీనివాస్ జి, డాక్టర్ రాజేష్ రెడ్డి, మరియు డాక్టర్ సంతోష్ రామ్ ఆధ్వర్యంలో భుజం ఆర్థోస్కోపీ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కేర్ హాస్పిటల్స్ హెడ్ … మయూఖ్ చౌధరి మాట్లాడుతూ, "మా అధునాతన సాంకేతికత మరియు నైపుణ్యంతో మెడికల్ ప్రాక్టీసులో నూతన ఆవిష్కరణలకు కోసం కృషి చేస్తున్నాం" అని అన్నారు. కేర్ హాస్పిటల్స్: భారతదేశంలో 6 రాష్ట్రాల్లో 17 హాస్పిటల్స్‌తో సేవలు అందిస్తోన్న కేర్, 3000ం పడకల సామర్థ్యంతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తుంది.

## గాండ్ల తెలికుల ఉద్యోగ పెన్షనర్ల సంఘం సమావేశం..

విశాఖపట్నం, నవంబర్, 10, ప్రభాతవార్త



రాష్ట్రంలో మెరుగైన వసతులను, అవకాశాలను పొందడమే లక్ష్యంగా ఏజిటియుపిఎస్-ఎస్ పనిచేస్తుంది అని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ అన్నారు.అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల సంక్షేమ సంఘమైన ఏ జి టి యు పి ఎస్ ఎస్ యొక్క ఉత్తరాంధ్ర జిల్లాలకి సంబంధించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు కలిసి ఆత్మీయ సమావేశంని విశాఖపట్నంలోని ఎన్జీవో హెూం నందు ఘనంగా జరిగింది.. ది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం యొక్క అధ్యక్షుడైన వాకాటి హరికృష్ణ ,రాష్ట్ర నాయకులు గిరిశ్రీనివాస్, మరియు శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం తదితర జిల్లాల నుంచి సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గాండ్ల తెలికుల కుల చరిత్రలో కని విని ఎరుగని రీతిలో ఒక నూతన అధ్యాయంగా విశాఖపట్నం జిల్లాకు చెందిన ఒక మహిళ ఉద్యోగిని,ఉపాధ్యాయురాలు అయిన శ జామి పద్మావతి గని సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఇది గతంలో ఎప్పుడు జరగని ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్టు అద్భుతమైన ఘటన నేడు విశాఖపట్నంలో జరిగింది. మహిళలకి ,మహిళా ఉద్యోగినులకు అన్నింటా అవకాశాలు అందివ్వాలని, అన్నిరంగాలలో మహిళలకు ప్రాధాన్యతను పెంచాలని ఎజిటియుపిఎస్ఎస్ తీసుకున్న నిర్ణయానికి ఈ కార్యక్రమం వేదికగా అయినది. గాండ్ల తెలికుల ప్రజలకు మెరుగైన వసతులు అవకాశాలను కల్పించదానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు మేధావులు అందరూ కలిసికట్టుగా రావాలని ఉత్తరాంధ్ర జిల్లా ఉద్యమాల గడ్డగా పేరుంది అని గాండ్ల తెలికుల సమాజానికి సంఘం పెద్ద ఎత్తున బాధ్యతలు తీసుకొని తిరుపతిలోనూ,విశాఖపట్నంలోనూ, శ్రీశైలం వంటి రకరకాల పట్టణాలలో విశిష్ట సేవ చేయడానికి సంఘం ముందువరుసలో ఉంటుందని ఏజీటీయూపిఎస్ఎస్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ గల్ అన్నారు. కులమన్న తర్వాత అందరూ ఒకటేనని అందరూ కలిసికట్టుగా పనిచేసి సమాజంలో అన్ని కులాల కన్నా మెరుగైన కులం గా ఉత్తమ లక్షణాలు కలిగి ఉన్నత స్థితిలోకి తీసుకురావడానికి ప్రజలందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఈ యొక్క సమావేశానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన పెబ్బిలి రవికుమార్ అన్నారు, సంఘం యొక్క బలోపేతానికి, కులానికి నిరంతరం సేవ చేయడానికి తాను ఎప్పుడూ ముందు వరసలో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.

## సీతం ఈ-వెస్ట్ సేకరణ డ్రైవ్ విజయవంతం

మాధవదార, నవంబర్, 10, ప్రభాతవార్త




సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (సీతం) ఈ-వెస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలను)సేకరణ డ్రైవ్ విజయవంతంగా ముగియడంతో పర్యావరణ స్థిరత్వానికి తమ ప్రతిబద్ధతను మరోసారి ధృవీకరించింది.సీతం విద్యార్థులు మరియు సిబ్బంది కృషి కారణంగా,ఈ డ్రైవ్ ద్వారా 500 కిలోలకుపైగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సేకరించబడ్డాయి.ఈ కార్యక్రమం బాధ్యతాయుత ఈ-వెస్ట్ వదిలివేతను ప్రోత్సహించడం,తగ్గింపు, మళ్లీ వినియోగం మరియు రీసైక్లింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి కళాశాల సమాజంలో అవగాహన కల్పించడానికి లక్ష్యంగా పెట్టుకుంది.ఈ-వెస్ట్ సేకరణలో పాడైపోయిన కంప్యూటర్లు,మానిటర్లు, కీబోర్డులు, పవర్ బ్యాంక్‌లు, ఎలక్ట్రానిక్ ఓవెన్లు,మిక్సర్లు, గ్రైండర్లు,ఛార్జర్లు,యుపిఎస్ యూనిట్లు, సిసిటివి కెమెరాలు మరియు బ్యాటరీలు వంటి వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు మరియు ఉపకరణాలు ఉన్నాయి. సేకరించిన అన్ని వస్తువులను సుస్థిర వ్యర్థ నిర్వహణలో నిష్ణాతులైన సర్టిఫైడ్ ఈ-వెస్ట్ మేనేజ్‌మెంట్ కంపెనీ అయిన గ్రీన్ వెవ్స్ ఎన్విరాన్‌మెంటల్ సొల్యూషన్స్‌కి బాధ్యతగా అప్పగించారు.ఈ డ్రైవ్ సీతం పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించాలనే లక్ష్యానికి అనుగుణంగా ఉండి, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించడంలో మరియు శుభ్రమైన, పచ్చదనభరిత భవిష్యత్తును ప్రోత్సహించడంలో కళాశాల చురుకైన పాత్రను ప్రదర్శిస్తుంది. సక్రమంగా వదిలివేతకు మించి, ఈ డ్రైవ్ విద్యార్థులకు విద్యా వేదికగా కూడా ఉపయోగపడింది, ఈ-వెస్ట్ పర్యావరణంపై ప్రభావాన్ని మరియు విద్యార్థులు తమ రోజువారీ జీవితం లో సుస్థిర ఆచరణలను అనుసరించాలనే ప్రేరణను కల్పించింది.ఈ సందర్భంగా సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణ రావు మాట్లాడుతూ ఈ-వెస్ట్ భద్రతా రీసైక్లింగ్ మరియు వదిలివేత కోసం సీతం అనుమతులున్న సంస్థలతో నియమిత సహకారం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ-వెస్ట్ మేనేజ్‌మెంట్‌పై ప్రజలకు అవగాహన కల్పించిన సిబ్బంది, ఎన్‌సిసి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రామమూర్తి, హెచ్ఓడీలు,ఎన్‌సిసి అధికారులు మరియు విద్యార్థులు కూడా ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీతం విద్యార్థులు మరియు సిబ్బందిచే పర్యావరణ సంరక్షణ మరియు బాధ్యతాయుత వ్యర్థ నిర్వహణ కోసం తమ కృషిని కొనసాగించాలనే నూతన ప్రతిజ్ఞతో ముగిసింది.

## 55వ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదు

జగదాంబ, నవంబర్, 10, ప్రభాతవార్త



ధర్మానగర్ లో వార్డు కార్పొరేటర్ అభ్యర్థి రాష్ట్ర తెలుగు మహిళ అధికారప్రతినిధి డా"ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగినధి సభ్యత్వ నమోదు కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్ హాజరై సభ్యత్వ నమోదు ప్రారంభించారు కార్యక్రమంలో ఇ.ఈశ్వరావు, కె.బాలకృష్ణ, సతీష్, వెంకటరావు, మహేష్, పైడికొండ, చిన్నారెడ్డి, నగేష్, ప్రకాష్,లీలావతి, సుధ తదితరులు పాల్గొన్నారు

## డిసెంబర్ 8 నుండి దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్

విశాఖపట్నం, నవంబర్, 10, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ డెవలప్మెంట్ అసోసియేషన్ తొలిసారిగా డిసెంబర్ 8 నుండి 11వ తేదీ వరకు హిందుస్థాన్ జింక్ క్రికెట్ మైదానంలో దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని పది జిల్లాల నుండి పది టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. దివ్యాంగుల క్రికెట్ సెంట్రల్ బోర్డుకు అనుబంధంగా ఉన్న ఏపీ స్టేట్ దివ్యాంగుల క్రికెట్ డెవలప్మెంట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఈ పోటీలకు గాను ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ ఉరుకూటి చైతన్య లక్ష రూపాయలు మరియు 70వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చట్టి గోపి పాతికవేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.ఈ పోటీలను ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్నట్లు ఊరుకూటి చైతన్య తెలియజేశారు. ఈ సందర్భంగా వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా జరుగుతున్న దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు గాజువాక సమీపంలోని జింక్ మైదానం జరుగు దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు., వందే భారత్ బ్లడ్ బ్యాంకు అధినేత వినోద్ బాలు టోర్నమెంట్ నిర్వాహకులు మణికంత, హేమ సుందర్, బలరామకృష్ణ,షేక్ హుస్సేన్, సూరిబాబు, నందన్ సాయి, బి బాలకృష్ణ,ప్రవీణ్, కోదండం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ బ్రోచర్ ను ఆవిష్కరించారు

## బాలల ప్రతిభకు పట్టం కట్టండి

### బాల కళాకారులకు ఘనంగా సత్కారం

విశాఖపట్నం, నవంబర్, 10, ప్రభాతవార్త



.బాలల ప్రతిభను పరిశీలించి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏ. పి ఈ పి డి సి ఎల్. ఆపరేషన్స్ మాజీ డైరెక్టర్ బి. రమేష్ ప్రసాద్ పేర్కొన్నారు.. విశాఖ నుంచి జాతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక ఉత్సవాలకు హాజరవుతున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ బాల కళాకారులకు ఆదివారం ఉదయం ఇక్కడ ఏ పి ఎస్ ఈ బి..కమ్యూనిటీ హెూల్ లో పలువురు అతిధులు చేతులు మీదుగా ఘనంగా సత్కరించారు.ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజం కోసం పాటు పడే స్వచ్ఛంద సంస్థ లు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నవంబర్ మాసంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభావంతులైన బాలలను ఎంపిక చేసి ప్రత్యేక ప్రతిభా పురస్కారాలతో సత్కరి%శీ% చ్చాల్సి ఉందన్నారు . విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి,సింహాచలం ట్రస్ట్ బోర్డు మాజీ ధర్మ కర్త గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రధాని,రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న చిన్నారులకు సైతం విశాఖలో తగిన గుర్తింపు లేదన్నారు.స్వచ్ఛంద సేవా సంస్థల తో పాటు ప్రభుత్వం కూడా ప్రతి ఏడాది జిల్లాలో అత్యంత ప్రతిభ కనబరిచిన బాలలను గుర్తించి బాలల దినోత్సవం పురస్కరించుకొని వారిని ప్రోత్సహించినట్లయితే బాలలు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బ్రహ్మకుమారి రామేశ్వరి మాట్లాడుతూ సృజనాత్మక నృత్య విభాగంలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ బాలలు చూపిస్తున్న ప్రతిభ ప్రశంసనీయమైనదన్నారు. మౌంట్ అబూ లోని సాంస్కృతిక విభాగం ప్రతి ఏడాది కూడా ఇటువంటి ప్రతిభావంతులైన బాలలను ఆహ్వానించి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నదని గుర్తు చేశారు. అనంతరం అతిధులు చేతులు మీదుగా నేషనల్ కల్చరల్ ఫెస్టివల్ కు హాజరవుతున్న హర్షిత టీనా, పూజిత చందన, జోషిత, డింపుల్,స్నేహితలను సత్కరించారు. కొరియోగ్రాఫర్, సీనియర్ జర్నలిస్ట్ నాగరాజ్ పట్నాయక్, ఏ పి ఎస్ ఈ బి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ చైర్మన్, సింగర్ కే. రామారావు తదితరులు పాల్గున్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ రంగ సంస్థలోనే కొనసాగించాలి

**పి ఎం మోదీ విశాఖ ఉక్కు ను ఆదుకోవాలి - -పోస్ట్ కార్డు ఉద్యమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి**

గాజువాక, నవంబర్, 10, ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగ సంస్థలోనే కొనసాగించేలా ప్రధాని నరేంద్ర మోదీ చర్యలు తీసుకోవాలని గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గాజువాక టీ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో స్టీల్ వై ఎస్ ఆర్ టీ యూ సి ఆధ్వర్యంలో ఆదివారం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ నేతృత్వంలో నేను సైతం 10 లక్షల పోస్టార్డు ఉద్యమంలో భాగంగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పోస్ట్ కార్డును ఆవిష్కరించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోనే అతి పెద్ద ప్రభుత్వరంగ సంస్థ,32 మంది ప్రాణాత్యాగాలతో సెంటుమెంటు కూడుకున్న ప్రత్యక్షంగా లక్ష కుటుంబాలు బ్రతుకుతున్న విశాఖ ఉక్కు ప్రైవేట్ కరణను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పది వేల కోట్లు రూపాయలు సహాయం అందివ్వాలని,సొంత గనులు కేటాయించలని,భూములు ఇచ్చిన నిర్వాసితులకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఉన్న ఉద్యోగులకు ప్రతీ నెల ఒకటో తేదిన జీతాలు ఇవ్వాలని అన్నారు. ఈ పోస్ట్ కార్డు ఉద్యమంలో ఉత్తరాంధ్ర ప్రజలు అందరు పాల్గొవాలని అన్నారు. రాష్ట్రములో ఉన్న కూటమి ప్రభుత్వం పూర్తి భాధ్యత తీసుకోని అఖిల పక్ష పార్టీలను ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వద్దకు తీసుకోని వెళ్లాలని అన్నారు. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ విజయ్ సాయి రెడ్డి ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ డి సి ఎం ఎస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి,యూనియన్ నాయకులు మార్డుపూడి పరదేశి,నక్క వెంకటరమణ,పిట్టా రెడ్డి,గోందేశీ అప్పలరెడ్డి,వాసా అప్పలరెడ్డి,ములకలపల్లి వెంకటేష్,పెద్దాడ కనకరాజు,టేకేటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## "గో వాస్క్యులర్" వైద్య సేవలు విజేత హాస్పిటల్‌లో ప్రారంభం

**ఉచిత వైద్య సేవల శిబిరం నిర్వహించిన ప్రముఖ వాస్కులర్ వైద్యులు సంపత్ వదిత్య**

జగదాంబ, నవంబర్, 10, ప్రభాతవార్త



శరీరంలో ఉబ్బిన సిరల అనారోగ్య సమస్యలకు పరిష్కారం కోసం "గో వాస్క్యులర్" వైద్య సేవలు విశాఖలో విజేత హాస్పిటల్ లో అందుబాటులోకి వచ్చాయి. మహారాణి పేట కేజీహెచ్ డౌన్ లో ఉన్న విజేత హాస్పిటల్ లో హైదరాబాద్ కు చెందిన గో వాస్క్యులర్ ఆస్పత్రి సంయుక్త నిర్వహణలో ఆదివారం ఉదయం వాస్క్యులర్ వైద్య చికిత్స క్లినిక్ ను నగర పోలీస్ శాఖ ఈస్ట్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కే.లక్ష్మణ మూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ కే. లక్ష్మణ మూర్తి మాట్లాడుతూ ఉబ్బిన సిరల అనారోగ్య సమస్యకు పరిష్కారం కోసం విశాఖలోని ప్రజలందరికీ కోసం విజేత ఆసుపత్రిలో క్లినిక్ ప్రారంభించడం సంతోషమన్నారు. ముఖ్యంగా ఎక్కువగా నిలబడి పని చేసే పోలీస్ సిబ్బంది కూడా వాస్కులర్ అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వాటికి ఈ వైద్య సేవలు సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. గో వాస్క్యులర్ హాస్పిటల్ ప్రముఖ వాస్క్యులర్ వైద్యులు, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్, ఎండోవాస్క్యులర్ సర్జన్ డాక్టర్ సంపత్ వాదిత్య మాట్లాడుతూ సాధారణ వృద్ధాప్యం,సుదీర్ఘ కాలం పాటు నిలబడటం,అధిక బరువు, పొగ తాగడం వల్ల కాళ్లు, పాదాలు, చిలమండలో ఉబ్బిన సిరల సమస్య వస్తుందని, రక్తం గడ్డకట్టుకుని నొప్పి మంట దురద ఏర్పడుతుందని తెలిపారు. దీనికి కలర్ డప్లర్ వైద్య పరీక్షలు చేసి అత్యాధునిక లేజర్ థెరపీ చికిత్స అందించడం ద్వారా కోత, కుట్లు లేకుండా రోగిని చికిత్స చేసి కేవలం రెండు గంటల్లో ఇంటికి పంపడం జరుగుతుందన్నారు. ఈ " గో వాస్కులర్ "ఆసుపత్రిని హైదరాబాదులో ప్రారంభించి విజయవంతంగా చికిత్సలు అందిస్తున్నామని, విశాఖలో ఈ వైద్య సేవలు రోగులకు విజేత హాస్పిటల్ ద్వారా అందించేందుకు ప్రతి నెల రెండో ఆదివారం, చివరి ఆదివారం రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. విజేత మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ కె.కూర్మనాథ్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం నిలబడి పనిచేస్తున్న లాయర్లు,డాక్టర్లు, పోలీసులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలకు వాస్కులర్ అనారోగ్య సమస్యలు కామన్ గా వస్తున్నాయని, గతంలో వైద్య చికిత్స ప్రక్రియ బహు కష్టంగా ఉండేదని, అత్యాధునిక లేజర్ థెరపీ వచ్చిన తర్వాత చికిత్స సులువైందని, కేవలం రెండు గంటల్లో చికిత్స చేసి ఇంటికి పంపడం జరుగుతుందన్నారు. గో వాస్కులర్ హాస్పటల్ తో కలసి విజేత ఆసుపత్రిలో ఈ లేజర్ థెరపీ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విశ్రాంతి న్యాయమూర్తి పైలా సన్నీ బాబు మాట్లాడుతూ మనుషులకు కూడు గూడు గుడ్డ ఎంతో అవసరమో ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఆధునాతన చికిత్సలు విశాఖ ప్రజలకు అందుబాటులో తెచ్చిన విజేత ఆస్పత్రి యాజమాన్యాన్ని, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి సేవా దృక్పథంతో విశాఖకు వచ్చిన డాక్టర్ సంపత్ ను ఆయన అభినందించారు. ప్రజలు ఆధునాతన చికిత్స విధానాలను అవగాహన చేసుకుని వాటి ద్వారా రోగాలను తక్కువ ఖర్చుతో నయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బీసీ సంఘ అధ్యక్షులు నరవ రాంబాబు, ఒరిస్సా స్టీవ్ డోర్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జె.కె.నాయక్, డాక్టర్ ఎస్.వి.వి. సత్యనారాయణ, డాక్టర్ సంపత్ కుమార్,విజేత ఆస్పత్రి మేనేజర్ ఎం.ఈశ్వరరావు, డిస్ట్రిక్ట్ వాటర్ మేనేజ్మెంట్ ఏజెన్సీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సందీప్, బిసి యువ నాయకుడు నరవ పంకజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ కు చెందిన గో వాస్క్యులర్ హాస్పిటల్ ప్రముఖ వాస్క్యులర్ వైద్యులు, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్, ఎండోవాస్క్యులర్ సర్జన్ డాక్టర్ సంపత్ వాదిత్య రోగుల కోసం ఉచిత డాప్లర్ స్కానింగ్ నిర్వహించి తగు వైద్య చికిత్స సూచనలు చేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

విశాఖపట్నం, నవంబర్, 10, ప్రభాతవార్త



నగరంలోని 44 వార్డు శ్రీ నందగిరి నగర్ సేవా సంఘము ఆధ్వర్యంలో లక్ష్మి గాయత్రి హాస్పిటల్ ఎం డి డాక్టర్ కాండ్రేగుల వెంకట రామ్ కుమార్ సౌజన్యంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ కె వి రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల మొదటి వారంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని దానికి స్థానిక ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. అందులో భాగంగా ఇప్పుడు 150 మంది కి జనరల్ చెకప్ చేసి ఉచితంగా మందులు పంపిణి చేసామని అన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ నందగిరి నగర్ సేవా సంఘం అధ్యక్షులు జయకుమార్, ఉపాధ్యక్షులు వెంకన్న, సెక్రటరీ గౌరీ శంకర్, మరియు డ్యూటీ డాక్టర్ రమేష్,హాస్పిటల్ స్టాఫ్ సురేష్, దినేష్, నర్స్ మేఘన తదితరులు పాల్గొన్నారు.

## గుడిలోవలో గణిత దశావధానం



ఆనందపురం, నవంబర్, 10, ప్రభాతవార్త

గణితం అంటే భయపడే విద్యార్థులకు ఉన్న భయాన్ని తొలగించి, వారికి గణితం పైన ఆసక్తి రేకెత్తించుటకు గణిత దశావధానం ఎంతో దోహద పడుతుందని శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలానికి చెందిన ప్రముఖ గణిత అవధాని మద్దు తిరుపతి రావు చెప్పారు. ఆదివారం ఆనందపురం మండలంలోని గుడిలోవ విజ్ఞాన విహార రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణంలో ప్రిన్సిపాల్ యం.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన గణిత అవధానం కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. విద్యార్థులు పృచ్ఛకులు గా వ్యవహరిస్తూ గణితంలో వివిధ అంశాలు పైన అడిగిన ప్రశ్నలకు క్షణాల్లో సమాధానాలు చెబుతూ అందరినీ అబ్బురపర్చారు.కార్యక్రమంలో చివర చేసిన ధారణ అంటే కార్యక్రమం మొదటి నుండి చివర వరకు జరిగిన ప్రశ్న జవాబులు గుర్తుపెట్టుకొని మరల వరుసగా చెప్పడం అందరినీ ఆశ్చర్య పరచింది. ప్రిన్సిపాల్ యం.రామకృష్ణ మాట్లాడుతూ చరవాణి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరు, వాటి మోజులో పడి తమ జ్ఞాపక శక్తిని పోగొట్టుకుంటున్నారని చెప్పారు.గణిత అవధాని మద్దు తిరుపతి రావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులులో దాగి ఉన్న సృజనాత్మకత బయటపడుతుందన్నారు. శర్మ మాస్టర్ మాట్లాడుతూ గణితంలో వేగం,ఖచ్చితత్వం పెంపొందించి కొనుటకు ఈ గణిత అవధానం ప్రోగ్రామ్ ఎంతో దోహద పడుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా అవధాని మద్దు తిరుపతి రావు మాస్టర్ ను పాఠశాల యాజమాన్యము ఘనంగా సత్కరించారు. అందరు బావించే విధంగా భయంకరమై పద్ధతులు ఉపయోగిస్తే,అన్ని సబ్జెక్టులు కంట సులభంగా ఉంటుంద ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ముగిసిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలు...

వివరాలు 8లో..



కర్రి సాయికృష్ణ ఆధ్వర్యాన పండుగలా టీడీపీ సభ్యత్వ నమోదు

వివరాలు 8లో..

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం 11 నవంబర్ 2024



### స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రారంభమైన

# పోస్ట్ కార్డు ఉద్యమం...

### స్వాగతం పలికిన ప్రజలు



**విశాఖపట్నం, నవంబర్, 10, ప్రభాతవార్త**

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభమైంది. ఆదివారం ఉదయం 6 గంటలకే విశాఖ బీచ్ లోని కాళీమాత ఆలయం వద్దకు వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ వీవీ రమణమూర్తి ఈ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చెయ్యొద్దని ప్రధాని నరేంద్ర మోడీని కోరుతూ ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ చేపట్టిన పది లక్షల పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ప్రజలు స్వాగతిస్తూ పోస్ట్ కార్డులపై సంతకాలు చేసి ' రెస్పెక్టెడ్ ప్రైమ్ మినిస్టర్, విత్ డ్రా స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ ' అని రాసి సంస్థ ప్రతినిధులకు అందజేశారు. బీచ్ లోని సందర్శకులు, స్థానికులు, కాలినడకకు వచ్చినవారు, సీనియర్ సిటిజన్స్ అధిక సంఖ్యలో ఆసక్తిగా పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలపడం విశేషం.

**ప్రధాని మోడీకి 10 లక్షల పోస్ట్ కార్డులను పంపిస్తాం..**

ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ రమణమూర్తి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను తక్షణమే ఆపివేయాలని ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ వీవీ రమణమూర్తి విజ్ఞప్తి చేశారు. పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అమృతరావు వంటి వారు ఆమరణ నిరాహార దీక్ష, 32 మంది ప్రాణ త్యాగాలు, భూ దానాలతో విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పడిందన్నారు. స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయిస్తే లాభాల బాటలో నడుస్తుందని తెలిపారు. విశాఖ ఉక్కును రక్షించుకోవడానికి ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని, విజయనగరం శ్రీకాకుళం విశాఖ జిల్లాల నుండి పోస్టు

- తరువాయి 8లో..

## రూ.500 కోట్లతో విశాఖ రైల్వేస్టేషన్

# ఆధునీకరణ పనులు

- రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

**అనకాపల్లి, నవంబర్, 10, ప్రభాతవార్త**

రూ.500 కోట్లతో విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను ఆధునీకరణ చేపడతామని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ తెలిపారు. ఆదివారం ఉదయం అనకాపల్లి రైల్వే స్టేషన్ సందర్శించి, నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి లక్ష్యాలలో ఒకటి అయిన వికసిత్ భారత్ లో భాగంగా దేశంలో ఉన్న అన్ని రైల్వే స్టేషన్లను ఎయిర్పోర్ట్ల మాదిరిగా మోడరైజేషన్ చేస్తున్నామన్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ కు 500 కోట్ల రూపాయలతో ఆధునికరణ చేపట్టామని తెలిపారు. రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా అనకాపల్లి పార్లమెంట్ సభ్యునిగా జిల్లా కేంద్రం లో ఉన్న ప్రధానమైన అనకాపల్లి రైల్వే స్టేషన్ లో తనిఖీలు నిర్వహించామన్నారు. అనకాపల్లి రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రామాణికమని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు వికలాంగులకు చిన్న పిల్లలకు స్టేషన్లో ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యాలు లేకుండా చేయడమే లక్ష్యమన్నారు. స్టేషన్ విస్తరణ, కావలసిన సదుపాయాలు మరియు ప్రధాన ముఖద్వారం తో



పాటుగా రెండవ ముఖ ద్వారమును అభివృద్ధి చేస్తామని తెలిపారు. అన్నీ రైల్వే స్టేషన్లలో కేవలం ప్రయాణికులు మాత్రమే అనుమతులు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనకాపల్లి రైల్వే స్టేషన్ నెంబర్ 1 గా తీర్చిదిద్దెల చర్యలు చేపట్టేందుకు ఈరోజు సందర్శిస్తామన్నారు. రెండు రోజుల్లో అధికారులుతో సమీక్షాలు నిర్వహించి స్టేషన్ లో అన్నీ అభివృద్ధి పనులను 6 నెలల్లోనే పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. స్థానిక రైతులు గతం లో ఉపయోగించుకునే ఫుట్ ఓవర్ బ్రిడ్జు తక్షణమే పునః ప్రారంభించేలా అధికారులుకు ఆదేశిస్తామని వివరించారు. కొన్ని సంఘ విద్రోహశక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిసింది దానికి ప్రత్యామ్నాయంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని రైల్వే స్టేషన్లలో ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు యుద్ధ ప్రతిపాదికన జిల్లా లో ఉన్న అన్ని రైల్వే స్టేషన్లను మోడరైజేషన్ చేస్తామని చెప్పారు. భారత గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశంలో ఉన్న అన్ని రైల్వే స్టేషన్లను విడతలవారీగా అభివృద్ధి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో మొదటివిడతగా అనకాపల్లి జిల్లాలో ఉన్న

- తరువాయి 8లో..

# అద్భుతం..!

- విశాఖ కేజీహెచ్‌లో మిరాకిల్ శిశువు
- చలనం లేకుండా పుట్టిన శిశువు
- శిశువు మృతి చెందినట్టు రికార్డ్స్‌లో నమోదు
- అంత్యక్రియలకు సిద్ధమవుతుండగా శిశువులో చలనం

**విశాఖపట్నం, నవంబర్, 10, ప్రభాతవార్త**

కేజీహెచ్ ఆశ్చర్యకర ఘటన చోటు చేసుకుంది.ప్రాణం లేకుండా పుట్టిన శిశువుకు అంత్యక్రియలు జరిపించేందుకు తరలిస్తుండగా ఒక్కసారిగా చలనం వచ్చింది. .కేజీహెచ్ లో ఓ గర్భిణీకి శుక్రవారం రాత్రి 9 గంటలకి చలనం లేకుండా శిశువు జన్మించింది .. డాక్టర్లు రాత్రంతా రాత్రంతా శ్రమించారు. అయినా శిశువులో ఎటువంటి చలనం కనిపించలేదు. దీంతో శిశువు మృతిచెందినట్లు హాస్పిటల్ సిబ్బంది రికార్డ్స్‌లో ఎంట్రీ చేశారు. అనంతరం శిశువును సిబ్బంది తండ్రికి అప్పగించారు. శిశువును అంబులెన్స్‌లోకి ఎక్కిస్తున్న సమయంలో తండ్రి చేతుల్లోని శిశువులో కదలిక గమనించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. శిశువుకి వైద్యం చేశారు. శిశువు ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు డాక్టర్లు ప్రకించారు. దీంతో ఆ తండ్రి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. చనిపోయాడని భావించిన శిశువు బతికే ఉండటంతో ఆనందంతో కంటతడి పెట్టుకున్నాడు.హాస్పిటల్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నంలోని ఒక కాలనీకి చెందిన గర్భిణీ పురిటి నొప్పులతో గతరాత్రి కేజీహెచ్ గైనకాలజీ వార్డులో చేరారు.



డాక్టర్లు సిజేరియన్ చేసి గర్భిణీకి ప్రసవం చేశారు. మగబిడ్డ జన్మించినప్పటికీ బరువు తక్కువగా ఉంది. శిశువులో ఎటువంటి చలనం లేదు. దీంతో అవసరమైన వైద్య సేవలను డాక్టర్లు అందించారు. శనివారం తెల్లవారుజాము వరకు ప్రయత్నించినా ఉపయోగం లేదు. దానికి తోడు శిశువు ఊపిరి ఆగిపోయింది. విధుల్లో ఉన్న డాక్టర్లు శిశువును పరిశీలించి.. చనిపోయినట్లు నిర్ధారించారు. హాస్పిటల్ రికార్డుల్లోనూ శిశువు మృతి చెందినట్లు నమోదు చేశారు.అనంతరం శిశువును కుటుంబ సభ్యులకు అందించగా.. తండ్రి కన్నీటి పర్యంతమయ్యాడు. శిశువును ఇంటికి తీసుకెళ్లి ఖననం చేసేందుకు అంబులెన్స్ ఏర్పాటు చేసుకున్నారు. అంబులెన్స్‌లో ఎక్కే సమయంలో తండ్రి చేతుల్లోని శిశవులో కదలికలను కుటుంబ సభ్యులు గమనించారు. వెంటనే డాక్టర్ల వద్దకు తీసుకెళ్లగా.. శిశువును ఎన్ఐసీయూకు తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం శిశువుకు ప్రాణప్రాయం లేదని చెప్పారు. దీంతో ఆ తండ్రి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయికాగా, డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని బంధువులు ఆరోపించారు. దీనిపై కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద వివరణ ఇచ్చారు. ఇటువంటి కేసులు చాలా అరుదని చెప్పారు. శిశువును గైనకాలజిస్టులు, చిన్న పిల్లల డాక్టర్లు కలిసి చూస్తున్నారని తెలిపారు. తక్కువ బరువుతో పుట్టే శిశువులు అరుదుగా ఊపిరి బిగబట్టి ఉండిపోతారని.. దీన్ని వైద్య పరిభాషలో ఎపెనిక్ స్పెల్‌గా పరిగణిస్తామని చెప్పారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది

8లో



ఆ భూములు గుడిలోవ రంగనాథ స్వామి దేవస్థానానివే..! : హైకోర్టు తీర్పు

9లో



ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ నాగేశ్వరరావు...

### వైఎస్సార్సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ఇంటూరి రవి కిరణ్‌పై

# వరుస కేసులు

**మొన్న దువ్వాడ పీఎస్‌లో నిన్న ఎమ్మార్ పేట పీఎస్‌లో రవికిరణ్ ను విచారించిన పోలీసులు**

**రాజమండ్రి, ప్రకాష్ నగర్ పిఎస్ లో కేసు పై విచారణకు తీసుకెళ్లిన అక్కడి పోలీసులు**

**విశాఖ క్రైం, నవంబర్, 10, ప్రభాతవార్త**



వైఎస్సార్సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ఇంటూరి రవి కిరణ్ కు పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు.. శనివారం దువ్వాడ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించి, 41(ఏ,) నోటీసు ఇచ్చి పంపించిన సంగతి తెలిసిందే.. ఎమ్మార్ పేట పీఏస్ లో మరో కేసు నమోదు అవ్వడంతో ఆదివారం ఇంటూరి రవికిరణ్ పోలీసులు బియ్యం పాలెం క్రికెట్ స్టేడియం వద్ద తీసుకొని స్టేషన్కు తరలించి విచారించి స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్నారు.. ఇదిలా ఉండగా రాజమండ్రి ప్రకాష్ నగర్ పిఎస్ లో ఇంటూరి రవి కిరణ్ పై మరో కేసు నమోదు అవ్వడంతో అక్కడి పోలీసులు విశాఖ వచ్చి విచారణ నిమిత్తం రవికిరణ్ రాజమండ్రి ప్రకాష్ నగర్ కు తీసుకువెళ్లినట్లు అధికారులు తెలిపారు.. అన్యాయంగా లేనిపోని కేసులు పేరిట విచారణ పేరుతో తన భర్తను పోలీసులు ఇబ్బందులు పెడుతూనే ఉన్నారనీ ఇంటూరి రవికిరణ్ భార్య ఆరోపించారు..

# వాసవీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా పూర్ణిమ

**అనకాపల్లి, నవంబర్, 10, ప్రభాతవార్త**

వాసవీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా కొల్లూరి పూర్ణిమ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని క్లబ్ ల అభివృద్ధికి తన పూర్తి సమయాన్ని కేటాయిస్తానని తెలిపారు. 2025 లో ఎక్కువగా యూత్ క్లబ్ లు ఏర్పాటు, వాసవీ వనితా క్లబ్ లను బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పదవి మీద తనకు మోజు లేదని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే ఉద్దేశంతో ఈ పదవిని స్వీకరించినట్లు చెప్పారు. 2025 లో జిల్లాలో అన్ని క్లబ్ లు విరివిగా కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందించనున్నట్లు చెప్పారు. ఆరోగ్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలనే లక్ష్యంగా ముందుకు వెడతామని అన్నారు. అలాగే ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా మరింత భక్తి భావాన్ని పెంపొందించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలోని అన్ని క్లబ్ లు సహాయ సహకారాలు అందిస్తే సామాన్యులకు సైతం అందుబాటులో ఉండేవిధంగా తక్కువ ధరతో అత్యాధునిక లేబరేటరీ నెలకొల్పాలనే ఆశయం ఉందన్నారు. తనకు పదవి అవకాశం కల్పించిన వాసవి వనితా క్లబ్ అనకాపల్లి సభ్యలకు, జిల్లాలో గల అన్ని క్లబ్ ల సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు



తెలుపుతున్నానని అన్నారు. అలాగే నాకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్ శ్రీనాథు శ్రీనివాస్ కు, వీఎస్ నూకరాజు, వీఎస్ఐ ప్రెసిడెంట్ ఆర్. రవి చంద్రన్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎరుకుల రామకృష్ణ, పాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏవీఎస్ గుప్త, హజరత్తయ్య, గాయత్రి, సుదర్శన్, యాదా నాగేశ్వరరావు, ఫణి, సువర్ణ, సునీత లకు ధన్యవాదాలని అన్నారు.

# ఆ భూములు గుడిలోవ రంగనాథ స్వామి దేవస్థానానివే..! : హైకోర్టు తీర్పు



## అక్రమార్కులకు చెంపపెట్టు

ఆనందపురం, నవంబర్, 10, ప్రభాతవార్త

దేవాలయం నిర్వహణ కోసం భూములను విరాళంగా ఇచ్చిన వారే కొంతమందితో కలిసి ఆ భూములను చెరబట్టడానికి చూశారు. శతాబ్ద కాలం నుంచి దేవస్థానం స్వాధీనంలో ఉన్న ఆ భూములను చెరబట్టడానికి హైకోర్టును ఆశ్రయించారు. కాగా 15 ఏళ్ల పాటు కొనసాగిన ఆ కేసు పూర్వాపరాలను పరిశీలించిన హైకోర్టు ఆ భూములు రంగనాథ స్వామి దేవాలయానికే చెందుతాయని తుది తీర్పు ఇవ్వడంతో అక్రమార్కులు కంగు తున్నారు. ఇది ఆనందపురం మండలంలోని గుడిలోవ రంగనాథ స్వామి దేవస్థానం భూముల వ్యవహారం. ప్రస్తుతం ఆ భూములు విలువ రూ. 60 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈమేరకు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్టు దేవస్థానం ఈవో సిరికి నానాజీరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గుడిలోవ లో ఉన్న రంగనాథ స్వామి దేవస్థానానికి అదే గ్రామంలో సర్వే నంబరు 69 లో 26.25 ఎకరాలు, సర్వే నంబరు 7 లో 9.43 ఎకరాలు, సర్వే నెంబరు 63-1లో 2.78 ఎకరాలు, సర్వే నెంబరు 70-2లో 8.62 ఎకరాలు చొప్పున భూములు ఉన్నాయి అవి దేవాలయం నిర్వహణ కోసం పూర్వకాలంలో కొంతమంది దాతలు దానం ఇచ్చారు. కాగా భూములకు విపరీతమైన ధరలు పెరగడంతో సర్వే నంబరు 69 లోపల 26.25 ఎకరాలు భూములు చేజిక్కించుకోవడానికి కొంతమంది యత్నించారు. ఆ భూములపై హక్కులను పొందడానికి రికార్డులను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. ఈలోగా సర్వే నంబరు 69 లో గల 25. 21 ఎకరాలకు సంబంధించి రెవెన్యూ అధికారులు రంగనాథ స్వామి దేవస్థానం పేరిట పాసుపుస్తకాలు జారీ చేశారు. ఇది ఇలా ఉండగా ఆ భూములు తమవే అంటూ కొంతమంది 15 ఏళ్ల క్రితం హైకోర్టుకు వెళ్లి దేవస్థానానికి వ్యతిరేకంగా రెండు రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. పరిశీలించిన హైకోర్టు ఆ భూములపై రంగనాథ స్వామి దేవాలయానికి పూర్తి హక్కులు ఉన్నాయని నిర్ధారించి తీర్పు విలువరించింది. దేవస్థానం తరపున న్యాయవాది ఎన్ వి ఎస్ ప్రసాద్ వర్మ వాదించారు. కాగా కోర్టు వివాదం వలన కోట్లాది రూపాయలు విలువ చేసే భూమి తుప్పలు దంకులతో నిండి ఉంది. కోర్టు తీర్పు రావడంతో ఆ భూములను అభివృద్ధి చేయడానికి దేవస్థానం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలు

**ప్రథమ స్థానంలో "కడప".. బాలురు "విశాఖపట్నం" బాలికలు... విజేతలకు బహుమతులు ప్రధానం...**



నక్కపల్లి, నవంబర్, 10, ప్రభాతవార్త

నక్కపల్లి లో మూడు రోజులు పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు ఆదివారం సాయంత్రం తో విజయవంతంగా ముగిశాయి మూడు రోజులు జరిగిన పోటీల్లో బాలికల విభాగం లో కడప, బాలురు విభాగం లో విశాఖపట్నం ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. నక్కపల్లి మండల కేంద్రం లో ఎస్.జి ఎఫ్. రాష్ట్ర స్థాయి అండర్ 14 బాల బాలికల హాకీ పోటీల్లో బాలికల్లో ప్రథమ స్థానం కడప విజయం సాధించగా. బాలురు జట్లు విభాగంలో విశాఖపట్నం విజయం విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా విజయం సాధించిన జట్లు వివరాలను ఎస్.జి.ఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా పోటీల్లో విజయం సాధించిన విజేతలకు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ గ్రామ సర్పంచ్ నేతల జయరత్న కుమారి ,వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కోసూరు శ్రీనివాస రావు ల చేతులు మీదుగా బహుమతి ప్రదానం చేశారు . ఈ సందర్భంగా కార్యదర్శి నాగేశ్వరావు మాట్లాడుతూ నక్కపల్లి బియస్ హాకీ క్లబ్ నిర్వహణలో ఎంతో చక్కగా ఎక్కడ ఎలాంటి అవంతరాలు లేకుండా ఈ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ రాష్ట్ర పోటీల్లో మంచి ప్రతిభ కనబరచిన క్రీడాకారులను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని ఎంపిక అయిన క్రీడాకారులు డిసెంబర్ 8 నుండి 13 వరకు మధ్య ప్రదేశ్ లోని మాండి సోరి గ్రామం లో జరగబోయే జాతీయ హాకీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడేటి శంకర్, బియస్ హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు. అధ్యక్షులు చిన్న అప్పారావు,కోచ్ రాంబాబు. కార్యదర్శి కొల్నాటి తాతాజీ. జాతీయ సీనియర్ క్రీడాకారుడు గాజుల రాంబాబు. ఉప సర్పంచ్. వీసం రాజు, రాష్ట్ర స్థాయి పరిశీలకులు థామస్, ఎంఈఓ లు నరేష్, వేమగిరి నూకరాజు,వ్యాయామ ఉపాధ్యాయులు. పిఈటి అసోసియేషన్ కార్యదర్శి .కే.ఎం నాయుడు.సి.హెచ్ వెంకటరావు.కొల్నాటి నానాజీ. రమణ. పి.శ్రీను. ప్రశాంత్.రమేష్. టీ. అప్పారావు.ముద్దా శ్రీను, నవర నూకరాజుశర్మ తదితరులు అభినందనలు తెలిపారు.

# శ్రీహరిపురం వుడా కాలనీలో భారీ చోరీ

## 18తులాలు బంగారం, 50తులాలు వెండి అవహరణ

గాజువాక, నవంబర్, 10, ప్రభాతవార్త



మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిధి శ్రీహరిపురం వుడా కాలనీ ఎం ఐ జి లోని ఒ ఇంట్లో భారీ చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఆ ఇంట్లో బంగారం, వెండి వస్తువులను అపహరించారు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.....జీవీఎంసీ 60వ వార్డు పరిధి ఎంఐజీ కాలనీ, క్వార్టర్ నెంబర్ 175లో బీహార్ రాష్ట్రానికి చెందిన శివప్రసాద్ సింగ్ కుటుంబంతో కలిసి గత కొన్నేళ్ల నుండి నివాసం ఉంటున్నారు. అయితే వీరు తమ బంధువుల శుభకార్యక్రమంలో పాల్గొనేందుకు గత ఆదివారం బీహార్ వెళ్లారు. అక్కడ పనులు ముగించుకుని ఈ ఆదివారం ఉదయం తిరిగి తమ ఇంటికి వచ్చే సరికి తమ ఇంటి ముందు భాగం తలుపు తాళం విరిగిపడి ఉంది. అనుమానం వచ్చిన సింగ్ లోపలికి వెళ్లి చూసే సరికి గదిలో ఉంచిన బీరువా తెరిచి ఉండి క్రింద వారు దాచిన 18 తులాల బంగారం నగలు, 50 తులాల వెండి ఆభరణాలు అక్కడ కనిపించకపోవటంతో ఆందోళనకు గురైయ్యారు. సమాచారాన్ని మల్కాపురం క్రైమ్ పోలీసులను తెలియజేయటంతో ఘటన స్థలానికి క్రైమ్ ఎసిపి లక్ష్మణరావు, సీఐ శ్రీనివాసరావు చేరుకొని పరిశీలించారు. సీసీ ఫుటేజ్ లను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని త్వరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు. బయట ఊరికెళ్ళేటప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని తద్వారా ఇంటికి పోలీస్ రక్షణ కల్పిస్తామని దీని వలన చోరీ కి అవకాశం ఉండదని పోలీసులు తెలిపారు.

# ఎన్ ఆర్ పురం ఘాట్ రోడ్డులో బొలెరో పికప్ బోల్తా..

**యువకుడు మృతి - -పలువురికి గాయాలు**

**మెరుగైన వైద్య సేవలు నిమిత్తం పలువురిని విజయనగరం, విశాఖకు తరలింపు**

అనంతగిరి నవంబర్, 10, ప్రభాతవార్త

అనంతగిరి గంట్యాడ మండలాల సరిహద్దు ప్రాంతంలో కొలువై ఉన్న, వైకుంఠగిరి శ్రీ అనంత వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకుని, తిరుగు ప్రయాణం లో ఆదివారం మధ్యాహ్నం అపశృతి చోటుచేసుకొంది.. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం గనిశెట్టిపాలెం గ్రామానికి చెందిన 20 మంది యువకులు బొలెరో పికప్ వాహనంలో వైకుంఠగిరి వైపు దర్శనానికి వచ్చారు.. కొంతసేపు గుడి వద్ద ఆధ్యాత్మిక వాతావరణంలో గడిపి తిరుగు ప్రయాణంలో ఉండగా మండలంలోని ఎన్ ఆర్ పురం సమీపంలోకి వచ్చేసరికి వాహనం ఒక్కసారిగా బోల్తా కొట్టింది.. ఈ ప్రమాదంలో సూరెడ్డి శిరీష్ (18) ఘటన స్థలముల మృతిచెందగా 19 వరకు తీవ్ర గాయాలు అయ్యాయి.. ఎస్ కోట ఏరియా తరలించి మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖ కేజీహెచ్, మహారాజ్ ఆసుపత్రికి తరలించారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రారంభమైన పోస్ట్ కార్డు ఉద్యమం...

(మొదటి పేజీ నుంచి)

కార్డుల ఉద్యమానికి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. ఇప్పటికే రెండున్నర లక్షల పోస్టు కార్డులను పూర్తి చేసామని, మిగిలినవి కూడా పూర్తి చేసి పది లక్షల పోస్టు కార్డులను ర్యాలీగా ప్రధాన పోస్ట్ ఆఫీస్ కి తీసుకొని వెళ్లి మోడీకి అందేలా చేరవేస్తామని వెల్లడించారు. ప్రపంచంలోనే ఇంతలా ఒక సమస్యపై పది లక్షల పోస్ట్ కార్డులను పంపించడం ఇదే ప్రథమం అన్నారు. ఒక రకంగా ఇది చరిత్రలోనే ప్రపంచ రికార్డు అని తెలిపారు. బిఎస్పీ రాష్ట్ర నాయకులు కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరాహార దీక్షలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. కావాలని సొంత గనులు కేటాయించకుండా అన్ని రకాలుగా ప్లాంట్ ని దెబ్బతీసి నష్టాల్లోకి నెట్టాలని కారు చౌకగా కార్పొరేట్లకు మోడీ ప్రభుత్వం కట్టబెట్టాలని చూస్తుందని విమర్శించారు. ఉత్తరాంధ్ర ప్రజల కొంగు బంగారమైన విశాఖ ఉక్కు ప్రజల సంపద అయిన స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తక్షణమే ఆపివేయాలని డిమాండ్ చేశారు. పోస్టు కార్డు ఉద్యమానికి ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మహిళా సంఘం నేత లలిత, భారత నాస్తిక సమాజం నాయకులు టి నూకరాజు, జే రవి, రాం ప్రభు, సునీత, బీమ్ సేన్ వార్ డాక్టర్ సనత రాజేంద్రప్రసాద్, ముస్లిం నేతలు మహమ్మద్ ఆశిక్, మహమ్మద్ ముస్బిర్, డాక్టర్ పి సుబ్రహ్మణ్యం, స్టీల్ ప్లాంట్ నాయకులు శ్రీనివాస్, విశాఖ సిటిజన్ ఫోరం ప్రెసిడెంట్ పి ఎస్ అజయ్, గాయత్రి కళాశాల డైరెక్టర్ డి గిరిధర్, న్యాయవాది అశ్రఫ్, సినీ కళాకారుల సంఘం అప్పారావు, సంఘాల నేతలు పాల్గొన్నారు.

# రూ.500 కోట్లతో విశాఖ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు

(మొదటి పేజీ నుంచి)

అన్నీ స్టేషన్లను మోడ్రనైజేషన్ చేస్తున్నాం. జిల్లా లో ఉన్న ప్రయాణికులకు ఎవరికీ అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటూ ప్రయాణికుల డేటాను సేకరించి రైలుకి స్టాపింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనకాపల్లి స్టేషన్ పార్సిల్ ఆఫీస్ మూసి వేస్తారని తెలియగానే వెంటనే జనరల్ మేనేజర్ గారి దృష్టికి తీసుకువెళ్ళి దీనిలో ఉన్న లోపు నిర్ణయం అని తెలపగా గతంలో మాదిరిగానే యథావిధిగా కొనసాగించేలాగా నిర్ణయం తీసుకోవాలని తెలియజేశామని వివరించారు. పట్టణంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య ఫ్లైఓవర్ బ్రిడ్జ్ గురించి ప్రస్తావిస్తూ గత ప్రభుత్వంలో పనులు పూర్తి చేయకుండా విస్మరించారని, త్వరలోనే ఏడున్నర కోట్ల రూపాయలు కాంపోజిషన్ నిధులను కలెక్టర్ కు డిపాజిట్ చేస్తామని తెలియజేశారు.

# దిమ్మ కట్టారు ట్రాన్స్‌ఫార్మర్ మార్చడం మర్చిపోయారు..

**సామాన్యుడు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని వైనం.....**

**ఆర్ఇసిఎస్, ఏపీఇ పి డీసీల్ అధికారుల దోబూచులాట.....**

అగనంపూడి, నవంబర్, 10, ప్రభాతవార్త



అగనంపూడి గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ ఇబ్బందులు లేకుండా దిమ్మల ఏర్పాటు చేసి వాటిపై ట్రాన్స్ఫర్ ను ఏర్పాటు చేశారు. అయితే అగనంపూడి కొండేవలస గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం దిమ్మ ఏర్పాటు చేసినారు గాని ట్రాన్స్ఫారం మార్పు చేయడం లేదు. దీనితో సామాన్యుడు ఒక షెడ్డు వేసుకొని జీవిస్తున్నాడు తుఫాన్ లో వచ్చినప్పుడు ఈ ట్రాన్స్ఫారం తన ఇంటి పై పడుతున్నది అధికారులు వేడుకుంటున్నా స్పందించట్లేదు, ఆర్ ఇ సి ఎస్ పరిధిలో దిమ్మలగట్టి కొన్ని ట్రాన్స్ఫర్లు మార్చారు, ఏపీ ఈపీడీసీఎల్ విలీనం తర్వాత ఆ ట్రాన్స్ఫారం మార్చలేదు, అది మార్చాలంటే ప్రక్కనే ఉన్న వ్యక్తి డబ్బులు కట్టాలని వారు చెబుతున్నారు, సామాన్యుడు కట్టలేని స్థితిలో స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే ఎమ్మెల్యే గారు స్వయంగా లెటర్ ఇచ్చిన నేటికీ పనులు చేయడంలో రెండు సాకల అధికారులు చోద్యం చూస్తున్నారు, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాము చెప్పుకుంటున్నా ఈపీడీసీఎల్ అధికారులు, పట్టించుకోకపోవడం విడ్డూరం, ప్రజాప్రతినిధుల పట్టించుకోవలసిన సిబ్బంది వాటిని గాలికి వదిలేయడం పట్ల ప్రజల్లో అధికారులపై నమ్మకం సన్నగిల్లుతుంది. సామాన్యుడి ఆవేదన అర్థం చేసుకొని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని ప్రజలు ప్రజా సంఘాలు కోరుచున్నాయి. ఆర్ఇసిఎస్, ఈపీడీసీఎల్ ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని పలువురు కూర్చున్నారు.

# 10 గిగావాట్ ప్రాజెక్ట్‌తో సెరెంటి కారెన్యూవబుల్స్

విశాఖపట్నం, నవంబర్, 10, ప్రభాతవార్త

ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ, సెరెంటికారెన్యూవబుల్స్, ("సెరెంటికా" లేదా "కంపెనీ"), ఆంధ్ర ప్రదేశ్ లో 10 గిగావాట్ల (జిడబ్ల్యు) సామర్థ్యంతో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, 2030 నాటికి 72 గిగావాట్లపునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో, రాష్ట్ర హరిత లక్ష్యాలకు దోహదపడేందుకు సెరెంటికా వంటి పరిశ్రమ ప్రముఖులకు మార్గాలను తెరుస్తోంది. ఈ 10 గిగావాట్ ప్రాజెక్టుల ద్వారా, సెరెంటికా ఈ ప్రాంతంలో స్థిరమైన పారిశ్రామిక వృద్ధికి పునాదిని వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం పై సెరెంటికారెన్యూవబుల్స్ చైర్మన్ ప్రతీక్ అగర్వాల్ మాట్లాడుతూ , "అపారమైన పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఆంధ్రప్రదేశ్ కలిగి ఉంది. మా 10 గిగావాట్ ప్రాజెక్టులు ఆ సామర్థ్యం వినియోగించటానికి వేసిన ఒక సాహసోపేతమైన ముందడుగుగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ ఆధారపడతగిన రీతిలో 24 గంటలూ హరిత విద్యుత్ ను అందిస్తుంది. ఇది ప్రాంతీయ వృద్ధికి మరియు భారతదేశపు పర్యావరణ అనుకూల , ఇంధన-సురక్షిత భవిష్యత్తు లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది " అని అన్నారు. సెరెంటికారెన్యూవబుల్స్, సీఈఓ అక్షయ్ హిరానందని మాట్లాడుతూ , "మా 10గిగావాట్ అభివృద్ధి, సంక్లిష్టమైన పునరుత్పాదక ప్రాజెక్టులను ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తాం అన్నారు.

# లోటస్ హాస్పిటల్లో మహిళలకు ప్రత్యేక స్కీం

విశాఖపట్నం, నవంబర్, 10, ప్రభాతవార్త



నగరంలోని లోటస్ ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ యాజమాన్యం మహిళలకు ప్రత్యేక స్కీమును ప్రవేశపెట్టింది. ఈ స్కీము వివాహితులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మహిళల కోసం ప్రవేశపెట్టిన ఈ ప్రత్యేక స్కీమును ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సుబ్బరాజు ఆసుపత్రి యాజమాన్యం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో లోటస్ ఆసుపత్రి గ్రూప్ సీఈవో వి.ఎస్.వి. ప్రసాద్, సి.ఎం.డి. డాక్టర్ బి. హేమ ప్రసాద్, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖ డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు సుబ్బరాజు, వి.ఎస్.వి. ప్రసాద్, బి. హేమ ప్రసాద్ లు స్కీం వివరాలను తెలియజేశారు. 99 వేల 999 రూ.ల చెల్లిస్తే మహిళలకు ఈ స్కీము వర్తింపు చేస్తామన్నారు. ఈ స్కీం తీసుకున్న మహిళ గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవము అయ్యేవరకు వర్తిస్తుందని తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యుల అపరిమిత సంప్రదింపులు, పరిమితి లేని ల్యాబ్ పరీక్షలు అల్ట్రా సౌండ్ స్కానింగ్ సేవలు పొందవచ్చునని చెప్పారు. మొత్తం తొమ్మిది నెలలకు ప్రసవ సమయంలో పలు రకాల గర్భ నిర్ధారణ పరీక్షలు ఇలాంటి వైద్య సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని వైద్యులు సుబ్బరాజు, వి.ఎస్.వి. ప్రసాద్, బి. హేమ ప్రసాద్ లు కోరారు. తమ ఆసుపత్రి 19వ వార్షికోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో నూతన ఆసుపత్రులను ప్రారంభించినట్లు చెప్పారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో తమ ఆసుపత్రి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పల్లా



అగనంపూడి, నవంబర్, 10, ప్రభాతవార్త

అగనంపూడి 79వ వార్డులో కోటి రూపాయల అభివృద్ధి పనులకు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గం అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని, అన్నారు, ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనకు ఎనలేని కృషి చేస్తానన్నారు,అగనంపూడి, గ ల వానిపాలెం, శనివాడ గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, బొండా జగన్, సత్యారావు, మేడిశెట్టి విజయ్, గొల్లవిల్లి భవాని, కరణం జగదీష్ , దసేంద్ర, గంతకూర అప్పారావు, విందుల రాజు, దేగల ప్రసాదు, పలక అచ్చుతూ, కసిపల్లి శ్రీను, ముచిరాజు,నార పిన్ని అప్పలరాజు, సింగిడి సింహాచలం, సుబ్బరాజు, ప్రజలు పాల్గొన్నారు

# పెదమడక సూది కొండ ప్రాంత నివాసాలకు మంచినీటి సౌకర్యానికి నిధులు మంజూరు


**85 వార్డు కార్పొరేటర్ శ్రీమతి ఇల్లపు వరలక్ష్మీ ప్రసాద్**

అగనంపూడి, నవంబర్, 10, ప్రభాతవార్త



ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ అగనంపూడి పునరావాస కాలనీ పెదమడక పర్యటించారు అంతము ఆమె మాట్లాడుతూ సూదికొండ ఇందిరా కాలనీమ సాయినగర్ ప్రాంత నివాసికులు చాలా కాలం నుండి మంచినీటికి ఇబ్బంది పడుతున్నారని ఈ ప్రాంతాల్లో మంచినీటి పైపులైను కొళాయిలు జీవీఎంసీలో నిధులు మంజూరయ్యాయని కర్రివాని పాలెం లో సామాజిక వేదిక చుట్టూ సిసి రోడ్లు నిర్మాణానికి తగు చర్యలు తీసుకున్నామని రామాలయం పక్కన నిరుపయోగంగా ఉన్న మంచినీటి ట్యాంకును తొలగించి గ్రామ వాసులకు ఉపయోగపడే కార్యక్రమం చేయటానికి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. 85 వార్డు టిడిపి ఇన్చార్జ్ గంతకోరు అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన పర్యటనలో ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ టిడిపి నాయకులు అమర్ పిన్ని ఏడుకొండలు బండారు చందు రమేష్ వద్దాది శ్రీను కత్తి ప్రదీప్ చంద్ తిలక్ జనసేన పార్టీ నాయకులు మజ్జి శ్రీనివాసరావు జెర్రిపోతుల రమణ గ్రామ పెద్దలు అమరపిన్ని సోమేశ్వరరావు బల్ల పైడ్రాజు డాక్టర్ కేజే నాయుడు గ్రామనివాసులు పాల్గొన్నారు.

## శ్రీకనకదుర్గానగర్ లే అవుట్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



అగనంపూడి, నవంబర్, 10, ప్రభాతవార్త

ఈరోజు లంకెలపాలెంలో గల కనకదుర్గానగర్ (GPR) లే అవుట్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ఇప్పటివరకు ఉన్న కమిటీ మెంబర్స్ ని వారి సేవలను అందరూ మెచ్చుకొని ఈరోజు నూతన కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గంలో అధ్యక్షులుగా K భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా K. నాగార్జున రావు, ఉపాధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రామారావు , ట్రెజరర్ A. సత్తిబాబు, జాయింట్ సెక్రటరీ BS. పోల రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా A. రమణ, G. రామునాయుడు, K. రామకృష్ణ, K. శ్రీనివాస్, CH. గోపి, లను, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి జి.పి.ఆర్ లే అవుట్ ప్లాట్ ఓనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని వారి సలహాలు ఇవ్వడం జరిగింది. రానున్న రోజులలో డెవలప్మెంట్ చేయడానికి అన్ని విధాల కృషి చేస్తామని నూతన కార్యవర్గం తీర్మానించింది. నూతన కమిటీని ఎన్నుకుకమిటీ న్నందుకు సభ్యులందరికీ, కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు.

# కర్రి సాయికృష్ణ ఆధ్వర్యాన పండుగలా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాఖపట్నం, నవంబర్, 10, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో పండుగలా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం.. మునగపాక గ్రామంలో లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయి కృష్ణ గారి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. సభ్యత్వం తీసుకుంటే దాని వల్ల కలిగే లాభాల్ని ప్రజలకు వివరిస్తూ మునగపాక పల్లపు వీధి, మెయిన్ రోడ్ , సంత బయల ప్రాంతాల్లో సభ్యత్వాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాడి శివ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటకోట శ్రీరామ్ మూర్తి, కాంగ్రేగుల పరదేశి నాయుడు గారు, విల్లూరి నర్సింగరావు గారు, భీమ్ నాయుడు గారు, వేగి దేవత నాయుడు, విల్లూరి సాయిరాం , వెలగా మురలి, సూరిశెట్టి అప్పల నాయుడు పాల్గొన్నారు..

# జోరుగా పదో వార్డులో సభ్యత్వ నమోదు

ఆరిలోవ, నవంబర్, 10, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలో గల స్థానిక 10 వ వార్డులో తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం వివేకానంద నగర్, ఇందిరా నగర్, సుందరనగర్, ఆదర్శనగర్, ఎస్ ఐ జి నగర్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. వంద రూపాయలు సభ్యత్వంతో ఐదు లక్షల ఇన్సూరెన్స్ తో పాటు విద్య, వైద్యం వర్తిస్తాయని మద్దిల రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జి మద్దిల రాజేష్, బూత్ కన్వినర్స్ మొల్లి అప్పారావు, సిహెచ్. అప్పలనాయుడు, దొంగ నరేష్ కుమార్, సి. హెచ్ శ్రీనివాస్ ,కాళ్ళ శ్రీనివాస్, పాల్గొన్నారు

# నేత్ర సంరక్షణ వారంపై అవగాహన నడక



ఆరిలోవ, నవంబర్, 10, ప్రభాతవార్త

పిల్లలలో అనేక కంటి వ్యాధుల పట్ల సామాజిక అవగాహన పెంచడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అవగాహన వారం నిర్వహిస్తున్నారు ఈ సంవత్సరం దీనిని నవంబర్ 7 నుంచి 14 వరకు జరుగుతున్నదని హాస్పిటల్ ప్రతినిధి తెలిపారు ఈ సంవత్సరం అంశం' బాలల శుక్లాలు ' నవంబర్ 10 న నిర్వహించబడిందన్నారు. బాలల శుక్లాలు పిల్లల చూపు పై వాటి ప్రభావం, త్వరిత గుర్తింపు చికిత్సపై అవగాహన పెంచడం, సత్వర వైద్య సలహా పొందడానికి తల్లిదండ్రులు ప్రోత్సహించడానికి అవగాహన నడక లక్ష్యమన్నారు.ఈ సందర్భంగా ఆర్కే బీచ్ వద్ద బాలల శుక్లాలపై అవగాహన కలిగించడానికి పిల్లలు, తల్లిదండ్రులు రకాలు పట్టుకొని నడకలో పాల్గొన్నారు. ' త్వరగా గుర్తించండి పిల్లలు స్పష్టంగా చూడగలిగేటట్టు త్వరగా చర్య తీసుకోండి' అని వారు తల్లిదండ్రులను కోరారు. నవంబర్ 7 నుంచి 14 వరకు ఎల్ వి పి ఐ హాస్పిటల్ నందు అనేక పోటీలు సరదా కార్యక్రమాలు నిర్వహిస్తున్నార న్నారు. వారమంతా జరిగిన వేడుకలు బాలల దినోత్సవం నవంబర్ 14 తేదీన బహుమతులు బహుకరణ, బాలల శుక్లాలపై అవగాహన ఉపన్యాసంతో ముగుస్తాయన్నారు.

# కంబాల కొండలో కొండ చిలువలు విడుదల

ఆరిలోవ, నవంబర్, 10, ప్రభాతవార్త



తనకు పాములంటే చాలా ఇష్టమని జీ వీ ఎం సి స్నేక్ క్యాచర్ కిరణ్ అన్నారు. జూ పార్కు దరి కంబాల కొండ పార్కుల్లో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ... ఎండాడ, ఆర్ అండ్ బి, విమాన నగర్ లో 20 రోజుల కిందట మూడు కొండా చిలువలు పట్టుకున్నామని గుర్తు చేశారు. వీటి ఆరోగ్యం పరంగా మందులు వాడి వాటిని బాగుచేసామన్నారు. వీటిని ఆదివారం కంబాల కొండలో విడిచి పెట్టాను అన్నారు. అలాగే ఇప్పటివరకు తాను ఒడిస్సా తో కలిపి 30వేలు వరకు పాములు పట్టుకొనట్లు తెలిపారు. ఎక్కడైనా పాములు కనిపిస్తే దయచేసి వాటిని చంపవద్దనీ తనకు 9849140500 నెంబర్ కి కాల్ చేస్తే వచ్చి పాములను పట్టుకుని అడవుల్లో విడిచి పెట్టడం జరుగుతుందని అన్నారు.

# నవంబరు 25 లోగా బీజేపీ బూత్ కమిటీలు పూర్తి చేయాలి

## ఉత్తరాంధ్ర బీజేపీ ఇంచార్జ్ బుద్దా లక్ష్మీనారాయణ



గాజువాక, నవంబర్, 10, ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం బిజెపి కార్యాలయంలో నియోజకవర్గం గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా బిజెపి ఉత్తరాంధ్రా ఇంచార్జ్ బుద్దా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబరు నెల 25 వ తేదీ లోగా నియోజకవర్గంలో గల 302 బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. 34 వేల సభ్యత్వం చేసి గాజువాక నియోజకవర్గం రాష్ట్రంలో ఏడవ స్థానంలో జిల్లాలో 2వ స్థానంలో ఉందన్నారు. ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి పొలిమేర శ్రీనివాసరావు, కోకన్వీనర్ సోంబాబు,రోహిణి,నాగేశ్వరరావు,బొత్స. దిలీప్ ,పేర్ల సత్యారావు ,జగదీష్, రంగనాయకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆనందపురం, నవంబర్, 10, ప్రభాతవార్త




మండలంలోని గిడిజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2014- 15 విద్యా సంవత్సరంలోని 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందపురం ఎంఈఓ-2, గిడిజాల పూర్వపు ఉపాధ్యాయుడు గంగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఎత్తుకు ఎదిగినా ఉపాధ్యాయులకు మాత్రం పిల్లలే అన్నారు. విద్యార్థులు ఉన్న స్థితికి వెళ్ళినప్పుడు తల్లిదండ్రులతో పాటు విద్య అందించిన ఉపాధ్యాయులకు ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. విద్యార్థుల సమ్మేళనాలు సమాజ సేవకి నాంది కావాలన్నారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను విద్యార్థులు ఉపాధ్యాయులు నెమరు వేసుకున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు శినగం రాజా త్రివేణి (పండు), శినగం స్వాతి, శినగం తులసి, కంది సురేష్ ఆధ్వర్యంలో 10 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరినీ ఒక్క తాటిపై తీసుకువచ్చి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పలువురు గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయుడు ఇమంది పైడిరాజు, ఉపాధ్యాయులు అప్పలనాయుడు, గొర్లి కృష్ణ, చైతన్య,రమేష్, 17 మంది ఉపాధ్యాయులు, 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# టికెట్ కౌంటర్లలో డిజిటల్ చెల్లింపులు



విశాఖపట్నం, నవంబర్, 10, ప్రభాతవార్త

ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్టెయిర్ డివిజన్, రిజర్వ్ చేయబడిన , రిజర్వ్ చేయని టిక్కెట్ కౌంటర్లలో డిజిటల్ చెల్లింపులు ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ ప్రయత్నం టికెటింగ్ ప్రక్రియను సులభతరం చేయడం, పొడవైన క్యూలను తగ్గించడం , నగదు రహిత లావాదేవీల వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. రైల్వే ప్రయాణికులకు అవగాహన కల్పించడంలో భాగంగా, డివిజన్ యొక్క వాణిజ్య సిబ్బంది ప్రయాణీకులతో చురుగ్గా పాల్గొంటున్నారు, క్యూ ఆర్ కోడ్ ఆధారిత చెల్లింపు గేట్‌వేలను ఉపయోగించమని వారిని కోరారు, ఇది సమయాన్ని ఆదా చేయడం తో పాటు భౌతిక నగదు అవసరాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. ఈ కొత్త ఫీచర్ ఇప్పుడు డివిజన్‌లోని కౌంటర్లలో అందుబాటులో ఉంది, దీని ద్వారా టిక్కెట్ కొనుగోళ్లు వేగంగా, మరింత సౌకర్యవంతంగా ప్రయాణికులకు సురక్షితంగా ఉంటాయి.

# ఎస్ఐ శివనారాయణ ఆధ్వర్యంలో గంజాయి పట్టివేత

మోతుగూడెం, నవంబర్, 10, ప్రభాతవార్త



విశ్వసనీయ వర్గం ఇచ్చిన సమాచరం మేరకు ఒరిస్సా రాష్ట్రం మల్కన్ గిరి జిల్లా పెద్ద పాకల గ్రామం నుండి మహారాష్ట్ర రాష్ట్రం ముంబాయి నకు అక్రమముగా తరలిస్తున్న 160 కేజీల గంజాయి ను మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాలు తనికి చేస్తున్న సమయంలో ఐసర్ వ్యాన్ లో తరలిస్తుండగా తనికిలలో పట్టుబడిందని ఎస్సై శివనారాయణ తెలిపారు.సుమారు ఎనిమిది లక్షల రూపాయలు ఉంటుందన్నారు. తరలిస్తున్నా శుభం దాల్వి రోహన్ అను వ్యక్తుల అరెస్ట్ చెసి రిమాండ్ కు తరిలిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యమ్రమం లో ఏఎస్సై రాజేశ్వరరావు హెచ్ సి పురుషోత్తం పిసి ఈశ్వరరావు, ఏఆర్ సిబ్బంది మరియు ఏపిఎస్పి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ నాగేశ్వరరావు...

ఎలమంచిలి, నవంబర్, 10, ప్రభాతవార్త



అచ్యుతాపురం లోని ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసిన సందర్భంగా ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాగేశ్వరరావుకు రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమించింది. ఆదివారం ప్రగడ నాగేశ్వరరావు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ను కలవడంతో సుందరపు విజయకుమార్ ప్రగడ నాగేశ్వరరావుకు సాలువ తో సత్కరించారు అభినందనలు తెలియజేశారు..

## టిడిపి సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి...

### రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు....





ఎలమంచిలి, నవంబర్, 10, ప్రభాతవార్త

మండలం నీ ఏటికొప్పాక మేజర్ పంచాయతీ లోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని, అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రతీ కార్యకర్త కలిసిమెలిసి పనిచేయాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పూర్తి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కాండ్రకోట చిరంజీవి, మండల అధ్యక్షుడు ఇత్తంశెట్టి రాజు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు గొన్న బత్తుల శేషు, సాయి కృష్ణ రామకృష్ణ దేవరపు మోహన్రావు కర్రీ సింహాచలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## బండిమాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రగడ....

### సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు ఆశీస్సులు పొందిన ప్రగడ...







ఎలమంచిలి, నవంబర్, 10, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం రెండో విడత నామినేటెడ్ పోస్టులు భర్తీ ప్రకటించారు ప్రకటించిన జాబితాలో ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావుకు ఆంధ్రప్రదేశ్ రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ప్రకటించడంతో, ఆదివారం ఎలమంచిలి మండలంలోని ఏటికొప్పాక గ్రామంలో గల బండిమాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రాంబిల్లి మండలం దిమ్మిలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు కలిసి ఆశీర్వాదం పొందారు. తెలుగుదేశం పార్టీ లోకి చేరినప్పటి నుండి పప్పలు చలపతిరావు ఆశీస్సులతోటే ముందుకు పయనించారు . ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు పప్పల చలపతిరావు ఆశీస్సులు అనంతరం పప్పల చలపతిరావు ను శాలువాతో సత్కరించి ఆశీస్సులు పొందారు. అనంతరం అచ్యుతాపురంలోనే పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు ప్రగడ నాగేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు . ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడే ప్రతి కార్యకర్తను ప్రతి నాయకుడిని సుమతి స్థానం కల్పిస్తారని దీనికి ఉదాహరణ ప్రగడ నాగేశ్వరరావుకు నామినేటెడ్ పోస్ట్ కేటాయించడం జరిగిందని అన్నారు.

## అనుమానాస్పద స్థితిలో డ్రైవర్ మృతి....

### మృతుడు తెలంగాణకు చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు..

ఎలమంచిలి, నవంబర్, 10, ప్రభాతవార్త



జాతీయ రహదారి పోతిరెడ్డి పాలెం హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతదేహం ఉన్నట్లు డిక్కన్ సిమెంట్ కంపెనీ సెక్యూరిటీ గార్డ్ వీఆర్వోకు తెలియపరచ గా వీఆర్వో పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం దక్కన్ సిమెంట్ కంపెనీ సెక్యూరిటీ గార్డ్ హైవే పక్కన మొక్కల సమీపంలో పురుషుడు దేహం గుర్తించి వీఆర్వో కి సమాచారం ఇచ్చారని వీఆర్వో ఇచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి పరిశీలించగా మృతదేహం బాగా కుళ్ళిపోయి స్థితిలో ఉన్నదని మృతిని షర్టులోని ఉన్న ఈ శర్మ ప్రార్థన బట్టి మృతిని పేరు పాముల చందు (36) తెలంగాణ రాష్ట్రం ,యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురం గ్రామములో గుర్తించామని వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు క్లోజ్ టీం కి సమాచారం ఇచ్చామని వారు పరీక్షించి మృతదేహమును ఎలమంచిలి మార్చురీకి తరలించడం జరిగిందని తెలిపారు మృతిని యొక్క మరణ కారణం తెలియాల్సి ఉందని ఇంకా దర్యాప్తు చేయవలసి ఉందని ఎస్సై ఉపేంద్ర తెలియజేశారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

కశింకోట నవంబర్, 10, ప్రభాతవార్త



మండలంలోని నర్సింగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వా విద్యార్థుల ఒక పూర్వ కలయిక ఆదివారం జరిగింది. వీరు 1998-99 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్నారు. వీరు 25 వసంతాల వేడుక ఆదివారం చాలా ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్ననాటి తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటపాటలతో వారి యొక్క అనుభవాలు చెప్పుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వీరి గుర్తుగా పాఠశాలకు కలర్ ప్రింటర్ బహుమతిగా ఇచ్చారు.

## ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు..

### కొండను తొలి చేస్తున్న గ్రావెల్ మాఫియా...

### అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న తీరు...



ఎలమంచిలి, నవంబర్, 10, ప్రభాతవార్త



ఎలమంచిలి పట్టణము ఆనుకుని శేషకొండ ఉన్నది. దీనినే గత ప్రభుత్వంలో కొందరు గ్రావెల్ మాఫియాదారు లు కొండను తొలిచి రాయి గ్రావెల్ ను అమ్ముకున్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అక్రమ గ్రావెల్ తరలింపు పై ప్రత్యేక దృష్టి సారించి ఎవరైనా అక్రమంగా గ్రావెల్ తరలించిన కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కానీ గ్రావెల్ మాఫియా పనులను ఆటంకం లేకుండా ఎప్పుడు జరిగే విధంగా గ్రావెల్ను మట్టిని తరలిస్తున్నారు. సాక్షాత్తు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అధికారులకు నేరుగా అక్రమంగా గ్రావెల్ మట్టి తరలించిన వారిపై.చర్యలు తీసుకోవాలని ఆదేశించిన అధికారులు మాత్రం చర్యలు తీసుకోలేదు. పట్టపగలే మున్సిపాలిటీ పరిధిలో గ్రావెల్ మట్టి తరలిస్తున్న ఇటు పోలీసు అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ చర్యలు తీసుకోవడం లేదు.

## నర్సీపట్నం ఆయుష్ హాస్పటల్‌కు రూ.9 లక్షల నిధులు మంజూరు



నర్సీపట్నం నవంబర్, 10, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం ఆయుష్ హాస్పటల్ కు 9 లక్షల రూపాయల నిధులు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మంజూరు చేశారు. 2017లో అప్పటి మంత్రిగా ఉన్న చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ఆధ్వర్యంలో ఈ హాస్పటల్ నిర్మాణం ప్రారంభమైంది. అయితే, పూర్తికావచ్చిన తరవాత అప్పటి వై సి పి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో, హాస్పటల్ అభివృద్ధి పనులు ఆగిపోయాయి.గత నెలలో, స్పీకర్ అయ్యన్నపాత్రుడు కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలిసి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశ అనంతరం కలెక్టర్ విజయకృష్ణన్తో కలిసి ఆయుష్ హాస్పటల్ను సందర్శించిన అయ్యన్నపాత్రుడు గారు, పెండింగ్ పనుల పూర్తి అవసరాన్ని గుర్తించారు. ఈ క్రమంలో, ఆయుష్ హాస్పటల్ లో తుది మెరుగులు, పునరుద్ధరణ పనుల కోసం కలెక్టర్ విజయ కృష్ణను సూచనలు చేశారు.ఈ సూచనల మేరకు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 9 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు అధికారికంగా తెలియజేశారు.

## పాతకృష్ణాదేవిపేటలో.. శ్రీ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు

గొలుగొండ నవంబర్, 10, ప్రభాతవార్త



శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు పాత కృష్ణాదేవిపేట సత్యసాయి ఆలయంలో 24 గంటలపాటు వేడుకలు జరిపించారు. బాబా జన్మదిన వేడుకలు సందర్భంగా ఆలయంలో శనివారం సాయంత్రం 6 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు ప్రపంచవ్యాప్త అఖండ భజన నిర్వహించారు. పాత కృష్ణ దేవి పేట సత్యసాయి మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు,పెద్దలు,బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు. బాబా జన్మదినోత్సవం నవంబర్ 23 వరకు పలు కార్యక్రమాలు ద్వారా జరిపిస్తామని తెలిపారు. ఈ వేడుకల్లో భక్తులందరూ అవన్మంది పాల్గొని స్వామి అనుగ్రహ ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమం కన్వీనర్ శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక సేవా కేంద్రం పాతకృష్ణా దేవిపేట వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం: "బోడపాటి శివదత్"



నక్కపల్లి, నవంబర్, 10, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను గుర్తించి ఇటువంటి ఆటలు విషయంలో ప్రోత్సహించడం ఎంతో సంతోషదాయకమని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు అన్నారు. నక్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్. జి. ఎఫ్. బాలబాలికల హాకీ పోటీలు నిర్వహించడమే కాకుండా సమిష్టి కృషితో నిర్వహించడం సంతోష్ దాయకమని, ఈ హాకీ పోటీలుఈ ప్రాంతానికి వన్నె తెచ్చేలా నిర్వహించారని బోడపాటి శివదత్ అన్నారు. ఈ సందర్భంగా శివ దత్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆటలు కూడా జీవితంలో ఒక భాగమై ఉండాలని అన్నారు. చదువుకున్న క్రీడాకారులు జ్ఞానం పొందుతారని అలాంటివారు క్రీడల్లో రాణించేందుకు అవకాశం ఉన్నాయని క్రీడాకారులు మంచి ఆరోగ్యమైన జీవితం గడపగలరని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాప్రాగణం లో హాకీ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారు లను అభినందిస్తూ పలు జట్లతో విజయం సాధించిన వారికి మెరిట్ సర్టిఫికెట్లను చేతుల మీదుగా అందజేశారు.

## పాయకరావుపేటలో విశ్వహిందూ పరిషత్ ర్యాలీ..

పాయకరావుపేట, నవంబర్, 10, ప్రభాతవార్త



పట్నంలోని విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోమాతను కాపాడుకోవాలి గోమాతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజ్యమాతగా ప్రకటించాలని పెద్ద ఎత్తున శనివారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజి చైర్మన్, జనసేన నాయకులు తోట నగేష్ తో పాటు పాలూరు పట్టణానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.




## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడలు



అనకాపల్లి, నవంబర్, 10, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో న్యూ జనరేషన్ మంత్ లో భాగంగా విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని ఉద్దేశంతో షటిల్ పోటీలను నిర్వహించారు. జీవీఎంసీ ఎంహెచ్ స్కూల్ మున్సిపల్ గ్రౌండ్స్, జార్జ్ క్లబ్ ఇండోర్ లో షటిల్ పోటీలు స్కూలు పిల్లలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రోటరీ పూర్వపు అధ్యక్షులు బి ఎస్ గుప్తా, రోటరీ పబ్లిక్ ఇమేజ్ జిల్లా అధ్యక్షులు బుద్ధ రమణాజీ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో వివిధ స్కూల్స్ నుండి గ్రూపులుగా పిల్లలు పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు సర్పిల్ రాజేష్, కార్యదర్శి అనిల్, ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ పి రాజేష్ నాయుడు, పీజే నాయుడు, రవి, ఎంఆర్ఎఫ్ లక్ష్మీనారాయణ, అచ్యుత రామయ్య, కే ఎల్ ఎం కుమార్, పి రాజేశ్వర ప్రసాద్, కడిమిశెట్టి సతీష్, సానా త్రినాథ్, సర్వారావ్, మల్లేశ్వరరావు, తేజ, బి వాసు, ఇన్నర్ వీల్ అధ్యక్షులు డి శ్రీదేవి, కార్యదర్శి వి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగడకు మునగపాక నాయకుల అభినందనలు



అనకాపల్లి, నవంబర్, 10, ప్రభాతవార్త

ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ను ఆదివారం మునగపాక తెలుగు దేశం పార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. అహర్నిశలు పార్టీ కోసం శ్రమించి, పొత్తు లో భాగంగా తనకు టిక్కెట్ దక్కకపోయినా కూటమి విజయానికి కృషి చేసారని ప్రగడను ప్రశంసించారు. పార్టీ కోసం పడిన కష్టాలు, చేసిన త్యాగాలను పార్టీ అధినేత గుర్తించారనడానికి ప్రగడకు సముచిత స్థానం లభించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాడి ముసలినాయుడు, దాడి శివ, సూరిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## పాఠశాల భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

### డ్వాక్రా మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత...



ఎలమంచిలి, నవంబర్, 10, ప్రభాతవార్త



నియోజవర్గంలోని అచ్యుతాపురం మండలంలో ఎస్సీ జడ్ లో 10 సంవత్సరాల క్రితం ఏపీ ఐ సి నిర్మించి పాఠశాల భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా స్కూల్ గదులు, బాత్రూమ్స్, గ్రౌండ్, పూర్తిగా పరిశీలించారు. మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డ్వాక్రా మహిళలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని డ్వాక్రా మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రాందాస్, శ్రీనివాసరావు, బాబ్జి, డ్రీమ్స్ నాయుడు, జనసేన ,టిడిపి, బిజెపి, నాయకులు పాల్గొన్నారు.

## నవర నూకరాజు శర్మను ఘనంగా సత్కరించిన భక్తులు ..



నక్కపల్లి, నవంబర్, 10, ప్రభాతవార్త

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల అనంతరం కామాక్షమ్మ దేవాలయం ఉపమాకు వద్ద ఆ సంక్షేమ సంఘం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానంతరం నక్కపల్లి కి చెందిన నవర నూకరాజు శర్మను కామాక్షమ్మ సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. శనివారం పెద్ద ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించగా వందలాదిమంది భక్తులు ప్రసాదాలు స్వీకరించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున టిడిపి సభ్యత్వ నమోదు..

నక్కపల్లి, నవంబర్, 10, ప్రభాతవార్త



టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం మండలంలోని అమలాపురం పంచాయతీ శివారు గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ టిడిపిలో కార్యకర్తగా ఉండడం ఎంత అదృష్టమని అన్నారు ప్రతి ఒక్కరు టిడిపిలో సభ్యులుగా చేరేటట్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫోన్లో టిడిపి యాప్ ద్వారా సభ్యత నమోదు పొందారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు అయినంపూడి అప్పలరాజు, సురకాసుల పెద్ద గోవిందు, ఎరిపిల్లి అప్పలరాజు, సత్తిబాబు, శ్రీరామ్ చంద్ర రాజు తదితరులు ఉన్నారు.

## చాపరాయిలో పర్యాటకుల తాకిడి



దుం(బ్రిగుడ రూరల్ నవంబర్, 10, ప్రభాతవార్త

ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద ఆదివారం పర్యటకులతో సందడి నెలకొంది. సన్నీ ఆదివారాల్లో రెండు రోజులు సెలవు దినాలు కావడంతో మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో పర్యటకులు తరలివచ్చారు. జాతీయ రహదారి ఇరువైపులా వలసే, పొద్దుతిరుగుడు పూల అందా ల్లో ఫోటోలు తీసుకుంటూ కుటుంబ సమేతంగా ఉల్లాసంగా గడిపారు. చాపరాయి జలపాతం వద్ద స్నానాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. దీంతో పర్యాటక ప్రాంతాలు సందడిగా మారింది.

### కాఫీ తోటల రైతు కూలీల పిల్లల విద్యా స్టయిఫండ్‌కి

## 30 లోగా దరఖాస్తులు చేసుకోవాలి

### కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు, నవంబర్, 10, ప్రభాతవార్త

కాఫీ తోటల రైతులు, రైతు కూలీల పిల్లల విద్యా కొరకు స్టయిఫండ్ ఇవ్వనున్నామని కావునా స్టయిఫండ్ కొరకు ఈ నెల 30 లోగా అర్హులు అందరూ దరఖాస్తు చేసుకోవాలనీ కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల జిల్లా కాఫీ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కాఫీ తోటల రైతులు, రైతు కూలీల పిల్లల విద్యా కొరకు స్టైఫండ్ ఇవ్వనున్నామని కావునా స్టైఫండ్ కొరకు ఈ నెల 30 లోగా అర్హులు అందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఇంటర్ /పోలిటెక్నీల్ /ఐటిఐ చదువుతున్న విద్యార్థులకు ఐదు వేలు, డిగ్రీ విద్యార్దులకు 7,500,రూపాయలు,పీజీ విద్యార్దులకు రూ 15,000,ఆపై కోర్సుల వారికీ రూ. 20,000 లను స్టైపండ్ గా కాఫీ బోర్డు ధ్వారా ఇస్తుందని అయన తెలిపారు. అయితే గత సంవత్సర సెమిస్టర్ లలో ఎస్ సి, ఎస్టీ వారు 50%, ఇతరులు 60% ధాటి మార్కులు పొంది ఉండాలనీ కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు.

## జీవో 3 కోసం పోరాడాల్సిన బాధ్యత గిరిజన ఎమ్మెల్యేలదే...!

### ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు దర్శి సతీష్

కొయ్యూరు, నవంబర్, 10, ప్రభాతవార్త



ఎన్నికల ముందు అరకు వేలి విచ్చేసిన అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు జీవో నెం.3 ని పునరుద్ధరించాలని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు దర్శి సతీష్ కోరారు. ఆదివారం సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు, గిరిజన సమాఖ్య మండల కార్యదర్శి పోటుకూరి దారమల్లేశు, మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు, ఇరువాడ రాజబాబు లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ – జీవో నెంబర్ 3 కై పోరాడాల్సిన బాధ్యత గిరిజన ఎమ్మెల్యేలపై ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. జీవో నెంబర్ 3 ని ఇటీవల సుప్రీంకోర్టు రద్దు చేయడం వలన విద్యాభ్యాసం చేసిన ఎంతోమంది గిరిజన నిరుద్యోగులకు నష్టం కలుగుతోందని, దేశంలోని 192 ఐటీడీఏ పరిధిలో బీఈడీ, డిఈడి చేసిన గిరిజన నిరుద్యోగులకు ఈ రద్దు ఎంతో నష్టాన్ని చేకూర్చుతుంది అన్నారు. ప్రతి ఐటీడీఏ పరిధిలోని ఉపాధ్యాయ పోస్టులను స్పెషల్ డిఎస్సీ ద్వారా గిరిజనులకే కేటాయించాలని ఆయన కోరారు. స్పెషల్ డిఎస్సీ రద్దు ద్వారా గిరిజనులకు నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు జీవో నెంబర్ 3కై పోరాడాలని ఆయన డిమాండ్ చేశారు.

## కిడారి, దొన్నుదొర నియామకంపై హర్షం

దుం(బ్రిగుడ రూరల్ నవంబర్, 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండో జాబిత ఛైర్మన్ల నియామకంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్, అరకు ఇన్ఛార్జి దొన్నుదొరకు జీసీసీ, విజయనగరం ఏపీ ఆర్టీసీ జోన్ రీజనల్ చైర్మన్లుగా నియామకంపై ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ సర్పంచులు ఆనందరావు, సుబ్బారావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కొములనాయుడు హర్షం వ్యక్తం చేశారు. అరకు నియోజకవర్గంలో నాయకులకు ఉన్నత పదవులు కేటాయించడం అభినందనీయమని చెప్పారు. తెదేపాతో గుర్తింపు ఉంటుందని, గిరిజన ప్రాంత అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యపడుతుందని అన్నారు. అరకు నియోకవర్గంలో పార్టీ మరింత బలోపేతానికి వారి సమన్వయంతో కృషి చేస్తామని వారన్నారు.

## జల్ జీవన్‌తో ప్రతి ఇంటికీ తాగునీరు

దుం(బ్రిగుడ రూరల్ నవంబర్, 10, ప్రభాతవార్త



జల్ జీవన్ మిషన్ పథకంతో ప్రతి ఇంటికి సురక్షితమైన తాగు నీరు కల్పించడం జరుగుతుందని అరుకు పంచాయతీ సర్పంచ్ జీ శారద చెప్పారు. ఆ పంచాయతీ నేరేడువలస గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రావిటీ పథకం మంజూరు కావడంతో ఆదివారం ఆమె శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఆ గ్రామంలోని సుమారు 100 గృహాలకు నీటి సమస్య తీరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ ఏఈఈ మహేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై హెచ్ఆర్‌పిసిఏ అవగాహన

అరకులోయ, నవంబర్, 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో విశేష సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షురాలు కె కృష్ణకుమారి ఆదివారం మండలంలోని యండపల్లివలస ఏ పీ ఆర్ జూనియర్ కళాశాల ( బాలికలు )లో విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన కలిగే నష్టాలను వివరించారు. విద్యార్థినీలు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని , తద్వారా బంగారు భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు.

### 12న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## జిల్లాస్థాయి యువ ఉత్సవం

అరకులోయ, నవంబర్, 10, ప్రభాతవార్త

అరకలోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 12వ తేదీ మంగళవారం నాడు భారత ప్రభుత్వం కేంద్ర యోజన వ్యవహారాల మరియు విశాఖ క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవం జరుగుతున్నట్లు జిల్లా యువ అధికారి జి మహేశ్వరరావు ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 15 నుండి 29 సంవత్సరాలలోపు యువతీ, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని, ఈ యువ ఉత్సవంలో జిల్లాస్థాయి గ్రూపు కల్చర్ కార్యక్రమం , సైన్స్ మేళా, వ్యక్తిగత సైన్స్ , నేల గ్రూప్ యంగ్ రైటర్స్ పోటీలు, ఫోటోగ్రఫీ, పెయింటింగ్, వక్రత్వ పోటీలు నిర్వహించబడతాయని, విజేతలకు జిల్లాస్థాయి అవార్డుతో పాటు నగదు బహుమతిని కూడా అందజేయడం జరుగుతుందని ఆయన ప్రకటన ద్వారా తెలియజేశారు .

## దృశ్యానందం...'వరి'చేల అందం..!

### ఏపుగా కాసిన పంటతో ఉబ్బి తబ్బిబ్బవుతున్న రైతాంగం



కొయ్యూరు, నవంబర్, 10, ప్రభాతవార్త

ఏపుగా ఆశాజనక స్థాయిలో పండిన వరిచేలు, ఆహ్లాదకర ప్రకృతి దృశ్యంగా కనబడడంతోపాటు, మరోవైపు రైతుల కళ్ళల్లో సంతృప్తిని నింపుతున్నాయి. దీనితో మండలంలోని పలు గ్రామాలలో వరి రైతులు ఉబ్బి తబ్బిబ్బవుతున్నారు. ఇక రేపో మాపో వరి కోతలకు సన్నద్ధమవుతున్నారు. వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం ప్రతి ఏడాది మండలంలో సుమారు 1400 హెక్టార్ల విస్తీర్ణానికిపైబడి వరిని సాగు చేస్తూ ఉంటారు. అయితే ఈ ఏడాది ఖరీఫ్ లో ఇందుకు భిన్నంగా సుమారు 1800 హెక్టార్ల విస్తీణానికి పైబడి వరిని రైతులు సాగు చేశారు. విత్తనాలు సకాలంలో సరఫరా చేయడంతో పాటు, వర్షాలు ఆశాజనకంగా కురవడంతో వరి పంట ఈ ఖరీఫ్లో ఆశాజనకంగా ఉంది. ప్రస్తుతం కోత దశలో ఉన్న వరిచేలు చూపరులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయి. కాగా మండలంలోని దొడ్డవరం, శనివారపుపాడు, కొయ్యూరు, శరభన్నపాలెం, డౌనూరు, చిట్టెంపాడు, రేవళ్ళు, కంటారం, బాలారం, యు. చీడిపాలెం, లుబ్బర్తి, కించవానిపాలెం తదితర ప్రాంతాలలోని రైతులు ఏపుగా పెరిగిన వరిచేలని చూసి మురిసిపోతూ, అధిక దిగుబడి సాధిస్తున్నామన్న ఆశతో ఇక రేపో మాపో కోతలకు సన్నద్ధమవుతున్నారు.

## విద్యుత్ కంచెలతో వన్యప్రాణులను వేటాడటం నేరం

రాజవొమ్మంగి నవంబర్, 10, ప్రభాతవార్త




పొలాల్లో విద్యుత్ కంచెలతో వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరమని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అన్నారు. ఆదివారం వెలగలపాలెం గ్రామంలో పోలీస్ జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ పొలాల్లో విద్యుత్ కంచెలు వలన మనుష్యులకు ముప్పు ఉందని అన్నారు. గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం నేరమని అన్నారు. యువత మద్యం, మత్తు పదార్థాలు జోలికి వెళ్ళి ఉజ్వలమైన భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని అన్నారు. సారా, గంజాయి సమాచారాన్ని తెలిపే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ. చిన్నబాబు, ఏ. ఎస్.ఐ సురేష్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, గ్రామస్తులు, పోలీసులు పాల్గొన్నారు.

## అటవీ అమరులకు ఘనంగా నివాళులు

పాడేరు, నవంబర్, 10, ప్రభాతవార్త



రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ అటవీ శాఖ కార్యాలయంలో అటవీ అమరవీరులకు సంస్మరణ సభ ఆదివారం అరకు సబ్ డీఎఫ్ఓ ఉమామహేశ్వరి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అటవీశాఖ అధికారులు,ఉద్యోగులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలు మరువరానీవని ఈ సందర్భంగా అరకు సబ్ డీఎఫ్ఓ ఉమామహేశ్వరి పేర్కొన్నారు. అమరులకు నివాళులు అర్పించిన వారిలో పాడేరు ఫారెస్ట్ రేంజ్ అధికారి వి.లావణ్య,అటవీశాఖ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రమదానంతో రోడ్డు మరమ్మతులు



దుం(బ్రిగుడ రూరల్ నవంబర్, 10, ప్రభాతవార్త

మండలంలోని కుర్రాయి పంచాయతీ కాగువలస, బొరియా కాలువలస గ్రామాల్లో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వయాగ్రాముల గిరిజనులు ఆదివారం రోడ్డు పనులకు శ్రమదానంతో చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఏమిటి ఈ గ్రామాలకు జర్మన్ ప్రోగ్రాం ద్వారా తారుడు నిర్మాణం ప్రాంత బస్సులు కోరుతున్నారు. గ్రామంలో 150 గిరిజన కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. గిరిజనుల అనారోగ్యాల బారిన పడితే అంబులెన్స్ వచ్చేందుకు కూడా అవకాశం లేకుండా పోతుందని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఈ గ్రామంలో రోడ్డు సదుపాయం కల్పించాలని వయాగ్రాముల గిరిజనులు కోరుతున్నారు.

## చింతూరులో బిజెపి నాయకుల కీలక సమావేశం

చింతూరు, నవంబర్, 10, ప్రభాతవార్త



చింతూరులో ఆదాయం రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని 11 మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు సమావేశం అయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదు, క్రియా శీల కార్యకర్తలు, మండలకమిటీ, ఏ ర్పాటు, శక్తి కమిటీలు, భూత్, కమిటీల ఏర్పాటు,పర్యవేక్షణకొరకు, జిల్లా ఎన్నికల సహ ప్రముఖ్, నోముల రామారావు, అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల నిర్వాహకులు, మట్టా గంగయ్య , జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, రాష్ట్ర కార్య దర్శి శాంతకుమారి, జిల్లా నాయకులు బొజ్జి రెడ్డి, స్వప్న కుమారి, అసంబ్లీ కన్వీనర్ బుల్లకొండల దొర,హాజరైనారు.

## అరకులోయలో అటవీ అమరవీరులకు ఘన నివాళులు



అరకులోయ, నవంబర్, 10, ప్రభాతవార్త

అటవీ అమరవీరులకు ఆదివారం అరకు ఫారెస్ట్ రేంజ్ అధికారి పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఘన నివాళులర్పించారు. పర్యావరణ సమతుల్యతకు, జీవవైవిద్యానికి నిలవైన అడవులను వాటిలోని వన్యప్రాణులను కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అమరవీరులకు అరకు (టీ) రేంజ్ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి శ్రీనివాసరావు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరవీరులను వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని విధి నిర్వహణను సక్రమంగా నిర్వర్తించి వృత్తి పట్ల నిబద్ధతతో మెలగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు టీ రేంజ్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.




## అమ్మవారి ఆలయంలో అన్నసమారాధన

పాడేరు, నవంబర్, 10, ప్రభాతవార్త



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో సాయి లాడ్జి రామకృష్ణ, సువర్ణ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా అన్న ప్రసాదం కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, బురెడ్డి రాము నాయుడు, ఉప్పల వెంకటరత్నం,కే.రామారావు, ఇమ్మిడిశెట్టి అనిల్, శివరాత్రి శ్రీను, టైలర్ చంటి వారి చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, కొణతాల సతీష్, దన్నేటి పలాసి రాము,కిల్లు రాధాకృష్ణ%శీ%నాయుడు,కారం దేముడు ,గంగ పూజారి భాస్కరరావు,తిరుపతి, సాంబమూర్తి, దిలీప్,ఎమ్మెస్ టైలర్ ఆర్.చిన్ని, వర్తన అమరావతి ఈ కార్యక్రమానికి సేవా కార్యక్రమానికి పాత పాడేరు మహిళలు ,ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ వద్ద 104 ఉద్యోగులు ధర్నా




పాడేరు, నవంబర్, 10, ప్రభాతవార్త

సిఐటియు యూనియన్ రాష్ట్రస్థాయ పిలుపుమేరకు పాడేరు ఐటిడి కార్యాలయం ఎదురుగా ఉన్న దీక్ష స్థలంలో 104 ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకై సిఐటియూ ఆధ్వర్యంలో ధర్నాకు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటి నాయకులు శెట్టి నాగరాజు , ఎల్ సుందర్రావు మాట్లాడుతూ 104 ఉద్యోగుల యొక్క సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, అక్కాయ్ జీతాలు చెల్లించాలని, 104 ఎంఎం యూనిట్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేరుస్తూ ప్రభుత్వమే నిర్వహణ చేయాలని, వాహనాల యొక్క రిపేర్లను ఇన్సూరెన్స్ ను ప్రభుత్వం వెంటనే చేయాలని, పై డిమాండ్లను పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకొని ఎడల ప్రాణనకాలంలో రాష్ట్రవ్యాప్తంగా 104 సర్వీసులు ఆగిపోయే ప్రమాదం ఉందని ప్రజలకు ఆరోగ్య సేవలు అందుకున్న పోతుందని కావున ప్రభుత్వము తక్షణమే స్పందించి 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం ఉద్యోగస్తులందరూ కూడా ఐటీడీఏ ప్రాంగణం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా 14 ఉద్యోగస్తులందరూ పాల్గొన్నారు.

### విలేఖరి కృష్ణను ఫోన్లో పరామర్శించిన

## రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, నవంబర్, 10, ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం కిముదుపల్లి గ్రామంలో జి. మాడుగుల మండల విశాలాంధ్ర విలేఖరి కృష్ణ తల్లి స్వర్గస్తులైనారని సమాచారం తెలుసుకున్న రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కృష్ణ కుటుంబాన్ని ఫోన్లో మాట్లాడి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు.ఏ సమస్య ఉన్న మీకు అండగా తోడుగా ఉంటానని అధైర్య పడవద్దని కృష్ణ కుటుంబానికి శ్రావణ్ కుమార్ ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు టిడిపి డివిజన్ నాయకులు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ,కిముదుపల్లి గ్రామంలో చేరుకొని కృష్ణ తల్లి పార్థివదేహాన్ని నివాళి అర్పించారు.అనంతరం దారిల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ కృష్ణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతపం తెలుపుతున్నాని కృష్ణ కుటుంబానికి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు తంగుల మహేష్,జి.మాడుగుల మండల యువ నాయకుడు చిరంజీవి,11 మండలాల విలేకరులు పాల్గొని ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

## ఆర్టీసీ రీజనల్ చైర్మన్ దొన్నుదొరకు శుభాకాంక్షలు

### తెలిపిన రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్

పాడేరు, నవంబర్, 10, ప్రభాతవార్త



ఎపీఎస్ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ గా నియమితులైన టిడిపి అరకు ఇంచార్జి సివేరి దొన్నుదొర ని ఆదివారం అరకువేలి తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచం అందించి శుభాకాంక్షలు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా వెంకటసురేష్ కుమార్.తెలియజేసారు.మీ సారథ్యంలో ఆర్టీసీ మరింతగా అభివృద్ధి చెందుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోడా సురేష్ కుమార్ ఆకాంక్షించారు.

## రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవం




రాజవొమ్మంగి నవంబర్, 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి అటవీశాఖ కార్యాలయం వద్ద ఆదివారం అటవీశాఖాధికారిణి జి.ఉషారాణి అధ్యక్షతన రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విధి నిర్వహణలో అమరుడైన పందిళ్ళపల్లి శ్రీనివాస్ చిత్రపటానికి ఉషారాణి పూలమాలలను వేసి నివాళులను అర్పించారు అనంతరం రాజవొమ్మంగి పురవీదులు గుండా ర్యాలీని నిర్వహించారు. అల్లూరి జంక్షన్ వద్ద మానవహారాన్ని చేసి అడవులు పరిరక్షణలో అమరులైన ఆటవీ ఉద్యోగులకు నివాళులను అర్పించారు. ఈకార్యక్రమంలో అటవీశాఖాధికారిణి జి.ఉషారాణి, సెక్షన్ ఆఫీసర్లు రాము, సుబ్బయ్యమ్మ, బాలాజీ, అర్జున్, బీట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ వాహనదారుడూ రికార్డులు వెంట ఉంచాలి : ఎస్ఐ చిన్నబాబు

రాజవొమ్మంగి నవంబర్, 10, ప్రభాతవార్త



ప్రతీ వాహనదారులు ప్రయాణ సమయంలో రికార్డులు వెంట ఉండాలని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అవగాహనను కల్పించారు. ఆదివారం జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా 516 ఈ జాతీయ రహదారిపై వాహన తనిఖీలను ఎస్.ఐ నిర్వహించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలన్నారు. ఆటో, ప్రవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణాలను చేయవద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని వాహదారులకు తెలిపారు. వేగ నియంత్రణను పాటించాలని ఎస్.ఐ వివరించారు. రికార్డులు లేకుండా వాహనాలను నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ చిన్నబాబు, ఏ. ఎస్.ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ లు సుబ్బారావు, గోవిందరాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

### గంజాయిసాగు రవాణా చేసిన అడవి జంతువుల వేట కోసం

## విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేసినా శిక్షార్హులే..

### డొంకరాయి ఎస్ఐ శివకుమార్

మోతుగూడెం, నవంబర్, 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ చింతూరు ఏఎస్పి పంకజ్ కుమార్ మీనా చింతూరు సిఐ దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు డొంకరాయి ఎస్సైశివకుమార్ ఆదివారం నాడు జరిగిన డొంకరాయి వారపు సంతలో గిరిజనులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యమైన గంజాయిని పండించడం రవాణా చేయడం తాగడం అమ్మడం నేరమన్నారు. గంజాయి మొక్కల పెంపకానికి కూలి పనికి వెళ్ళినా సరే నేరం కిందికే వస్తుందని గంజాయిని రవాణా చేసే సమయంలో దళారుల మాటలు నమ్మి డబ్బులు కోసం ఆశపడి రవాణా సమయంలో పైలెట్ గా గంజాయి స్మగ్లింగ్ వాహనాల కు ముందు వెళుతు రూట్ క్లియరెన్స్ సమాచారాన్ని స్మగ్లర్లకు చేరవేస్తూ గంజాయి ని సరిహద్దుల్లో దాటిస్తు సహకరించటం చట్టరీత్య నేరమని అలా సహకరించిన వారు శిక్షార్హులని తెలిపారు. అదే విధంగా అడవి జంతువులైన కొండ గొర్రెలు దుప్పిలు అడవి పందుల తదితర వన్యప్రాణుల కోసం కరెంటు ఉచ్చులు అటవి మార్గాల్లో ఏర్పటు చెసి వాటిని చంపితే నేరమని, అలాంటి కరెంటు ఉచ్చుల వల్ల మనుషులు కూడా చనిపోయే సంఘటనలు ఉన్నాయని అలా కరెంటు తీగలతో ఎవరైనా ఉచ్చులు ఏర్పాటు చేసిన శిక్షార్హులే నని అన్నారు. గిరిజనలకు ఏది తప్పు ఏలా ఉండాలో అర్దమైయ్యే రితుల్లో పరిసర గిరిజన గ్రామల్లో గ్రామపెద్దల తో ఫ్రెండ్లి పోలీస్ విధానం తో వారితో సహృద్భావ స్నేహ వాతవరణాన్ని పంచుతూ గిరిజనులకు అర్థం అవడానికి గిరిజన యువతతో వారి మాతృ భాష ఒడియా భాషలతో అర్థమయ్యేలా అహగాహన కల్పిస్తున్నారు.

### అడవుల పరిరక్షణ కోసం

## అటవీ ఉద్యోగులు ప్రాణ త్యాగానికైనా సిద్ధపడాలి

వి.ఆర్.పురం, నవంబర్, 10, ప్రభాతవార్త



అటవీ ఉద్యోగులు విధి నిర్వహణలో ఎన్ని అడ్డంకులు ఎదురైన, అడవుల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధపడాలని, డివైఆర్ఒలు పి.ధర్మయ్య, కృష్ణమూర్తి లు సిబ్బందికి పిలుపు నిచ్చారు. ఆదివారం అటవీ అమరవీరుల సంస్మరణ దినం వేడుకలను, స్దానిక అటవీ శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన వి.ఆర్.పురం అటవీ శాఖ ఎబిఒ బీరబోయిన.సోమయ్య చిత్ర పటానికి అధికారులు,సిబ్బంది పుష్పాంజలి ఘటించి,నివాళి అర్పించారు. ఈ సంధర్భంగా డివైఆర్ఒలు ధర్మయ్య, కృష్ణమూర్తి లు మాట్లాడారు. కర్నాటక, తమిళనాడు రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోని సత్యమంగళం అడవుల్లో, గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో గత్యకు గురైన, అటవీశాఖ అధికారి (డిప్యూటి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కర్నాటక) కీర్తిచక్ర పందిళ్ళపల్లి శ్రీనివాస్ రావు సంస్మరణార్థం నవంబర్ 10.న అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందన్నారు. అడవులు, అటవి సంపద పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన కీర్తిచక్ర పందిళ్ళపల్లి శ్రీనివాస్ రావు ఆంధ్రప్రదేశ్ వాసి కావటం మనందరి గర్వకారణం అన్నారు. అనంతరం కల్ప స్మగ్లర్ల చేతిలో హత్యకు గురైన బీరాబోయిన సోమయ్య భార్య కాంతమ్మ ను వి.ఆర్.పురం,కూనవరం అటవీశాఖ అధికారులు,సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. అటవీ అధికారులు ఆమెకు గౌరవ వందనం చేశారు. శాఖ తరుపున ఆర్థిక సహాయం అందించి, కుటుంభానికి తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కరుణాకర్, ఎఫ్.బి.ఒ లు పి.సుదీర్, ఎస్.ఆదిలక్ష్మి, ఎస్.రమేష్, పి.భాస్కర్, ఎస్.గౌతమి, ఎం.సావిత్రి, ఎఫ్.ఎస్.ఒ పి.నాగమణి, బి.చుక్కయ్య, వి.ఆర్.పురం, కూనవరం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ నిధుల దుర్వినియోగంపై సమగ్ర దర్యాప్తు

### ఉమ్మడి విశాఖ జిల్లాల సీఈవో నారాయణమూర్తి

### దర్యాప్తు అధికారిగా డిప్యూటీ సీఈఓ రాజ్ కుమార్ నియామకం

గూడెం కొత్తవీధి, నవంబర్, 10, ప్రభాతవార్త




మండలంలో మండల ప్రజా పరిషత్ నిధులు భారీ ఎత్తున దుర్వినియోగం జరిగాయని దీనిపై సమగ్ర జరపాలంటూ వార్త పత్రికలో ప్రచురితమైన మండల పరిషత్ నిధులపై లెక్కలేవి? అనే కథనానికి స్పందించిన ఉమ్మడి విశాఖ జిల్లాల జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి దర్యాప్తు చేస్తామని వెల్లడించారు. 2021 నుండి 2024 వరకు మండల ప్రజా పరిషత్ కు వచ్చిన నిధులు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల నిధుల వినియోగం పై సమగ్ర దర్యాప్తు చేసి అల్లూరి జిల్లా కలెక్టర్కు నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి విశాఖ జిల్లాల జిల్లా పరిషత్తు డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్ ను విచారణ అధికారిగా నియమించామని ఆయన పేర్కొన్నారు. 2021 నుండి 2024 వరకు మండల ప్రజా పరిషత్ కు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు భారీ ఎత్తున పనులు చేపట్టకుండానే స్వాహా చేశారని పలువురు ప్రజాప్రతినిధులు ఆరోపించిన విషయం విధితమే.డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం అల్లూరి జిల్లా కలెక్టర్ నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

## సోలార్ కుంభకోణం నిజాలు నిగ్గు తేల్చండి

గూడెం కొత్తవీధి, నవంబర్, 10, ప్రభాతవార్త



మండలంలో జరిగిన సోలార్ బ్యాటరీల కుంభకోణంపై నిజాలు నీగ్గు తేల్చాలని కారకులు ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ అరుకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ డిమాండ్ చేశారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ సోలార్ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో కొందరు వైసిపి నాయకులు కీలక పాత్ర పోషించి సోలార్ కుంభకోణానికి పాల్పడ్డారని భారీ స్థాయిలో ఈ సోలార్ కుంభకోణం జరిగిందని దీనిపై పోలీస్ శాఖ సమగ్ర దర్యాప్తు జరిపి నిజా నిజాల నిగ్గు తేల్చాలని ఆయనన్నారు. కోట్ల రూపాయల విలువ కలిగిన సోలార్ బ్యాటరీలను అమాయక ఆదివాసి గిరిజనులను మధ్యపెట్టి కొందరు సోలార్ బ్యాటరీ దొంగలు వాటిని మైదాన ప్రాంతాలకు తరలించి లక్షల రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. సోలార్ కుంభకోణం పాత్ర దారులు సూత్రధారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆదివాసి ప్రాంతాలలోని మారుమూల కొండ ప్రాంతాలలో నివసించే గిరిజనులకు కరెంటు సదుపాయం కల్పించాలని లక్ష్యంతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ సోలార్ బ్యాటరీల ద్వారా కరెంటు సౌకర్యాన్ని కల్పించిందని అయితే వాటి నిర్వహణ గత వైసిపి ప్రభుత్వ హయాంలో సక్రమంగా చేపట్టకపోవడం పలు గ్రామాలలో విద్యుత్తు సదుపాయం కలగడం వంటి కారణాల వలన కోట్ల రూపాయల విలువ కలిగిన సోలార్ పరికరాలు గ్రామాలలో నిరుపయోగంగా ఉండడాన్ని గుర్తించిన కొందరు తమకు అనుకూలంగా మార్చుకొని పథకం ప్రకారం ఈ సోలార్ పరికరాలను ఆదివాసి గిరిజనులను మధ్యపెట్టి ప్రలోభాలకు గురి చేసి మైదాన ప్రాంతాలకు తీసుకువెళ్లి భారీ ఎత్తున అమ్మకాలు జరిపారని ఇందులో కీలకంగా పాత్ర వహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సోలార్ బ్యాటరీలు అన్ని కాకినాడ ప్రాంతానికి తరలించి విక్రయించారని తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు ఏ ఏ ప్రాంతాలలో సోలార్ పరికరాలు పోయాయో పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తక్షణమే పోలీసు శాఖ స్పందించి సమగ్ర విచారణతో దర్యాప్తు చేపట్టాలని కోరారు.

## కాలవలో ఇసుకతవ్వేవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

### రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్

రంపచోడవరం నవంబర్, 10, ప్రభాతవార్త




ఇటీవల కాలంలో అల్లూరి జిల్లా అడ్డతీగల మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీ పరిధిలో బొంగరాలు పాడు గ్రామం ఏలేరు కాలవలో ఇసుక సేకరించేందుకు వెళ్లి నలుగురు వ్యక్తులు చనిపోయిన సంఘటన జరిగిన నేపథ్యంలో ఏజెన్సీలో మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ కాలవలో ఇసుక తవ్వే వారికి ప్రత్యేక సూచనలు చేశారు. ఇసుక తవ్వే వారు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రాంతాలలో మాత్రమే ఇసుక తవ్వుకోవాలని అన్నారు. అలాగే ఈతరానివారు వాగులు నదుల్లోకి ఇసుక సేకరించడం కోసం దిగరాదని సూచించారు. రాత్రిపూట ఇసుక సేకరణకు దిగరాదని రాష్ట్ర ప్రభుత్వం అనుమతించని చోట ఇసుక తవ్వకాలు జరపరాదని అన్నారు. ఇసుకతవ్వే ప్రదేశాలలో గోతులు, గుంతలు ఊబిలు ఉన్న చోట కాకుండా క్షుణ్ణంగా పరిశీలించుకుని తాడు రోప్ లు సహాయంతో ఇసుక సహకరించుకోవాలని కోరారు.

## రహదారికి మరమ్మతులు చేయండి

### దుమ్ము లేచి పోవడంతో అవస్థలు పడుతున్న ప్రజలు

చింతూరు, నవంబర్, 10, ప్రభాతవార్త



ఎర్రంపేట నుంచి ఒరిస్సాను కలిపే రహదారి, మూల మలుపు వద్ద రహ దారి తీవ్రంగా ధ్వంసం అయింది. మోకాలు లోతు గోతులు ఏర్పడి దుమ్ము లేచిపోతుంది. చుట్టుపక్కల వారికి ఇబ్బందికరంగా మారింది. ప్రధాన రహదారి చింతూరు- భద్రాచలం, చింతూరు నుంచి ఒరిస్సాను కలిపే రహదారి ఎన్ హెచ్ 326. ఈ రెండు రహదారులు కలిసే చోట రహదారి ధ్వంసమై ప్రమాద భరితంగా మారింది. గతంలో రెండు మూడు సార్లు తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన ఫలితం లేకుండా పోయింది. రహదారి నిర్మాణ పనులు జరుగుతూ ఉండటంతో శాశ్వత మరుమత్తులకు అవకాశం లేకుండా పోయింది. గత నాలుగు రోజుల క్రితం ఎన్హెచ్ఏఈ చక్రధర్ గోతులు పడ్డ రహదారిని పూడ్చివేసి సమస్య లేకుండా చూడాలని, గుత్తేదారు సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రహదారి పనులకు సోమవారం మరమ్మత్తులు చేయనున్నారు. ఈ రహదారి మలుపు వద్ద గతంలో రెండు మూడు సార్లు ప్రమాదాలు జరిగాయి. ప్రమాదాల నివారించాలంటే, రహదారి మలుపు తిరిగే చోట ఇరువైపులా వచ్చే వాహనాలకు కనిపించేలా రోడ్డు వైడనింగ్ చేపట్టాల్సి ఉంది.ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటే, ప్రమాదాలు జరక్కుండా కాపాడటంతో పాటు, మరోసారి మరమ్మతులకు గురి కాకుండా చేయవచ్చు. వాహనాల రద్దీ పెరగడం, భారీ వాహనాల రాకపోకలతో రహదారి ప్రమాదకరంగా మారుతుంది. చింతూరు నుంచి ఐటిడిఏ వైపు వెళ్లే రహదారిపై, భారీ గోతులు ఉండటంతో వేగంగా వెళ్లే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. అక్కడ రోడ్డుపై గొయ్యి ఉంది అనేది స్థానికులకు తప్ప, ఆ మార్గంలో కొత్తగా ప్రయాణించే వాళ్లకి తెలిసే అవకాశం లేదు. నిత్యం పరమతులకు గురవుతున్న రహదారిని శాశ్వత ప్రతిపాదికన మరమ్మత్తులు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

## ప్రమాదాలకు దారితీసిన స్పీడ్ బ్రేకర్

### గత పది రోజుల్లో 20కి పైగా ప్రమాదాలు

### చావు బతుకుల్లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక యువకుడు

ఆరిలోవ, నవంబర్, 10, ప్రభాతవార్త



విమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న యువకుడి ఫోటో


రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి సంబంధిత అధికారులు స్పీడ్ బ్రేకర్స్ వేస్తారు. కానీ ఆ స్పీడ్ బ్రేకర్ కారణంగానే ఓ యువకుడు విమ్స్ హాస్పిటల్ లో చావు బతుకుల్లో చికిత్స పొందుతున్నాడు.

వివరాల్లోకి వెళ్తే... పైనాపిల్ కాలనీ నుండి అడివరంకు వెళ్లే బి.ఆర్.టి.ఎస్ రోడ్ లో ఈ మధ్యకాలంలో సంబంధిత అధికారులు వాహనదారులు ప్రమాదాలు బారిన పడకుండా స్పీడ్ బ్రేకర్స్ వేశారు. కానీ స్పీడ్ బ్రేకర్స్ ఉన్నాయని హైవేలో స్టిక్కర్లు పెట్టడం మర్చిపోయారు. రాత్రి వేళల్లో అటువైపుగా వెళ్లే వాహనదారులకు ఈ స్పీడ్ బ్రేకర్ కనబడకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలోనే సుమారుగా 20 మందికి పైగా ప్రమాదాలకు గురైనట్లు స్థానికులు చెబుతున్నారు. శనివారం రాత్రి పేడాడ మోహన్ కుమార్ అనే యువకుడు తన సోదరుడి ఇంటి నుండి వస్తుండగా కారు చీకటి లో స్పీడ్ బ్రేకర్ కనబడకపోవడంతో ఒక్కసారిగా తన బైక్ పై నుండి ఎగిరిపడి డివైడర్ను ఢీకొనడంతో తలకు బలమైన గాయం అయింది. కారు చీకటిలో అరగంటకు పైగా రోడ్డుపైన తీవ్ర రక్తస్రావంతో పడి ఉండడంతో అటువైపుగా వెళ్లిన వారు చూసి విమ్స్ ఆస్పత్రికి తరలించారు. స్పీడ్ బ్రేకర్ కారణంగా ఆ యువకుడు ప్రమాద బారినపడి చావు బ్రతుకుల్లో విమ్స్ హాస్పిటల్ లో ఐసీయూ లో చికిత్స పొందుతున్నాడు ఈ విషయంపై పైనాపిల్ కాలనీ, దారపాలెం గ్రామవాసులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆదివారం ఆ స్పీడ్ బ్రేకర్ ని తొలగించారు.

## మాధవధార కళింగ యూత్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు

### పెద్ద ఎత్తున్న రక్తదానం చేసిన గ్రామస్తులు

మాధవదార, నవంబర్, 10, ప్రభాతవార్త



సంఘ సేవకులు కీర్తిశేషులు సనపల సూర్యనారాయణ 18వ వర్ధంతి సందర్భంగా మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళ హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంప్ మరియు మెగా రక్తదాన శిబిరం 50వ వార్డ్ తెన్నేటి నగర్ పార్క్ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణమూర్తిని నీ ఘనంగా సత్కరించారు.ఈ ఉచిత మెడికల్ క్యాంపులో సుమారుగా 500 మంది కి పైగా రోగుల కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడంతో పాటు ఈసీజీ, 2డి ఏకో,బిపి,షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అదేవిధంగా ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించి సుమారుగా 50 మంది పాల్గొని రక్తదానం చేశారు. కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి మాట్లాడుతూ మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నంబాల ఈశ్వరరావు, అసోసియేషన్ వ్యవస్థాపకులు సనపల శ్రీకాంత్ మాట్లాడుతూ సంస్థ ప్రారంభం నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి సహాయంతో ఇటువంటి మంచి మెడికల్ క్యాంపు రక్తదాన శిబిరాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మురళి నగర్ వైశాకి స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షులు సనపల వరప్రసాద్, అసోసియేషన్ కార్యదర్శి తమ్మినేని వెంకటేష్,సనపల శ్రీకాంత్,సనపల వెంకట్రావు అన్నెపు రవి,పూజారి సురేష్, సనపల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనానికి తరలి వచ్చిన భక్తులు

ఆనందపురం, నవంబర్, 10, ప్రభాతవార్త



మండలంలోని వేములవలసలో ఉన్న జి ఎస్ ఎన్ ఫంక్షన్ హాలులో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక దీపోత్సవం, ద్వాదశ జ్యోతిర్లింగ దివ్య దర్శనం ఏర్పాటు చేసారు. ఈ మేరకు మండలంలోని వివిధ గ్రామాల భక్తులు వచ్చి దర్శించుకున్నారు. ఉదయం 4 గంటలు నుంచి 9 గంటలు వరకూ భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం 4 గంటలు నుంచి రాత్రి 9 వరకూ దీపారాధన కార్యక్రమం నిర్వహించారు.

## కృష్ణాదేవిపేటలో... అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



గొలుగొండ నవంబర్, 10, ప్రభాతవార్త

అటవీ శాఖ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాన్ని కృష్ణాదేవి పేట రేంజర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అమరులైన సాహ ఉద్యోగులకు నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. పర్యావరణ పరిరక్షణతో పాటు అటవీ సంపద కాపాడటమే లక్ష్యంగా అమరులైన సిబ్బంది పనిచేశారని రేంజ్ అధికారి కే శ్రీనివాసరావు అన్నారు. సుదీర్ఘమైన అటవీ ప్రాంతంలో త్యాగానికైనా వెనుకాడకుండా విధి నిర్వహణలో తలవంచకుండా పాటు పడ్డారన్నారు. నివాళులర్పించిన అనంతరం అమరవీరులకు జోహార్లు అంటూ స్లోగన్ పలికారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి వి సత్యనారాయణ, సెక్షన్ అధికారి రమణ బీట్., అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, ట్రైనింగ్ ఫర్, కలప డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత చదువులు చదవాలంటే శిక్షణ అవసరం: బోడపాటి

నక్కపల్లి, నవంబర్, 10, ప్రభాతవార్త



ఏ వ్యక్తి అయినా ఉన్నత చదువులు చదవాలంటే శిక్షణ అనేది చాలా అవసరం అని అలా శిక్షణ తీసుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం అవకాశం ఉంటదని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు అన్నారు విశాఖపట్నంలో ని ఆదివారం సాయంత్రం ఒక ప్రైవేట్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ ను ఆయన చేతులుగా మీదుగా ప్రారంభించారు. బోడపాటి శివదత్ మాట్లాడుతూ ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులకు ఇంటర్మీడియట్ తో పాటు ఐఏఎస్, జేఈఈ, నీట్ ,సిఎల్ఏటి ఫౌండేషన్ కోర్సులను అందిస్తున్న ఆ సంస్థను మంచి కోచింగ్ సెంటర్ గా కొనియాడారు, ఇన్స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ కందాల నర్దన, రాజేష్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగ ప్రశాంతి, జనసేన పార్టీ విశాఖపట్నం నార్త్ ఇంచార్జి ఉషాకిరణ్ పాల్గొన్నారు.

## గొలుగొండలో 'చదవడం మాకిష్టం'



గొలుగొండ నవంబర్, 10, ప్రభాతవార్త

గొలుగొండ శాఖ గ్రంథాలయంలో ఆదివారం స్థానిక విద్యార్థులతో గ్రంథాలయ అధికారి రాజబాబు చదవటం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం సెలవు కావడంతో విద్యార్థులు ఆటల్లో నిమగ్నం కాకుండా చదవడంపై ఇష్టాన్ని పెంచుకునేలా ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చరిత్రను తెలియజేసే కథల పుస్తకాలు, ఆహ్లాదాన్ని కలిగించే చిట్టి కథలు తోపాటు మరిన్ని విజ్ఞాన పుస్తకాలను విద్యార్థులకు అందించి చదివిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా స్పీకర్ అయ్యన్న సతీమణి పద్మావతి జన్మదిన వేడుకలు





నర్సీపట్నం నవంబర్, 10, ప్రభాతవార్త

స్పీకర్ అయ్యన్న సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .చింతకాయల పద్మావతి జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో కుటుంబ సభ్యులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.జన్మదినం సందర్భంగా ఉదయం నుంచే నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డ్ లలో మహిళలు అభిమానులు, పుష్పగుచ్చాలు, కేకులతో పద్మావతి కి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రంధాలయంలో 'చదవడం మాకిష్టం'

నర్సీపట్నం నవంబర్, 10, ప్రభాతవార్త



నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి దమయంతి పీ.దమయంతి ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలతో నీతి కథలు చదివించడం జరిగింది. ఈ కార్యక్రమంకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, డైట్ కళాశాల భీమిలి లెక్చరర్ గొట్టేటి రవి సందర్శించారు. పోటీ పరీక్షలకు చదువుతున్న యువతకు ఎలా ప్రిపేర్ కావాలో సూచనలు చేశారు. అనంతరం డైట్ కళాశాలలో తయారు చేస్తున్న క్విజ్ ప్రశ్నాపత్రాలను అందచేశారు. పిల్లలకు కూడా బాగా చదువుకోవాలని, గ్రంధాలయం వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం రవిను పాఠకులు, యువత మధ్య ఘనంగా సన్మాన కార్యక్రమంను గ్రంధాలయధికారిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు అపార్ట్మెంట్పై నుండి పడి యువతి మృతి

విశాఖ క్రైం, నవంబర్, 10, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు అపార్ట్మెంట్ 4వ అంతస్తు నుండి పడి యువతి మృతి చెందింది .. ఈ ఘటన పీఎంపాలెం పోలియోస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం జరిగింది .. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొమ్మాది ,శివశక్తి నగర్ ,ఎస్.వి.ఎస్ పయనీర్ కాజిల్ అపార్ట్మెంట్ లో జరాజనా గాయత్రి (23) తల్లిదండ్రులతో ఉంటుంది ..ఈమె బుల్లయ్య కాలేజీలో బీబీఏ ఫైనల్ ఇయర్ చదువుతోంది.. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం 8.30 గంట ఆమె కుమార్తె ప్రమాదవశాత్తూ పై నుండి కిందకు పడింది .. సెల్లార్ నుండి పెద్ద శబ్దం రావడాన్ని గమనించిన గాయత్రీ తల్లి ఉషారాణి హుటాహుటిన వెళ్లి చూసే సరికి తన కుమార్తె కిందకు పడిపోయినట్టు గుర్తించి. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే గాయత్రీ మృతి చెందినట్టు వైద్యులు వెల్లడించారు .. మృతురాలి తల్లి ఉషారాణి ఫిర్యాదు మేరకు పీఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసారు ..మృతురాలి తండ్రి మర్చంట్ నేవీలో పనిచేస్తున్నారు.

## ఈ రోడ్డుకు మోక్షమెప్పుడు?



లక్కవరపుకోట, నవంబరు 10 ప్రభాతవార్త

మండలంలోని గొల్జాం గ్రామంలోకి ప్రవేశించే ప్రధాన రహదారి గ్రామానికి కొంత దూరంలో ఎక్కువ శాతం కోతకు గురై చాలా ప్రమాదకరంగా మారింది. ఇది ఆర్.అండ్.బి పరిధిలోకి వస్తుంది. అయితే ప్రక్కనే ఉన్నా పంటకాలువలోని ప్రవాహం కారణంగా కోతకు గురైనప్పటికీ మూడు ఏళ్ళు పూర్తి కావస్తున్నా ఈ రెండేళ్లలో కురసిన వర్షాలకు ఈ రోడ్డు మరింత మరింత కోతకి గురైనా అధికారులు కేవలం తాత్కాలిక హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేసి చేతులు దులుపేసుకున్నారు. తప్పితే శాశ్వత పరిష్కారం దిశగా ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంపై గ్రామస్తులు అధికారులు నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వంలో చివరి రోజుల్లో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు రిటైనింగ్‌వాల్ కట్టేందుకు అధికారులు ప్రతిపాదనలు పెట్టినా ఇప్పటివరకు ఎటువంటి పనులు చేపట్టలేదు. ఇంకొంత మట్టి కోతకు గురైతే పూర్తిగా రోడ్డు తగిపోయి రాకపోకలు నిలిచి పోవడం ఖాయం. ఇప్పటికైనా పనులు చేపట్టి రిటైనింగ్ వాల్ కట్టి రోడ్డు మరమ్మతు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే ఈ రోడ్డు ఇరుకుగా ఉందని ఈ రోడ్డు వెడల్పు చేస్తే కొంత ఇబ్బంది ఉండదని రోడ్లను వెడల్పు చేయాలని సర్పంచ్ తూర్పాటి సంతోషమ్మ అధికారులను కోరుతున్నారు. త్వరితగతిన పనులు చేపడితే ప్రజలకు రాక పోకలకు ఇబ్బంది ఉండదని వైసిపి ప్రభుత్వంలో ఈ గ్రామాన్ని ఎవరూ పట్టించుకోలేదని కనీసం టీడీపీ ప్రభుత్వంలోనైనా మా గ్రామానకి మంచి జరిగితే ఆనందిస్తామన్నారు.

## వసతి గృహాల్లో సమస్యలు తెలుసుకునేందుకు పల్లె నిద్ర

గరుగుబిల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :



బీసీ బాలుర వసతి గృహాలతో పాటు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలను మరింత బలోపేతం చేసేందుకు జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిన పల్లెనిద్ర కార్యక్రమంను గరుగుబిల్లి, రావివలస, గ్రామాల్లో వసతి గృహాల్లో అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బి.సి బాలుర వసతి గృహంలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి ఓ.ప్రభాకరరావుతో పాటు ఆయా శాఖాధికారులు బస చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో అమలు చేస్తున్న మెనూను పరిశీలించడంతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, మరుగుదొడ్లు తదితర వాటిని పరిశీలించారు. అదేవిధంగా పల్లెనిద్ర కార్యక్రమం అనంతరం గ్రామంలోని ఆయా వీధులలో సమస్యలు తెలుసుకునేందుకు అధికారులు పర్యటించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు పరిశీలించడంతో పాటు రక్షిత మంచినీటి పథకం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంఆ మండల ప్రత్యేక అధికారి ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామంలో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్లాస్టిక కవర్లను నిషేధించడం జరిగిందని ఇప్పుడు ఉన్న మేరకు తక్షణమే వాడకం పూర్తి చేయాలని ఇకపై ఏ షాపులోనైనా ప్లాస్టిక్ కవర్లు దొరికితే వెయ్యి రూపాయలు అపరాధం విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకరరావు, రఘు రాంప్రసాద్, హాస్టల్ వార్డెన్ నేరడుబిల్లి శ్రీనివాసరావు, ఉపాది హామీ పథకం ఏపివో మంల గౌరీనాథ్, వెలుగు క్లస్టర కోఆర్డినేటర్ చందాన తిరుపతిరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాంంశెట్టి కీర్తి, సచివాలయ సిబ్బంది, పూడి మన్మధరావు, వెలుగు వివోఏ ఇజ్జురోతు గౌరీ, ఇజ్జురోతు తాతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలమాంబ జాతర తేదీలు ఖరారు

మక్కువ, నవంబరు 10 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత శంబర పోలమాంబ అమ్మవారి జాతర జనవరి 27,28,29 తేదీలలో జరపనున్నట్లు ఆలయ ఈవో వి.వి. సూర్యనారాయణ వెల్లడించారు. ఆదివారం అమ్మవారి చదురు గుడిలో గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. గ్రామ పెద్దలు అందరి సమక్షంలో జాతరకు సంబందించిన తేదీలను నిర్ణయించారు. మొత్తం జాతర పది వారాలు జరిగే జాతర ఘనంగా నిర్వహించాలని అందుకోసం అందరూ సహకరించాలని తో గ్రామ పెద్దలను కోరారు. మారు జాతర ఫిబ్రవరి 4వ తేదీన జరపనున్నట్లు అలాగే ఏప్రిల్ ఒకటవత ఏదీన చండీ హోమం మహా అన్నదాన కార్యక్రమంతో పది వారాల జాతర ముగింపు చేస్తున్నట్లు ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ దాలినాయుడు, మావుడి మాజీ సర్పంచ్ ఎ.తిరుపతిరావు, స్థానిక ఉప సర్పంచ్ ఎ.వెంకటరమణ, ఎంపిటిసి సభ్యుడు పోలినాయుడు తదతరులు పాల్గొన్నారు.

## సభ్యత్వాలతో ప్రతి ఒక్కరికీ పార్టీ అండ లబిస్తుంది



చీపురుపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను తీసుకోవడం వల్ల ప్రతీ ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని తెలుగుదేశంపార్టీ టౌన్ పార్టీ అద్యక్షుడు గవిడి నాగరాజు అన్నారు. ఆదివారం చీపురుపల్లి విజయ కాలనీలో బూత్ సెంటర్ 142,143 పోలింగ్ బూత్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ అండదండలతో పాటు ప్రమాద బీమా కూడా వర్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా సుమారు 120 సభ్యత్వాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శనపతి శంకరరావు, నాగులపల్లి నారాయణరావు, రౌతు కనకరాజు, పిన్నింటి వివేక్, కోల రాకేష్, చిలుకూరు శేఖర్, శానపతి శ్రీనివాస్, శానపతి కనకరాజు, పేకాపు సాయి, సుదీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటవీ అమరవీరులకు ఘనంగా నివాళులు

కురుపాం, నవంబరు 10 ప్రభాతవార్త



అటవీశాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు విడిచిపెట్టిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం కురుపాం ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ నీలకంఠం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఫారెస్టు కార్యాలయం నుంచి మెయిన్‌రోడ్డు వరకు ర్యాలీగా వెళ్ళి అమరవీరులకు జోహోర్లు చెబుతూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ సూర్యప్రకాష్, బీటు ఆఫీసర్ అసిస్టెంట్ బీటు ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త సర్కార్‌లో పాత బ్రాండ్లు పాతరేట్లు : గొంప ఫైర్



సాలూరు, నవంబరు 10 ప్రభాతవార్త

కొత్త ృరభుత్వం మద్యం ధర తగ్గించి అలాగే మంచి బ్రాండ్లు అందిస్తామని హామీ ఇచ్చి ప్రైవేటు వైన్‌షాపులు ఏర్పాటు చేసి పాత బ్రాండ్లు పాత రేట్లు ఉండటంతో రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాషరావు కూటమి ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం తమని మోసం చేసిందని, ఇప్పుడు కూటమి సర్కార్‌పై కొండంత ఆశలు పెట్టుకున్న మందుబాబులు ఆశలు గల్లంతై లబోదిబో ముంటన్నారన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వం వైన్‌షాపులో ఉన్న చీప్ లిక్కర్ కన్న ఇప్పుడున్న ప్రైవేటు మద్యం దుకాణాలలో 99 చీఫ్ లిక్కర్ ఇంకా నాసిరకంగా ఉందని దాని కన్న పురుగుల మందు నయమని విమర్శించారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో నాసిరకం మందుతో ప్రాణాలు తీస్తున్నారని డంకా బజాయించిన ప్రజా ప్రతినిధులు ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అలాగే ప్రిమియం బ్రాండ్లు అందుబాటులోకి తేవాలని మద్యం రేట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే నియోజకవర్గంలో మద్యం బెల్ట్‌షాపులు తల్లి పిల్ల అనుబందంలా పుట్టగొడ్డుగుల్లా పెరిగాయిన దీనిపై ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉపాధి నిధులతో గ్రామీణ రహదారులకు మహర్దశ

గరివిడి, నవంబరు 10 ప్రభాతవార్త :



ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామీణ రహదారులకు మహర్ధశ పట్టింది అన్ని గ్రామాల్లో సిసి రహదారుల నిర్మాణంతో పల్లెలు రూపురేఖలు మారుతున్నాయి. రహదారుల నిర్మాణంతో పల్లెల్లో కొత్త సొగసులు రూపుదిద్దుకుంటున్నాయి. ప్రతి పంచాయతీలోనూ రహదారుల నిర్మాణమే ధ్యేయంగా పాలక, అధికారులు, ముందుడుగు వేస్తుండటం అభినందనీయమన్నారు. మండలంలోని ఎం.దుగ్గివలస గ్రామంలో తారు రోడ్డు నుంచి గ్రామ అంగన్వాడీ కేంద్రం వరకు ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన 11 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఈ రహదారి నిర్మాణ పనులను మాజీ ఎంపిపి పైల బలరాం పర్యవేక్షించగా బాస్కరరావు, డి.రమేష్, సంబందిత అధికారులు పనులు పరిశీలించారు. కాగా మండలంలోని అన్ని పంచాయతీలోనూ ఉపాధి నిధులతో పనుల చురుకుగా సాగడం అభివృద్ధికి చిరునామాగా పల్లెలు నిలుస్తున్నాయని పేర్కొనక తప్పదు.

## శుభాకాంక్షలు తెలిపిన వబ్బిన



శృంగవరపుకోట, నవంబరు 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు వెల్ఫేరు, అండ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన పాలవలస యశస్వికు ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో వబ్బిన యశస్వెను కలిసి స్వీట్స్ తినిపించి పుష్పగుచ్చం అందజేసి శుబాకాంక్షలు తెలియజేశారు. ఇంకా నియోజకవర్గంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు యశస్వికు శుభాకాంక్షలు తెలిపారు.

## 104 ఉద్యోగుల నిరసన

పార్వతీపురం, నవంబరు 10 ప్రభాతవార్త




104 ఉదో ్యగులు యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ 16 సంవత్సరాలు నుంచి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కరోనా కష్ట కాలంలో ఎన్నో ప్రకృతి విపత్తులలో వచ్చిన సమయంలో కూడా మేము ఇబ్బందులు పడిన ప్రజలకు మెరుగైన సేవలు అందించాం. మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. డిమాండ్లలో ముఖ్యమైనవి 104 వాహనాలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలని, తద్వారా తక్కువ ఖర్చుతో కేవలం యాభై వేలు రూపాయలతో ఈ సర్వీసులను ఇర్వహించవచ్చున్నారు. అలాగే 104 సర్వీసులో పని చేస్తున్న డిఎస్సీ ఆర్వోఆర్ ద్వారా నియమించి సుదర్ఘీకంగా సేవలందిస్తున్న 320మంది సీఇయర్ డ్రైవర్లకను ఇతర వైద్య శాఖలలో కాంట్రాక్టు పద్దతిలో నియమించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు శ్లాబ్ అమలు చేయాలని, 2020లో విదుల్లో చేరిన డ్రైవర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగులకు భద్రత కల్పించి జివో నెంబర్ ఏడు ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగుల యూనియన్ జిల్లా అద్యక్ష, కార్యదర్శులు డర్రు ఆనందరావు, చప్పా ప్రసాదరావు, దుర్గాప్రసాద్, 104 సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిరాణా షాపులో అగ్నిప్రమాదం పదిలక్షల ఆస్తినష్టం

గరుగుబిల్లి, నవంబరు 10 ప్రభాతవార్త

మండలంలోని పెదగుడబలో పత్తిగోల రమేష్ కిరణాషాపులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కిరాణా షాప్‌కి వెళుతున్న విద్యుత్ సప్ల తొలగించడానికి కరెంటు పోల ఎక్కిన దర్మ అనే యువకుడుకు కరెంట్ షాక్ తగలడంతో పోల్ నుంచి కింద పడి అపస్మారక స్థితిలో దర్మ వెళ్ళాడు. దీంతో దర్మను ఆసుపరతికి తరలించారు. కిరాణాషాపులో మంటలు చెలరేగడంతో పది లక్షల వరకు ఆస్తినష్టం జరిగి ఉంటుందని అధికారులు అంచన వేశారు.

## హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి కోసం పోరాడాలి

చీపురుపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త



హిందూ దేవాలయాల స్వయం ప్రిప్త కోసం ప్రతి హిందువు పోరాటం చేయాలని ఈ మేరకు 2025 జనవరి 5న విజయవాడలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని ఆదివారం హైందవ శంకరావం బహిరంగ సభ సన్నాహక సమావేశం చీపురుపల్లి శాఖ తీర్మానించింది. దీనికి సంబందించిన సన్నాహక సమావేశం చీపురుపల్లి ఖండ స్థానిక ఆర్య సమాజంలో నిర్వహించడం జరిగింది. మన దేవాలయాల సంరక్షణ కోసం ప్రభుత్వ పాలన నుంచి దేవాలయాలు హిందువులు నిర్వహించుకునే స్వయం ప్రతిపత్తి కోసం ప్రతి హిందువు హైందవ శంఖారావసభకు తరలిరావాలని ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రాంత దర్మ ప్రసార సంయోజిక్ పొగిరి సూర్యనారాయణ పిలుపునిచ్చారు. విజయనగరం విబాగ్ వ్యవస్థాపక ప్రముఖ్ శివప్రసాద్, జిల్లా కార్యవాహ ఎం.రమణ, చీపురుపల్లి ఖండ కార్యవాహ వి.సతీష్‌కుమార్, జీసహ కన్వీనర్ కె.శ్రీనివాసరావు, దర్మ ప్రచార కార్యకర్త శంకరరావు తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాలలో దేవాలయ దర్మదాయశాఖలో పని చేస్తునన అన్యమత ఉద్యోగులు తొలగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దేవాలయాన్నింటినీ పూజా ప్రసాద కైంకర్య సేవలను అత్యంత భక్తి శ్రద్ధలతో నాణ్యతతో నిర్వహించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు హిందూ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గాయపడ్డ ఏకలవ్య పాఠశాల విద్యార్థులు



మక్కువ, నవంబరు 10 ప్రభాతవార్త

అనస భద్ర ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. డోకిశీల వసి గృహంలో వీరంతా ఉంటున్నారని పదోతరగతి చదువుతున్న రామకృష్ణ బట్టల ఆరేస్తుండగా పడిపసోయినట్లు మరో విద్యార్థి సంతోష్ సుశాంత్‌కు తెలిపారు. దీంతో రామకృష్ణ వెతికే పనిలో ఉన్న ఇద్దరు విద్యార్థులు వసతి గృహ ఉద్యోగ మోటారు వహానం వ్యక్తి ప్రమేయం లేకుండా ఈసుకుని వెళ్ళారు. దీసుకుని వెతికే క్రమంలో బైకు ప్రమాదానికి గురై ఇరువురు గాయపడ్డారు. దీంతో ముగ్గురిని పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి విశాఖ కేజీహెచ్‌కు ఒక విద్యార్థిని తరలించారు. విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## వీరబ్రహ్మంగారి ఆలయంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



నెల్లిమర్ల, నవంబరు 10 ప్రభాతవార్త

స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జామికి చెందిన వేమన వీరభద్రస్వామి దంపతులు , వేమన బ్రహ్మం లు సమకూర్చిన 150 దుప్పట్లను పేదలకు పంపిణీ చేశారు.ఆలయ కమిటి పెద్దలు కర్రి రామాచారి, కొండపల్లి రమణల ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వీరభద్రస్వామి దంపతులుతో పాటు ఎయిమ్ విద్యా సంస్థల అధినేత కడగల ఆనంద్‌కుమార్, ఆరోవార్డు కౌన్సిలర్ లెంక హైమావతి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. అంతకు ముందు మహిళా భక్తులతో ఆలయంలో ఉదయం నుంచి 9 నుంచి 12 గంటల వరకు భగవద్గీత 18 అధ్యాయాలు పారాయణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రతినిధులు కర్రి రామాచారి, కొండపల్లి రమణలతో పాటు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## పురుగులు మందు తాగి వ్యక్తి మృతి

లక్కవరపుకోట, నవంబరు 10 ప్రభాతవార్త

మండలంలోని కల్లపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి సత్యం (59) పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్.ఐ నవీన్ పడాల్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మృతుడు సత్యం గత కొంతకాలంగా విపరీతమైన కీళ్ల నొప్పులతో బాధపడుతున్నాడని, కదల్లేని పరిస్థితిలో ఉండి ఆ బాధలు తాళలేక పురుగులు మందు తీఉకున్న మృతుని కుమారుడు సతీష్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 108 వాహనంలో ఎస్.కోట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికత్స అందించినా లాబం లేకపోయిందని తెలిపారు. పోస్టుమార్టం కోసం ఎస్.కోట ఆసుపత్రికి పంపినట్లు చెప్పారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## వైకాపా నుంచి టీడీపీలోకి చేరిన ఇరవై కుటుంబాలు

విజయనగరం, నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిది



గజపతినగరం నియోజకవర్గంలోని గంట్యాడ మండలం నరవ గ్రామానిక చెందిన ఇరవై కుటుంబాలు వారు ఆదివారం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి మంత్రి టీడీపీ కండువాలు సాదరంగా ఆహ్వానించారు. గతంలోను ఇదే గ్రామంలో పెద్దఎత్తున వైసిపి నుంచి టీడీపీలోకి చేరికలు జరిగాయి. నూతనంగా పార్టీలో చేరిన వారు స్థానికంగా ఉన్న పార్టీ శ్రేణులతో కలిసి ఐక్యంగా పని చేయాలని మంత్రి కొండపల్లి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి బాస్కరనాయుడు, మాజీ సర్పంచ్ సుంకర రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలోకి ఏఎంసి మాజీ చైర్మన్లు

విజయనగరం, నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి

ఏంసి మాజీ చైర్మన్, వైసిపి మండల అద్యక్షుడు జమ్ము శ్రీను, ఆయన కుమార్తె ఏఎంసి మాజీ చైర్‌పర్సన్, వైసిసి మండల మహిళాధ్యక్షురాలు జమ్ము శశిబార్గవి ఆ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. తన స్వగృహంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంల ఆయన మాట్లాడారు. 30 ఏళ్ళ తన రాజకీయ ప్రస్థానంలో కార్యకర్త స్థాయి నుంచి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పని చేసినప్పటికీ తనకు అండగా నిలిచే ప్రజలకు ఏ మాత్రం న్యాయం చేయలేకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, తన కుమార్తెకు పార్టీలో పదవులు బాద్యతలు అప్పగించారే తప్ప పూర్తిస్థాయిలో స్వేచ్ఛను ఇవ్వలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పూర్వం నుంచి మెగా కుటుంబం అభిమానిగా పవన్ పార్టీలో చేస్తున్నట్లు చెప్పారు. పవన్ కల్యాణ్ ప్రతిపక్షలోను, అధికారపక్షంలోనూ ఉన్నప్పుడు ఒకే విధంగా స్పందిస్తున్నారన్నారు. అదే పద్దతిలో జనసేన పార్టీలో కూడా పని చేస్తానని పేర్కొన్నారు. తొందరలో జనసేన పార్టీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు.

## ఓటర్ల నమోదు కేంద్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి

నెల్లిమర్ల,నవంబరు 10 ప్రభాతవార్త



ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజలు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని నెల్లిమర్ల నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, ఫారెస్ట్ సెటిల్‌మెంటు ఆఫీసర్ నూకరాజు సూచించారు. ఓటర్ల నమోదు, జాబితాలో సవరణలు, అభ్యంతరాల స్వీకరణకు సంబంధించి మండలంలోని 70 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఆదివారం కూడా బిఎల్ఓల ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపెయినింగ్ కార్యక్రమం జరిగింది.ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్ నం.21,22 ల పరిధికి సంబంధించిన కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని 27,28,29,30,36,37 కేంద్రాలను ఆయన పరిశీలించారు. బిఎల్ఓలకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రాలు ఈ నెల 23,24 తేదీల్లో కూడా కొనసాగుతాయని అన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన యువకులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాత, జాతీయ అవార్డు గ్రహీత దుర్గాప్రసాద్‌కు ఘన సత్కారం

నెల్లిమర్ల,నవంబరు 10 ప్రభాతవార్త



రక్తదాత, రక్త దాన శిబిరాల నిర్వాహకుడు, ప్యాన్ ఇండియా ఎన్‌జిఓ జాతీయ అవార్డు గ్రహీత నెల్లిమర్ల నగర పంచాయితీ జరజాపుపేటకు చెందిన సాధన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్ దంపతులకు ఆదివారం ఘన సత్కారం జరిగింది.విజయనగరంలోని కణపాకలోని యూత్ హాస్టల్‌లో ఆదివారం మాతృభూమి సేవా సంఘం, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని సుమారు 30 స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ప్రతినిదులు దుర్గా ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. దుర్గా ప్రసాద్ జాతీయ అవార్డు సాధించడంతో పాటు ఇటీవల 64 వ సారి రక్తదానం చేసిన సంగతి తెలిసిందే.ఈ కార్యక్రమానికి జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు ,లోక సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ కేసలి అప్పారావు ముఖ్య అతిధులుగా హాజరై దుర్గా ప్రసాద్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు ఇప్పలవలస గోపి, పసుమర్తి వెంకటరమణ, ఆర్.దుర్గాప్రసాద్, ఎం.మోహనరావు, పుల్లే మణికంఠ స్వామి, పోలుబోతు నారాయణరావు,లక్ష్మి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం : రాజయోగిని బి.కె అన్నపూర్ణ

నెల్లిమర్ల,నవంబరు 10 ప్రభాతవార్త



ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం సాగించవచ్చని ప్రజాపతి బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ సేవా కేంద్రాల ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్ రాజయోగిని బి.కె.అన్నపూర్ణ అన్నారు. నెల్లిమర్లలోని బృందావన్ వ్యాలీలో బ్రహ్మకుమారీస్ ఉమ్మడి విజయనరగం జిల్లాల కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఉమ్మడి జిల్లాలోని బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రాల నుంచి 1500 మందికి పైగా బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడుతూ మనిషిలో ఒత్తిడి, అశాంతి, దు:ఖం, మానసిక, శారీరక రుగ్మతలు దూరంగా కావాలంటే రోజూ ఆధ్యాత్మిక జ్ఞానం వినాలని, సహజ రాజయోగా మెడిటేషన్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారి సేవా కేం ద్రాల ఇన్‌చార్జ్‌లు డాక్టర్ బికె సరస్వతి, బి.కె రత్న, బికె శాంతి, బికె లత ఉమ్మడి విజయనగరం జిల్లా నలుమూలల నుంచి బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు

## కొండపేట శివాలయానికి రూ.2.50లక్షల వెండి ఆభరణ వితరణ



నెల్లిమర్ల, నవంబరు 10 ప్రభాతవార్త

నగరపంచాయితీ పరిధిలోని కొండపేటలోని మాంగల్యగౌరీ సమేత చంద్రమౌళీశ్వర పంచాయతన దేవాలయానికి అదే గ్రామానికి చెందిన భక్తులు మజ్జి ప్రసాదరావు, జానకి దంపతులతో పాటు ఆయన అన్నదమ్ములు తమ తల్లిదండ్రులు స్వర్గీయ మజ్జి పోలమ్మ, సూర్యనారాయణల జ్ఞాపకార్థం సుమారు 2.50 లక్షల రూపాయిల విలువ గల వెండి నాగాభరణాన్ని ఆదివారం వితరణగా అందజేశారు. గతంలో కూడా వీరు ఆలయ నిర్మాణానికి 50వేలు రూపాయిలు వితరణగా అందజేసినట్లు అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాదరావు, జానకి దంపతులను , వారి కుటుంబీకులను ఆలయ నిర్వహణ కమిటి ప్రతినిధులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ సమన్వయకర్తగా డాక్టర్ చిత్ర దుర్గాప్రసాద్ నియామకం

గజపతినగరం, నవంబరు 10 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ గజపతినగరం నియోజకవర్గ సమన్వయకర్తగా డాక్టర్ చిత్ర దుర్గాప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు పిసిసి అద్యక్షురాలు వైఎస్ షర్మిల ఈయనకు నియామక పత్రం అందజేశారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన డాక్టర్ దుర్గాప్రసాద్ గత పది సంవత్సరాలుగా గజపతినగరంలో నివాసం ఏర్పరుచుకుని ఈ ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాప్రసాద్ విలేకర్లతో మాట్లాడారు. తన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఈ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. పిసిసి అద్యక్షురాలు వైఎస్ షర్మిళ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని అన్నారు. నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తానని అన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి కృషి చేసిన ఏకైక పార్టీ టీడీపీ

**ఆముదాలవలస, నవంబర్ 10 ప్రభాతవార్త**



కార్యకర్తల సంక్షేమానికి కృషి చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశమేనని మండల టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకునేది టీడీపీ పార్టీ అని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకునేది టీడీపీ పార్టీ అని చంద్రశేఖర్ అన్నారు. టీడీపీ సభ్యత్వం రూ.100లు తీసుకుంటే రూ.5లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని వివరించారు. టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, అందరూ టీడీపీ సభ్యత్వం తీసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.

## విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5న హైందవ శంఖారావం




**ఆముదాలవలస, నవంబర్ 10 ప్రభాతవార్త:**

హైందవ శంఖారావం బహిరంగ సభను ఉద్దేశించి శ్రీకాకుళం నగరంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో బహిరంగ సభకు సంబంధించి కరపత్రం ఆవిష్కరణ మరియు నగర నిర్వహణ సమితి పెద్దలు ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పెద్దలు పారానంది వెంకటరమణమూర్తి తీసుకోవల్సిన జాగ్రత్తలు, కార్యకర్తలను కార్యోన్ముఖులు చేశారు. జిల్లా అధ్యక్షులు ఆనందరావు ప్రసంగిస్తూ విజయవంతం చేయడం కోసం నగర నిర్వహణ సమితి ఏర్పాటు చేసి వాళ్లకి దిశ నిర్దేశం చేశారు. జిల్లా కార్యదర్శి శ్రీరంగం మధుసూదన్ మాట్లాడుతూ హైందవ శంఖారాం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, లక్ష్యం వివరించారు. ఈ కార్యక్రమంలో నగర కన్వీనర్ చమిడిపల్లి పాపారావు, సహకన్వీనర్లు వడ్డి వెంకటేశ్వరరావు, ఆశి ఉమామహేశ్వరరెడ్డి, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఏఈఓల కార్యవర్గం ఎన్నిక

**ఆముదాలవలస, నవంబర్ 10 ప్రభాతవార్త**



శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ) జిల్లా కార్యవర్గ ఎన్నిక జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలో జిల్లా అధ్యక్షుడిగా జె.ఎరుకనాయుడు, జిల్లా కార్యదర్శిగా పొన్నాడ రమేష్, జిల్లా కోశాధికారిగా టి.భారతి, జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వ్యవసాయ విస్తరణ అధికారుల యొక్క సమస్యల పట్ల పోరాడి సభ్యులకు తగు న్యాయం చేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది.

## సుడా చైర్మన్ నియామకంతో కొత్తూరు జన సైనికుల్లో నూతనోత్సాహం

**కొత్తూరు, నవంబర్ 10 ప్రభాతవార్త**



ఇటీవల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టుల నియామకంలో భాగంగా పాతపట్నం నియోజకవర్గం ఎల్ఎన్‌పేట మండలానికి చెందిన ప్రముఖ జనసేనపార్టీ నాయకురాలు కొరికాన భవాని భర్త కొరికాన రవికుమార్‌కు శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ నియామక బాధ్యతలు అప్పగించిన విషయం పాఠకులకు తెల్సిందే. ఈ నేపథ్యంలో విషయాన్ని తెలుసుకున్న కొత్తూరు మండల జనసైనికులు ఆదివారం కేక్ కట్ చేసి కొరికాన రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కొరికాన రవికుమార్‌కు సముచిత స్థానం కల్పించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పెద్దఎత్తున జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓంద్రుజోలలో బ్రహ్మాస్త్రం తయారీ విధానం,ఉపయోగాలపై రైతులకు అవగాహన

**కొత్తూరు, నవంబర్ 10 ప్రభాతవార్త**



కొత్తూరు డివిజన్ పరిధిలోని కొత్తూరు మండలం లబ్బ యూనిట్ ఓంద్రుజోల గ్రామంలో ఆదివారం పలువురు రైతులతో ఐదు రకాలైన ఆకులు (వేప, జామ, సీతాఫలం, మునిడి, బొప్పాయి) తీసుకుని బ్రహ్మాస్త్రం తయారు చేసినట్లు యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవిందరావు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ సందర్భంగా కషాయం ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా కాండం తొలిచే పురుగు, కాయ తొలిచే పరుగులను సమర్థవంతంగా నిర్మూలిస్తుందని లబ్బ యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవిందరావు రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో లబ్బ యూనిట్ ఇన్‌చార్జ్ కె.గోవిందరావు, ఐసిఆర్‌పి ఆనందరావుతో సహా పలువురు రైతులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 350 మంది రోగులకు ఉచిత వైద్యపరీక్షలు

**కోటబొమ్మాళి, నవంబర్ 10 ప్రభాతవార్త**

మండలం కొత్తపల్లి గ్రామంలో గల ఎస్‌విఎం పాఠశాలలో ఆదివారం జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ, పూర్ణచంద్రరావు, వినయ్‌లు 350 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అందులో 50 మందికి మెరుగైన వైద్యం కోసం రాగోలు జెమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. మిగిలిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రతినిధి శిమ్మ సింహాచలం, పాఠశాల కరస్పాండెంట్ నౌపడ రామారావు, డైరెక్టర్ దుబ్బ శివాజీనాయులు, సలహాదారుడు నౌపడ సింహాచలం, ఆసుపత్రి ఏరియా మేనేజర్ అప ్పన్నలు పాల్గొన్నారు.




## విలేకరి రమణకు పరామర్శించిన మాజీ మంత్రి సీదిరి



**కోటబొమ్మాళి, నవంబర్ 10 ప్రభాతవార్త**

సీనియర్ పాత్రికేయులు తలగాపు వెంకటరమణ భార్య ఝాన్సీ ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ మంత్రి పలాసకు చెందిన డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా ఝాన్సీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. విలేకరి రమణకు ఓదార్చి భార్య మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, వైకాపా సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, కాళ్ల సంజీవరావు, గుంట సోమేశ్వరరావు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రముఖ వైద్యులు బలగ మురళి పాత్రికేయులు వెంకటరమణకు పరామర్శించారు.

## మకరాంపురం జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం

**కంచిలి, నవంబర్ 10 ప్రభాతవార్త**



కంచిలి మండలం మకరాంపురం జంక్షన్ జాతీయ రహదారిపై ఆదివారం సంత జరుగుతున్న తరుణంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భారీబడి గ్రామానికి చెందిన గురునరసింహ (56) రోడ్డు దాటుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం అతన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతను అక్కడకక్కడే మృతి చెందారు. కంచిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక నవమి పూజలు



**కంచిలి, నవంబర్ 10 ప్రభాతవార్త**

కంచిలి పట్టణ కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం నవమి పూజలు ఘనంగా జరుపబడ్డాయి. కార్తీకమాస పర్వదినంలో భాగంగా నవమి సందర్భంగా ఆదివారం మకరాంపురం గ్రామం వద్ద కాళికామాత దేవాలయం ప్రాంగణంలో ఉసిరిచెట్టు వద్ద నవమి పూజలు వైశ్య సంఘం కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైశ్యుల కులదేవత కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పూజలు చేశారు. తర్వాత పురాణ శాస్త్రాల ప్రకారం ఉసిరి చెట్టుకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహిళలు ఉసిరి చెట్టుకు దీపాలంకరణలు చేస్తూ విష్ణు సహస్ర నామాలు పఠించారు. అనంతరం వైశ్య కుటుంబ సభ్యులంతా ఆలయ ప్రాంగణంలో కార్తీక వనభోజనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైశ్య కుటుంబ సభ్యులంతా పాల్గొన్నారు.

## మక్కిడి పోలమ్మ ఆలయం వద్ద లక్ష దీపారాధన

**సీతంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త**

సీతంపేట మండలం పులుపుటి వద్ద వెలసిన ముక్కుడు పోలమ్మ ఆలయం వద్ద లక్ష దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది ముక్కుడు పోలమ్మ అమ్మవారి కమిటీ ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం సాయంకాలం లక్ష దీపారాధన కార్యక్రమం నిర్వహించగా పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చారు. దీపారాధనకు అవసరమైన ఏర్పాట్లును కమిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూర్మారావు, తోట ముఖలింగం, వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక




**సీతంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త**

ఏజెన్సీ ఆదివాసి జేఏసీ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం స్థానిక సామాజిక భవనంలో గౌరవ జేఏసీ చైర్మన్ కె.ధర్మారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. వీరలో జేఏసీ అధ్యక్షులుగా బిడ్డక శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా రామస్వామి, ఉపాధ్యక్షులుగా సవర సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా సవర చిరంజీవులు, ఉపకార్యదర్శిగా నిమ్మక తిరుపతిరావు, సహాయ కార్యదర్శిగా సవర లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు కమిటీ కార్యదర్శులుగా తిరుమలరావు, చంటి, గంగారావు, లక్ష్మణరావు, గణేష్ ఎన్నుకోగా కోశాధికారిగా సూరిబాబు, జమరాజు, మోహన్‌పాల్, ఉమామహేశ్వరరావు, అధ్యయి సింహాచలం, ధర్మారావు, ఆదిలక్ష్మి, ఆనందరావు, కాంతారావులను ఎన్నుకున్నారు. వీరంతా జీవో నెంబర్ 3 అమలు ప్రత్యేక డీఎస్సీ వంటి అంశాలపై ప్రధానంగా పోరాడవల్సిన అవసరం ఉంటుందన్నారు.

## ఎస్సై సేవలు అమోఘం



**రేగిడి, నవంబర్ 10 ప్రభాతవార్త**

రాజాం పాలకొండ ప్రధాన రహదారిలో ఉంగరాడ మెట్ట వద్ద రోడ్డు గోతులమయం కావడంతో వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్న విషయం చూసి ఈ ప్రమాదాలకు గురి అవుతున్న విషయం చూసి ఈ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఎస్సై నీలావతి గుంతలను దృష్టిలో ఉంచుకుని ఎస్సై నీలావతి గుంతలను జేసీబీతో కప్పిస్తున్నారు. ఇది చూసిన ప్రయాణీకులు ప్రమాదాలు గురి కాకుండా గుంతలు కప్పించడం ఎస్సై సేవలు అమోఘమని కొనియాడుతున్నారు. ఎస్సై నీలావతితో పాటు ఏఎస్సై రాజారావు సిబ్బంది ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త



## బైక్ దొంగను అరెస్ట్ చేసిన ఇచ్ఛాపురం టౌన్ పోలీసులు

### -మొత్తం 5 ద్విచక్ర వాహనాలు రికవరీ



**ఇచ్ఛాపురం, నవంబర్ 10 ప్రభాతవార్త**

వరుస బైక్ చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర బైక్‌ల దొంగను అరెస్ట్ చేసినట్లు టౌన్ ఎస్సై ఈర్ల చిన్నంనాయుడు చెప్పారు. ఆదివారం మధ్యాహ్నం ఒరిస్సా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన కిరణ్ కుమార్ జన (లిట్టు), అనే వ్యక్తిని స్మైడ్రాప్ జంక్షన్ వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి నాలుగు మోటార్ సైకిళ్లను దొంగతనం కేసుల్లో నమోదు కాబడి ఉన్నవి. అలాగే కంచిలిలో ఢిల్లీరావు వద్ద ఉంచిన ఒక మోటర్‌సైకిల్‌ను మొత్తం 5 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇచ్ఛాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌కి సంబంధించి రెండు మోటార్ సైకిళ్లు, బరంపురం టౌన్‌కి సంబంధి మూడు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## మండలంలో ముమ్మరంగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు



**కొత్తూరు, నవంబర్ 10 ప్రభాతవార్త**

పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండలం లో స్థానిక తెలుగుదేశం నేత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావు ఆధ్వర్యంలో ముమ్మరంగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతున్నాయి. సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం కర్లమ్మ ఆర్అండ్ఆర్ కాలనీలో స్థానిక సర్పంచ్ పుచ్చ అప్పారావు, మెట్టూరు బిట్ 1 పంచాయతీ సర్పంచ్ అదపాకల శంకరరావుల సమక్షంలో నమోదు జరిగింది. అలాగే మెట్టూరు బిట్ 2 టీడీపీ నాయకులు పెదకోట ఆదినారాయణ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ కార్యక్రమం జరిగినట్లు లోతుగెడ్డ టీమ్ సభ్యులు తెలియజేశారు. తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెదేపా నేత, మండల ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు వెంట కర్లమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, సర్పంచ్‌లు అదపాకల శంకరరావు, పుచ్చ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముఖలింగేశ్వరస్వామిని దర్శించుకున్న కలెక్టర్

**జలుమూరు, నవంబర్ 10 ప్రభాతవార్త**



దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖ లింగేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ దంపతులు శనివారం దర్శించుకున్నట్లు ఆలయ ఈఓ ప్రభాకం రావు తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ దంపతులను ఆలయ పురోహితులు, ఈఓ ప్రభాకరరావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారి పేరు మీదుగా గోత్రనామాలు చదివి పసుపు, కుంకుమ, పూలుతో పూజలు చేశారు. కలెక్టర్‌కు ఆలయ ప్రతిష్టను పురోహితులు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తమన్న సతీష్, పురోహితులు, సచివాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మండల సమావేశానికి అధికారులు గైర్హాజరు

### నిరాశతో వెనుదిరిగిన సర్పంచ్‌లు

**సీతంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త**

సీతంపేట మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడంతో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నిరసన తెలియజేస్తూ సమావేశం బాయ్‌కట్ చేశారు. ఆదివారం స్థానిక వైటీసీ సమావేశ మందిరంలో ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 53 పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తమ పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను ప్రస్తావించడానికి సమావేశానికి హాజరయ్యారు. అయితే సమావేశానికి కీలక శాఖలకు చెందిన అధికారులు ఎవరు హాజరు కాలేదు. ఎంపీడీఓ గీతాంజలి సెలవు పెట్టడంతో ఈఓపిఆర్‌డి కె.సత్యం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అయితే సమావేశానికి అధికారులు రాకపోవడం తాము సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ఇలాంటి సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేశారని తమ సమయాన్ని వృధా చేసి ఇలాంటి మండల సమావేశాలు ఏర్పాటు చేయడం సర్పంచ్‌లను అవమానించడమే అవుతుందని పలువురు సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడచిన మూడున్నర సంవత్సరాలుగా తాము పంచాయతీల్లో ఏ పని చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నామని, కనీసం మండల సమావేశంలోనైనా తమ సమస ్యలను తెలియజేసుకోవడానికి అవకాశం లేకుండా పోతుందని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తూ సమావేశాన్ని బహిష్కరించారు. దీంతో చేసేది ఏమీ లేక సమావేశం ముగించేయడంతో సర్పంచ్‌లు నిరాశతో వెను దిరిగారు. అధికారులు గైర్హాజరు అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని ఎంపీపీ సర్పంచ్‌లకు హామీ ఇచ్చారు.



కంచిలి మండలం శ్రీరాంపురం గ్రామ పంచాయతీ శివాలయం నుంచి సింధుపోలమ్మ తల్లి గుడి వరకు సీసీ రోడ్డు వేయడం జరిగింది. కిరణ్, రామారావు, హరిబాబు, ప్రదీప్, భాస్కరరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి

11-11pg10exHK.qxd OK:11-11pg10exHK.qxd 1/1/02 7:21 AM Page 1






# వన్డే సిరీస్ పాకిస్థాన్ కైవసం

### 2-1 తేడాతో ఆస్ట్రేలియా ఓటమి

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌లో పాక్ చాలా రోజుల తర్వాత తమ స్థాయి మేర రాణించింది. ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపై మట్టి కరిపించి వన్డే సిరీస్‌ను కైవసం చేసుకోవడం విశేషం. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను పాకిస్తాన్ 2-1 తేడాతో ఆధిక్యం సంపాదించింది.ఆదివారం జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో పాకిస్థాన్ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 31.5 ఓవర్లలో 140 పరుగులకే కుప్ప కూలింది. పాక్ పేసర్లు షాహీన్ అఫ్రిది 3/32, నసీం షా 3/54, హారీస్ రౌఫ్ 2రు24, మొహ్మాద్ హస్నైన్ 1/24తో ఆస్ట్రేలియా పతనాన్ని శాసించారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో సీన్ అబాట్ 30 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా,మాథ్యూ షార్ట్22 పరుగులు, అరోన్ హార్డీ 12 పరుగులు, ఆడమ్ జంపా 13 పరుగులు, స్పెన్సర్ జాన్సన్ 12 పరుగులతో నాటౌట్‌గా రెండంకెల స్కోరు చేశారు. జేక్‌ఫ్రేజర్ మెక్‌గుర్క్ 7 పరుగులు, కెప్టెన్ జోస్ ఇంగ్లిస్ 7 పరుగులు, కూపర్ కన్నోలీ 7 పరుగులు, మార్కస్ స్టోయినిస్ 8 పరుగులు చేయగా, గ్లెన్ మ్యాక్స్‌వెల్, లాన్స్ మోరిస్ ఒక్క పరుగు కూడా దారుణంగా విఫలమయ్యారు. అనంతరం 141 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్తాన్ 26.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. పాక్ ఇన్నింగ్స్‌లో సైమ్ అయూబ్ 42 పరుగులు, అబ్దుల్లా షఫీక్ 37 పరుగులతో రాణించగా, బాబర్ అజమ్ 28 పరుగులు, మొహమ్మద్ రిజ్వాన్ 30 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో లాన్స్ మోరిస్‌కు 2 వికెట్లు దక్కాయి. కాగా, ఈ సిరీస్‌లో తొలి వన్డేలో ఆస్ట్రేలియా గెలుపొందగా, పాకిస్థాన్ వరుసగా రెండు, మూడు వన్డేల్లో జయకేతనం ఎగురవేసింది.



# ప్రపంచ ఛాంపియన్ పంకజ్

### 28వ సారి టైటిల్ సాధించిన భారత్ స్టార్

**హైదరాబాద్:** భారత్ దిగ్గజ క్యూయిస్టు, స్టార్ ఆటగాడు పంకజ్ అద్వానీ ప్రపంచ ఛాంపియన్‌గా చరిత్ర సృష్టించాడు. తనకు సాటి మరెవరూ లేరని మరోసారి నిరూపించారు. ఒకటి కాదు, రెండు కాదు, పది కాదు, 28 సార్లు ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌గా నిలిచి కొత్త చరిత్ర లిచంచాడు. దోహా వేదికగా ముగిసిన ఐబీఎస్ఎఫ్ ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో పంకజ్ 4-2తో ఇంగ్లండ్‌కు చెందిన రాబర్ట్ హాల్‌పై చిరస్మరణీయ విజయం సాధించాడు. ఆసక్తికరంగా సాగిన తుది పోరులో హాల్ తొలి గేమ్‌ను కైవసం చేసుకోగా, ఆ తర్వాత పంకజ్ అద్భుతంగా పుంజుకున్నాడు. రెండు, మూడు గేములు గెలిచి జోరు మీదున్న పంకజ్‌కి రాబర్ట్ హాల్ నాలుగు, ఐదు గేముల్లో చెక్ పెట్టాడు. దీంతో వీరిద్దరి మధ్య పోరు ఉత్కంఠభరితంగా మారింది. చివరి గేమ్‌లో గెలిచిన పంకజ్ టైటిల్‌ను తన ఖాతాలో మరోసారి వేసుకున్నాడు. కాగా 2016 నుండి వరుసగా ప్రపంచ టైటిళ్లు కొల్లగొడుతున్న పంకజ్‌కు ఇది వరుసగా 7వ ప్రపంచ టైటిల్ కావడం విశేషం. పంకజ్ సుదీర్ఘ ఫార్మాట్‌లో 9 సార్లు టైటిల్‌ను గెలుచుకున్నాడు. గతంలో అతడు పాయింట్ల ఫార్మాట్‌లో 10 సార్లు, లాంగ్ ఫార్మాట్‌లో 8 సార్లు, స్నూకర్‌లో 8 సార్లు, టీమ్ ఫార్మాట్‌లో ఒకసారి ప్రంచ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక 1999లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన పంకజ్ ఇంగ్లండ్‌లో జరిగిన ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాడు. 2005లో ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. గ్రాండ్ డబుల్ సాధించిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించి భారత్‌కు బంగారు పతకాన్ని అందించాడు. 2010 ఆసియా క్రీడల్లో సింగిల్స్‌లో పాల్గొని స్వర్ణాన్ని సాధించాడు. 2006 ఆసియా క్రీడల్లోనూ స్వర్ణం కైవసం చేసుకున్నాడు.



### ఐఎస్ఎల్ ఫుట్‌బాల్ సూపర్ లీగ్‌లో..

# 1000వ మ్యాచ్ డ్రా

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) చరిత్రలో 1000 ఫుట్‌బాల్ మ్యాచ్ డ్రా గా ముగిసింది. ముంబై సిటీ ఫుట్‌బాల్ క్లబ్, చెన్నాయిన్ ఫుట్‌బాల్ క్లబ్ మధ్య జరిగిన పోరులో 1-1 గోల్స్‌తో డ్రా అయింది. ముంబై జట్టు తరపున నాదన్ రోడ్రిగ్స్ 53వ నిమషంలో ఒక గోల్ సాధించగా, చెన్నైయన్ జట్టు తరపున కెప్టెన్ ర్యాన్ ఎడ్వర్డ్స్ 60వ నిముషంలో ఏకైక గోల్ సాధించాడు. ఈ మ్యాచ్ ఆరంభం నుండి ఇరు జట్లు నువ్వా నేనా అన్నట్లు పోరాడాయి. ఇరు జట్లు చెరో 14 షాట్లు ఆడగా, అందులో ప్రత్యర్థి గోల్ పోస్ట్ లక్ష్యంగా నాలుగేసి సార్లు దాడులు చేశాయి. ముంబై జట్టు చిన్న చిన్న పాస్‌లతో ముందుకు సాగగా, చెన్నాయన్ జట్టు 15 ఫౌల్స్ చేసింది. ఈ ఫలితంతో 8 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 3 పరాజయాలు, 2 డ్రాలు నమోదు చేసుకున్న చెన్నాయన్ జట్టు 12 పాయింట్లతో పట్టికలో 4వ స్థానానికి చేరగా, 10 పాయింట్లు ఖాతాలో ఉన్న మంబై జటుటన 8వ స్థానంలో ఉంది. ఇక ఈస్ట్ బెంగాల్, మొహమ్మదాన్ స్పోర్ట్స్ క్లబ్ మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో కూడా 0-0తో డ్రాగా ముగిసింది. ఇరు జట్లు గోల్ సాధించడంలో విఫలమయ్యాయి.




### ఐపిఎల్ మెగా వేలంలో..

# ఈ ప్లేయర్లు టూ మచ్ కాస్ట్

### టీమిండియాలో వీరు లక్కీ

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి ఆటగాళ్ల మెగా వేలానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల చివరి వారంలో మెగా వేలం జరగనున్నందున ఫ్రాంచైజీలు సత్తా కలిగిన ఆటగాళ్లపై దృష్టి సారించాయి. ఈ మెగా వేలం కోసం మొత్తం 1,574 మంది ప్లేయర్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో 1,165 మంది భారత్‌తో పాటు, మరో 409 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. వీరిలో కొందరు ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీల మధ్య గట్టి పోటీ ఎదురుకానుంది. దీంతోఅత్యంత ఖరీదైన ఐదుగురుప్లేయర్లపై వివిధ ఫ్రాంఛైజీలు దృష్టిసారించాయి. ఐపీఎల్-2016 నుండి ఢిల్లీ క్యాపిటల్స్‌లో రిషబ్ పంత్ కీలకంగా వ్యవహరించాడు. అయితే అనూహ్యంగా ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసుకోకుండా అతడిని విడుదల చేసింది. ఈసారి వేలంలో రిషబ్‌ను చెన్నై సూపర్ కింగ్స్ భారీగా కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతోంది. రిషబ్ కోసంఇతర ఫ్రాంచైజీలు సైతంకొనుగోలు చేసేందుకు పోటీ పడుతున్నాయి. వేలంలో పెద్ద బిడ్‌లు వేయడానికి కూడా వెనుకాడని పరిస్థితి ఉంది. పంత్ ఎలాంటి ప్రమాదరకమైన ఆటగాడో అనేది తెలిసిన ఫ్రాంచైజీలు అతని కోసం ఎదురు చూస్తున్నాయి. అలాగే గత ఐపీఎల్ లో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ 3వ టైటిల్ గెలుచుకుంది. అయినప్పటికీ కోల్‌కతా అతనిని ఉంచుకోలేదు. పెద్ద ఫ్రాంచైజీలు ఇప్పటికే శ్రేయస్‌తో టచ్‌లోఉన్నాయి. అతనిని తమజట్టుకు కెప్టెన్సీ చేయాలని కోరుతున్నాయి. దీంతో వేలంలో ఈ భారత్ ఆటగాడిపై కోట్లు కురిపించేందుకు రెడీ అవుతున్నాయి. ఇక చాలా కాలం తర్వాత ఇంగ్లండ్ వైట్ బాల్ కెప్టెన్ జోస్ బట్లర్ కూడా వేలంలో అమ్మకానికి రానున్నాడు. ప్రతీ ఫ్రాంచైజీ తమ జట్టులోబట్లర్ వంటిప్రమాదకరమైన బ్యాట్స్‌మన్‌ను చేర్చుకోవాలని చూస్తున్నాయి. ఈ సారి అతడిని రిటైన్ చేయకూడదని రాజస్థాన్ రాయల్స్ నిర్ణయించుకోవడం ఆశర్యపరిచింది. బట్లర్ ఇప్పటి వరకూ ఐపీఎల్‌లో ఆడిన 17 మ్యాచ్‌ల్లో 7 సెంచరీలు, 19 హాఫ్ సెంచరీలతో కలిపి మొత్తం 3582 పరుగులు చేశాడు. ఇతనికోసం వివిధ ఫ్రాంచైజీలు ఎంత సొమ్ము అయినా ఖర్చు చేసేందుకు వెనుకాడడం లేదు. కాగా ఐపీఎల్-2025 కోసం లక్నో సూపర్ జెయింట్స్ కేఎల్‌రాహుల్‌ను రిటైన్ చేయలేదు.ఫ్రాంచైజీ ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకుని రాహుల్‌ను బయటకు పంపించింది. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం రాహుల్‌కు ఉంది. అతని సామర్థ్యాన్ని చూసి చాలా ఫ్రాంచైజీలు అతడిని తమ జట్టులో భాగం చేయాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి. అలాగే లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ గత 6 సీజన్లలో పంజాబ్ కింగ్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. కానీ ఈ సారి ఫ్రాంచైజీ అతన్ని రిటైన్ చేయలేదు. ఇది పంజాబ్ పెద్ద తప్పిదం చేసినట్లయింది. మెగా వేలంలో అర్షదీప్ వంటి ప్రతిభావంతులైన బౌలర్‌ను కొనుగోలు చేయడం ఆ ఫ్రాంచైజీకి అంత సులభం కాదు. అతడు 65 మ్యాచ్‌ల్లో 76 వికెట్లు తీశాడు. అనేక ఇతర ఫ్రాంచైజీలు అర్ష్‌దీప్‌ను కొనుగోలు చేయడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి.







# టి20లో ఇంగ్లండ్ శుభారంభం

### 8 వికెట్ల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ శుభారంభం చేసింది. బార్బోడస్ వేదికగా జరిగిన తొలి టీ20లో వెస్టిండీస్‌పై 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. విండీస్ బ్యార్లలో నికోలస్ పూరన్ 38 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, రస్సెల్ 30 పరుగులు, రొమారియో షెపర్డ్ 35 పరుగులతో రాణించారు. మిగిలిన బ్యాటర్లలో బ్రాండన్ కింగ్ 3 పరుగులు, ఈవెన్ లీవ్స్ 13 పరుగులు, రూథర్‌ఫర్డ్ 2 పరుగులు, అచల్ హుస్సేన్ 2 పరుగులుతో సింగిల్ డిజిట్‌కే పరిమితం కాగా, సిమ్రాన్ హెట్‌మయర్, షామర్ జోసెఫ్ ఒక్క పరుగు కూడా చేయకుండా విఫలమయ్యారు. ఇక ఇంగ్లండ్ బౌలర్లలో షకీబ్ మహ్మద్ 4 వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ 3 వికెట్లు, ఓవర్టన్, లివింగ్ స్టోన్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం 183 పరుగుల భారీ లక్ష్యాన్ని 16.5 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయిన ఇంగ్లండ్ ఊదిపడేసింది. ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. 54 బంతులు ఎదుర్కొని 9 ఫోర్లు, 4 సిక్స్‌లతో 103 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, జాకబ్ బెతల్ 58 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి మెరిశాడు. వెస్టిండీస్ బౌలర్లలో మోటీ, షెపర్డ్ తలా ఒక వికెట్ మాత్రమే సాధించారు.

# వాణిజ్యం

# ఈక్విటీల్లోనూ క్రెడిట్ కార్డు యూసేజ్


**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారతదేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరిగింది. ప్రస్తుతం కార్డుల వినియోగం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంటుందని నిపుణులు సైతం హెచ్చరించిన సంగతి తెలిసిందే. సాధారణంగా షాపింగ్, కిరాణా కొనుగోళ్లు, గృహోపకరణాల కొనుగోళ్లకు ప్రధానంగా క్రెడిట్ కార్డులను భారతీయులు ఉపయోగిస్తుంటారు. వీటిని ఎక్కువగా క్యాష్ బ్యాక్స్, రివార్డ్స్, ఇఎంఐ ఎంపికల కోసం ఉపయోగిస్తుండటం మనకు సాధారణంగా తెలిసిందే. క్రెడిట్‌కార్డులు సాధారణంగా 40రోజులు క్రెడిట్ సైకిల్ కలిగి ఉంటాయి. ఈ కాలంలో యూజర్లు తమకు అవసరమైన వస్తువులను ధరలు చూడకుండా కార్డు సహాయంతో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ స్టోర్లలో కొనుగోలు చేయటం మనం గమనిస్తూనే ఉన్నాం. అయితే ఈ ఆర్థిక సాధనాన్ని పెట్టుబడి



కోసం ఉపయోగించవచ్చనే విషయం మనలో చాలా మందికి అస్సలు తెలియదు. అయితే పెట్టుబడులకు దీనిని సద్వినియోగం చేసుకోవటం వల్ల కార్డు ద్వారా అదనపు ఆదాయాన్ని, సంపదను సృష్టించుకోవటానికి వెసులుబాటు ఉంటుంది. ఉదాహరణకు మార్కెట్లో ఆకర్షనీయమైన వాల్యుయేషన్ ఉన్న షేర్లను గమనించినప్పుడు దానిలో ఇన్వెస్ట్ చేయాలని చాలా మందికి అనిపిస్తుంటుంది. అయితే ఈ క్రమంలో తమ వద్ద లిక్విడిటీ తక్కువగా ఉండటంతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. దీనిని అధిగమించటానికి క్రెడిట్ కార్డును వినియోగించవచ్చు లేదా సదరు మొత్తాన్ని కార్డుపై రుణంగా పొందవచ్చు. అప్పు చేసి డబ్బును పెట్టుబడిగా పెట్టడం సరైనది కానప్పటికీ కొన్ని సందర్భాల్లో మాత్రం ఆచరణీయమైన ఎంపికగా అన్వేషించవచ్చు.స్వల్పకాలిక ఫైనాన్సింగ్: సమీప భవిష్యత్తులో స్టాక్ పెరుగుతుందని మీకు ఖచ్చితంగా తెలిస్తే.. దీని నుంచి మంచి రాబడిని మిస్ కాకూడదు అనుకు న్నప్పుడు మీరు పెట్టుబడి ప్రయోజనం కోసం క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించవచ్చు. అయితే ఇది ప్రమాదకరమైన ఎంపిక ఎందుకంటే ఇన్వెస్టర్ అంచనాలు తప్పితే నష్టాలతో పాటు ఫైనాన్స్ క్రంచ్ లిక్విడిటీ సమస్యలను కలిగించే ప్రమాదం ఉంది. అధిక నిల్వలను నివారించడం: మీరు పెట్టుబడి కోసం క్రెడిట్‌ని ఉపయోగించాలని ఎంచుకుంటే సకాలంలో మొత్తం బిల్లు చెల్లించటానికి డబ్బు ఉండేలా చూసుకోవటం ఉత్తమం. లేకపోతే లేటు పేమెంట్ల వల్ల కట్టాల్సి వచ్చేవడ్డీలభారం స్టాక్ పెట్టుబ డుల నుంచి వచ్చిన లాభాలను ఆవిరి చేస్తుంది. నగదు అడ్వాన్స్: మీరు క్రెడిట్ కార్డ్ నుండి నగదు అడ్వాన్స్ కూడా తీసుకోవచ్చు. పెట్టుబడి కోసం డబ్బును ఉపయోగించవచ్చు. ఇది సాధారణంగా అధిక రుసుములు, వడ్డీ రేట్లతో వచ్చి ఖరీదైన ఎంపికగా మారుతుంది. అందువల్ల క్రెడిట్ కార్డుపై తీసుకునే లోన్ అధిక వడ్డీతో వచ్చినప్పుడు వచ్చే నష్టాలను ఇన్వెస్టర్లు ముందుగానే గుర్తించటం మంచిది. స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడం అనేది స్వాభావిక నష్టాలను కలిగి ఉంటుంది. అరువు తెచ్చుకున్న డబ్బును ఉపయోగించడం వలన ఆ నష్టాన్ని పెంచుతుందని గుర్తించాల్సిన అంశం.

# ఎఐ, మెషిన్ లెర్నింగ్ రంగాల్లో పెరిగిన ఆఫర్లు

**ముంబై, నవంబరు 10:** ఎఐ, మెషిన్ లెర్నింగ్ (ఎఐ) వంటి నూతన టెక్నాలజీతో అక్టోబర్‌లో వైట్ కాలర్ జాబ్స్ 10శాతం పెరిగాయని నౌక్రి జాబ్‌స్పీక్ ఇండెక్స్ పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ అండ్ గ్యాస్ (18%), ఫార్మా అండ్ బయోటెక్ (12%), ఎఫ్ఎంసిజి (8%), ఐటి (6%) ఈ నాలుగింటిలో గత ఏడు నెలల్లో ఐటీ ఉద్యోగ నియామకాల్లో గణనీయమైన వృద్ధి నమోదు చేసింది. ఎఐ, ఎంఎల్ రంగాల్లో అసాధారణంగా 39% వార్షిక, 2% నెల వారీ వృద్ధిని సాధించాయి. వైట్ కాలర్ నియామకాల్లో 28% పెరుగుదలతో ఐటి యునికార్న్లు అద్భుత పనితీరును ప్రదర్శిస్తున్నాయి. మొత్తంమీద గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు (జిసిసిలు) 17% వార్షిక పెరుగుదలతో స్థిరమైన వృద్ధిని నమోదు చేశాయి. ఈ జిసిసిలలో కోల్‌కతా 68.46% వృద్ధి, అహ్మదాబాద్ 47.68% వృద్ధితో వేగంగా అభివృద్ధి చెందుతున్న సెంటర్లుగా నిలిచాయి. అంతర్జాతీయ కంపెనీలు భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణకు పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తున్నాయని తాజా సూచీలు నిర్ధారిస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో డేటాసెంట్రిక్ రోల్స్ నియామకాలు అక్టోబరులో వృద్ధికి దారితీశాయని ఇండెక్స్ హైలైట్‌చేసింది. 24% వార్షిక వృద్ధితో తమిళనాడు అగ్రస్థానంలో నిలవగా, ఆ తర్వాత స్థానాల్లో 16 శాతంతో తెలంగాణ, 12 శాతంతో కర్ణాటక, 9 శాతంతో ఆంధ్రప్రదేశ్, 7 శాతంతో కేరళ నిలిచాయి. హైదరాబాద్, చెన్నై రీసెర్చ్ అండ్ అనలిటిక్స్ ఇండస్ట్రీ నియామకాల్లో అగ్రగామిగా ఉన్నాయి. ఇవి వరుసగా 51, 50ఆకట్టుకునే రీతిలో వృద్ధిని కొనసాగిస్తున్నాయి. కొచ్చిన్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బిఎఫ్ఎస్ఐ) 40శాతం వార్షిక పెరుగుదలను సూచిస్తుంది. 2024లో మందగమనంలో సాగుతున్న ఫ్రెషర్స్ నియామకాలు అక్టోబర్‌లో 6% వార్షిక పెరుగుదలతో సానుకూలంగా మారింది. ఆర్కిటెక్చర్ అండ్ ఇంటీరియర్ డిజైన్‌లో 57%, కెపిఒ అండ్ అనలిటిక్స్ 39%,అగ్రికల్చర్ అండ్ డైరీ 36% రంగాలు ఫ్రెషర్స్ నియామకాల్లో పెరుగుదలకు దోహదం చేశాయని చెప్పవచ్చు. ముఖ్యంగా ఫ్రెషర్స్ నియామకాల్లో వేగం వ్యాపార విస్తరణకు బలమైన సూచికని, రాబోయే గ్రాడ్యుయేట్‌లకు మరిన్ని అవకాశాలను అందిస్తుందని నౌక్రి చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పవన్ గోయల్ అన్నారు.



# పసిడి పెట్టుబడులతో లాభాలే!


**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారతదేశ ప్రజలకు బంగారంతో అవినాభావ సంబంధం ఉంది. యేళ్లుగా బంగారాన్ని కేవలం పెట్టుబడిగా కాకుండా ఆభరణాలు వాడడం పరిపాటి. భారతదేశంలో బంగారం లేని ఇల్లు లేదంటే అతిశయోక్తి కాదు. అయితే ఒక్కసారిగా పెట్టుబడిదారులంతా బంగారం బాట పట్టడంతో సామాన్యుడికి అందుబాటులో లేని విధంగా బంగారం ధర పైపైకి ఎగబాకింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ విశ్లేషణ ప్రకారం బంగారం ప్రస్తుతం సానుకూలంగా స్థిరంగా ఉంది. పెట్టుబడిదారులకు వారి పోర్ట్‌ఫోలియోలలోని ఇతర విభాగాలలో కొనుగోలు శక్తిలో పతనాన్ని భర్తీ చేయడంలో సహాయపడుతుంది. భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ వంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థలు పెరుగుతున్న ఇంధన వ్యయాలు వంటి అంతరాయాల కారణంగా ద్రవ్యోల్బణ ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ కారణంగా, బంగారం చాలా సురక్షితమైన ఎంపిక అవుతుంది. బంగారం పోర్ట్‌ఫోలియో డైవర్సిఫికేషన్‌లో గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా స్టాక్స్‌లో పెట్టుబడికి వెళ్లే వారు తమ పెట్టుబడిని కొంత మేర బంగారంలోకి మళ్లిస్తే తక్కువ నష్టాలతో బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. సెంట్రల్ బ్యాంకుల వడ్డీ రేటు విధానాలు కూడా బంగారం డిమాండ్‌ను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. ద్రవ్యోల్బణం సమయంలో ఆర్థిక వ్యవస్థను మందగించడానికి అనేక కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచుతాయి. అయినప్పటికీ పెరుగుతున్న వడ్డీ రేట్లు రుణ వ్యయాలను పెంచుతాయి. ఇది వినియోగదారుల వ్యయం తగ్గడానికి, అలాగే ఆర్థిక వృద్ధిని మందగించడానికి దారితీస్తుంది. దీంతో పెట్టుబడిదారులు బంగారం వైపు మళ్లుతారు. కాబట్టి బంగారం ధర పెరుగుతుంది. ముఖ్యంగా యువ పెట్టుబడిదారులు బంగారం సామర్థ్యాన్ని గుర్తించడం ఇప్పటికే ప్రారంభించారని నిపుణులు చెబుతున్నారు. క్రిప్టోకరెన్సీ వంటి అధిక అస్థిరత పెట్టుబడులకు ఇది స్థిరమైన ప్రత్యామ్నాయంగా ఉంది. బంగారం అధిక వృద్ధి స్టాక్స్‌లా వేగవంత



మైన రాబడిని అందించనప్పటికీ ఇది దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాలకు, ప్రత్యేకించి మూలధనాన్ని కాపాడుకోవాలనుకునే వ్యక్తులకు విలువైనదిగా ఉంటుంది. ఇన్వెస్టర్లు ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా హెడ్జ్, అస్థిరతకు వ్యతిరేకంగా బఫర్ లేదా సంపదను సంరక్షించే మార్గాన్ని కోరుకునే వారు బంగారంలో పెట్టుబడికి ముందుకు వస్తారు. భవిష్యత్‌లో ఎక్కువరాబడి కావాలనే దృష్టితో బంగారం కొనుగోలు చేస్తే మాత్రం ఇది మంచి ఎంపిక కాదని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఉన్న బంగారం విక్రయించాలనుకునే వారికి ఈ ధరలో విక్రయించడం మేలని సూచిస్తున్నారు.

# ఐపిఒకు 'పరమేసు బయోటెక్'

**ముంబై, నవంబరు 10:** ఐపీవో ఫ్లోట్ చేసేందుకు సెబి వద్ద దరఖాస్తు చేసుకున్న పరమేసు బయోటెక్ కంపెనీ, సెబి నుంచి ఆమోదం కోసం వెయిట్ చేస్తున్న కంపెనీ మొక్కజొన్న ఉత్పత్తుల తయారీలోఉంది. కంపెనీ తాజా ఐపీవోద్వారా దేశీయ స్టాక్‌మార్కెట్ల నుంచి రూ.600కోట్లను సమీకరించాలనిచూస్తోంది. అయితే ఇందులో రూ.520కోట్లకు తాజా ఈక్విటీ ఇష్యూ ఉండగా, మిగిలిన రూ.80 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ కింద కంపెనీ విక్రయించాలని చూస్తోంది. పాంటోమత్ కేపిటల్ అడ్వైజర్స్ ఏకైక బుక్‌రన్నింగ్ లీడ్ మేనేజర్. కంపెనీ తాజాఐపీవో నుంచి సమీకరించిన సమీకరించే డబ్బుతో రూ.330 కోట్లను మధ్యప్రదేశ్‌లో కొత్త ప్లాంట్ ఏర్పా టు చేయాలని నిర్ణయించింది. ఈ కొత్తగా ఏర్పాటు చేస్తున్న ప్లాంట్ రోజుకు 1200 టన్నుల ఉత్పత్తి సామర్థంతో ఏర్పా టు చేయబడనుంది. అలాగే ఇదే క్రమంలో ఐపీవో ద్వారా వచ్చిన సొమ్ములో రూ.85 కోట్లను కంపెనీ తన రుణాల చెల్లింపులకు వినియోగించనుంది. మిగిలిన మెత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించాలని చూస్తోంది. వాస్తవానికి 2011లో స్థాపించబడిన పరమేసు బయోటెక్ దేశంలో మొక్కజొన్న ఆధారిత ప్రత్యేక ఉత్పత్తుల తయారీలో అతిపెద్ద ఆటగాడిగా కొనసాగుతోంది.కంపెనీ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోలో దేశీ మొక్కజొన్న స్టార్చ్, మార్పులు చేసిన మొక్కజొన్న స్టార్చ్, లిక్విడ్ గ్లూకోజ్, మాల్టోడెక్స్‌ట్రిన్ పౌడర్, గ్లూటెన్ ఉన్నాయి.




# ఒరాకిల్‌లో ఉద్యోగులకు ఉద్వాసన

**వాషింగ్టన్, నవంబరు 10:** అమెరికాకు చెందిన ప్రముఖ టెక్ సంస్థ ఒరాకిల్ ప్రపంచ వ్యాప్తంగా కస్టమర్లతో పాటు భారతదేశంలో భారీగా ఉద్యోగులను కలిగి ఉన్న సంగతి తెలిసిందే. ఐటీ నుంచి హెల్త్ కేర్ వరకు అనేక రంగాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న టెక్ దిగ్గజం తాజాగా నవంబర్ 1 నుంచి ఉద్యోగుల కోతలకు తెర లేపింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఒరాకిల్ కార్పోరేషన్ దాని ఒరాకిల్ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యాపారవిభాగంలో ఉద్యోగుల కోతలు ప్రకటించింది. కొన్ని నివేదికల ప్రకారం ఒరాకిల్ తన వ్యాపారం అంతటా వివిధ విభాగాల్లో భారీగా ఉద్యోగుల కోతలు ఉంటాయని సూచించాయి. అయితే ఈ లేఆఫ్స్ ప్రభావం వందల మందిపై ఉండనున్నట్లు సమాచారం. కొంతమంది అధిక పనితీరు ఉన్నవారితో సహా 15 మంది ఉద్యోగులను లేఆఫ్ చేసినట్లు వెల్లడైంది. తాజా లేఆఫ్స్ వల్ల 15,000 మంది ప్రభావితం అవుతారని తెలుస్తోంది. వందలాది మందికి లేఆఫ్స్ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రసిద్ధి చెందిన ఒరాకిల్ గతంలోనూ కొన్ని తొలగింపులను ప్రకటించిన సంగతి తెలిసిందే. శ్లాక్‌లో చాలా మంది ఉద్యోగులు పోవటం చూస్తుంటే వారాంతం నాటికి మరింత మంది ఉద్యోగుల లేఆఫ్ ఉండొచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వేతనం ఎక్కువ స్థాయిలో ఉన్న టెక్కీలను తొలగించి వారి స్థానాల్లో ఫ్రెషర్లను తీసుకునే ఉద్దేశ్యంలో కంపెనీ ఉన్నట్లు ఒకరు వ్యాఖ్యానించారు. ప్రస్తుత లేఆఫ్స్ అమెరికా వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభావితం చేసినట్లు వెల్లడైంది. ఒరాకిల్ ఇతర ఉద్యోగ కోతలను ప్రకటించిన నెల తర్వాత ఈ తాజా రౌండ్ తొలగింపులు వచ్చాయి. ఇందులో అమెరికా, యూరప్ ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల్లోని ఉద్యోగులు ఉన్నారు. అతిపెద్ద కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఒరాకిల్ ప్రతి నెల ఉద్యోగుల తొలగింపులను చేస్తూనే ఉంటుందని ఒకరు పేర్కొన్నారు. కంపెనీ ఈ ఉద్యోగ స్థానాలను భారత్ వంటి మార్కెట్లలో తక్కువ ఖర్చుకు దొరికే ఉద్యోగులతో భర్తీ చేయవచ్చని తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.